# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 101 | హైదరాబాద్ | సోమవారం 06-10-2025 | పేజీలు : 12 | వెల : 1.00



11లో

చైల్డ్ కేర్ సెంటర్ లో శిశువు మరణంపై విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు

## నేటి భారతం

- చీమను చూసి క్రమశిక్షణ నేర్చుకో
- భూమిని చూసి ఓర్పుగా ఎలా ఉండాలో నేర్చుకో
- చెట్టును చూసి ఎలా ఎదగాలో నేర్చుకో
- వీటి పాధ్యాయుడ్ని చూసి సుగుణాలు అలవర్చుకో
- అని మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పాడు.
- దురదృష్టం ఏమిటంటే ఇప్పటి యువత
- సినిమాలు చూసి చీటింగ్ నేర్చుకుంటున్నారు
- గూగుల్ చూసి దుర్మార్గం నేర్చుకుంటున్నారు
- యూట్యూబ్ చూసి విచక్షణ జ్ఞానం కోల్పోతున్నారు
- ఉపాధ్యాయులను కొనేసి ర్యాంకులు తెచ్చుకుంటున్నారు.
- ఓ స్వతంత్ర భారతమా మమ్మల్ని దయచేసి క్షమించు

- కేసారం పెంటా రెడ్డి


11లో

డిజిటల్ ప్రపంచంలో
## మహిళలు అప్రమత్తంగా ఉండాలి

- మహిళలకు హైదరాబాద్ కొత్త సీపీ సజ్జనార్ కీలక సూచన
- ప్రైవేట్ ఫోటోలు, సున్నితమైన సమాచారాన్ని పంచుకోవద్దని స్పష్టీకరణ
- మోసగాళ్లు వాటిని సులభంగా దుర్వినియోగం చేస్తారని వెల్లడి
- ఎవరినైనా నమ్మేముందు ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని సలహా
- జిటో కనెక్ట్ 2025లో మహిళా పారిశ్రామికవేత్తలతో సీపీ భేటీ

బిట్‌కాయిన్
## సరికొత్త చరిత్ర..

లక్షా 25 వేల డాలర్ల మార్క్ దాటి ఆల్ టైమ్ రికార్డ్!


11లో

- నేడు లక్షా 25 వేల డాలర్లను దాటిన వైనం
- వరుసగా ఎనిమిదో సెషన్ కూడా లాభాల్లోనే పయనం
- అమెరికా అనుకూల నిబంధనలతో పెరిగిన సంస్థాగత పెట్టుబడులు
- యూఎస్ డాలర్ బలహీనపడటం కూడా ఒక కారణంగా విశ్లేషణ

సీనియర్ సిటిజెన్ దర్శనంపై
## అదంతా తప్పుడు ప్రచారమే


11లో

- వయోవృద్ధుల దర్శనంపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం
- అవాస్తవాలను నమ్మవద్దని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి
- రోజూ 1000 మందికి దర్శనం, ఆన్‌లైన్‌లో టికెట్ల విడుదల
- అలిపిరి మార్గంపైనా అసత్య వార్తల ప్రచారం
- ఘటన జరిగింది టీటీడీ పరిధిలో కాదని స్పష్టీకరణ
- తప్పుడు ప్రచారం చేసేవారిపై చట్టపరమైన చర్యల హెచ్చరిక

## శ్రీశైలం ఆలయ అభివృద్ధి కోసం 2 వేల హెక్టార్ల అటవీభూమి

- తిరుమల తరహాలో శ్రీశైలాన్ని తీర్చిదిద్దేందుకు సమగ్ర మాస్టర్ ప్లాన్‌కు శ్రీకారం
- అక్టోబర్ 16న శ్రీశైలం రానున్న ప్రధాని మోదీతో ఈ అంశంపై చర్చించనున్న సీఎం
- జాతీయ రహదారులతో శ్రీశైలానికి అనుసంధానం కల్పించాలని అధికారులకు ఆదేశం
- శబరిమల తరహాలో సౌకర్యాలపై అధ్యయనం చేయాలని సూచించిన పవన్ కల్యాణ్
- అభివృద్ధికి సమానంగా పర్యావరణ పరిరక్షణ, పులుల సంరక్షణకు చర్యలు


11లో

మోదీ, రేవంత్..
## 'బడే భాయ్, చోటా భాయ్'

- తెలంగాణను మోసం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని విమర్శ
- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచెయ్యి చూపారని ఆరోపణ
- తెలంగాణకు బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని స్పష్టం



## గ్రీన్ జర్నీ పేరుతో ప్రజల రక్తం పీలుస్తున్నారు

- సీఎం రేవంత్‌రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శలు
- రాష్ట్రంలో బస్సు చార్జీల పెంపును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడి
- గ్రీన్ జర్నీ పేరుతో ప్రభుత్వం సామాన్యులను దోచుకుంటోందని ఆరోపణ
- బస్సు ఎక్కాలంటేనే భయపడే పరిస్థితి కల్పిస్తున్నారని మండిపాటు
- సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు


11లో

## బస్సు చార్జీల పెంపు దారుణం

- సిటీ బస్సు చార్జీల పెంపుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- ఒక్కసారే రూ.10 పెంచడం దుర్మార్గమైన నిర్ణయమన్న కేటీఆర్
- హైదరాబాద్ ప్రజలపై సీఎం కక్షగట్టారని విమర్శ


11లో

## విశాఖ బీచ్ లో ఇటలీ పర్యాటకుల గల్లంతు... ఒకరి మృతి

- విశాఖ యారాడ బీచ్‌లో తీవ్ర విషాదం
- సముద్రంలో కొట్టుకుపోయిన నలుగురు ఇటలీ పర్యాటకులు


11లో

భారత శక్తి



# సంపాదకీయం

## సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీకి ఏమైంది

వారంలో ఐదు రోజులు పని.. ఐదు అంకెలకు మించిన జీతం.. బోనస్ లు.. ఇంక్రిమెంట్లు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సౌకర్యాలు.. కంపెనీ మారితే చాలు శాలరీ హైక్ అయ్యేది. కనివిని ఎరుగని రేంజ్ లో కనక వర్షం కురిసేది. ఐటి ఇండస్ట్రీలో పనిచేసే ఎంప్లాయి ల గురించి పై ఉపోద్ఘాతం మాదిరిగానే చెప్పుకునేవారు.. అంతేకాదు ఐటీ పరిశ్రమలో పనిచేసే వారికి అమ్మాయిలను ఇవ్వడానికి చాలామంది పోటీపడేవారు. కోరినంత కట్నం.. తగినంత బంగారం.. కావలసినంత పొలాలు ఇచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది.ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్న పరిస్థితులు.. ఐటీ సేవలకు తగ్గిన గిరాకీ.. ఫలితంగా ఐటి పరిశ్రమ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోంది. పైగా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడంతో చాలామంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. గడచిన మూడు సంవత్సరాలుగా ఐటీ పరిశ్రమలో తొలగింపులు తప్ప కొత్త నియామకాలు లేవు. ప్రాంగణ నియామకాలు లేకపోవడంతో చాలామంది నిరుద్యోగులుగా మిగులుతున్నారు. ఒకవేళ నియామకాల ప్రక్రియ జరిగినప్పటికీ ఉద్యోగాలు తక్కువ స్థాయిలో ఉంటున్నాయి. ఇక కోర్ ఇంజనీరింగ్ కు డిమాండ్ తగ్గడంతో చాలామంది సాఫ్ట్వేర్ వైపుకు వస్తున్నారు. దీంతో కోర్సులు చదివేవారు పెరిగిపోతున్నారు. ఉద్యోగాలు వారికి తగ్గట్టుగా లేకపోవడంతో నిరుద్యోగం పెరిగిపోతుంది. ఉద్యోగాల కల్పనలో అంతరం వల్ల యువతలో నిరాశ కనిపిస్తోంది.మూడు సంవత్సరాలుగా ఐటీ ఇండస్ట్రీ తిరోగమనాన్ని ఎదుర్కొంటున్నది. ఇదే అదునుగా కంపెనీలు కూడా అడ్డగోలుగా ఉద్యోగాలలో కోతలు విధిస్తున్నాయి. దీంతో చాలామంది ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇక మన దేశంలో పేరు పొందిన ఐటీ కంపెనీలు ఉద్యోగాల కోత విధిస్తున్నాయి. తాజాగా టిసిఎస్ కంపెనీ కూడా ఉద్యోగాలలో దారుణమైన కోత విధించింది ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలు తీర్చలేని ఉద్యోగులను మొహమాటం లేకుండా బయటికి పంపించేస్తోంది. సంస్థతో దీర్ఘకాలం అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం రెండు సంవత్సరాల పాటు వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది. ఈ ఏడాది జూలై నెలలో దాదాపు 12,000 మందికి ఉద్వాసన పలికింది టీసీఎస్. ఇందులో భాగంగానే వారికి 3 నెలల పాటు నోటీస్ పీరియడ్ ఇస్తోంది. ఆ మూడు నెలలకు కంపెనీ ఉద్యోగులకు వేతనం చెల్లిస్తోంది. దీనికి తోడు అదనంగా ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు పరిహారం ప్యాకేజీ కింద వేతనం చెల్లిస్తోంది. ఎనిమిది నెలలకు మించి బెంచ్ పై ఉండే వారికి సింప్లర్ ప్యాకేజీ అమలు చేస్తోంది. వారికి నోటీస్ పీరియడ్లో ఉన్న వేతనాలు మాత్రమే చెల్లిస్తోంది.సంస్థతో 10 నుంచి 15 సంవత్సరాల అనుబంధం ఉన్న వారు తాజా లే ఆఫ్ లో ఉద్యోగం కోల్పోతే.. వారికి ఏడాదిన్నర పాటు వేతనాన్ని చెల్లిస్తోంది. 15 సంవత్సరాలకు మించి సంస్థతో అనుబంధం ఉన్నవారికి గరిష్టంగా రెండు సంవత్సరాలు పాటు వేదనంగా చెల్లిస్తోంది. అవుట్ ప్లేస్మెంట్ సేవలను కూడా అందిస్తోంది. ఒకవేళ మానసిక ఆరోగ్యం బాగోలేకపోయిన వారికి టిసిఎస్ కేర్ ప్రోగ్రాం కింద చికిత్స లేదా తెరపి అందిస్తోంది. ఒకవేళ రిటర్మెంట్ కు దగ్గర పడిన వారికి ముందస్తు పదవి విరమణ కూ అవకాశం కల్పిస్తోంది టిసిఎస్. వీరికి వారి అనుభవాన్ని బట్టి ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు వేతనాన్ని పరిహారం ప్యాకేజీ కింద చెల్లిస్తోంది. అంతేకాదు బీమా సౌకర్యాన్ని కూడా కల్పిస్తోంది.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో పనిచేసే ఉద్యోగులకు కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి 12,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించడం పరిశ్రమను షాక్ కు గురి చేసింది. అమెరికా టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఈ ఏడాది ఇప్పటివరకు 15,000 మంది ఉద్యోగులను తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ మరింత ఆందోళన కలిగించే విషయం చెప్పింది. రాబోయే రోజుల్లో మరిన్ని లేఆఫ్స్ ఉంటాయని అంచనా వేస్తోంది. దీంతో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకున్నాయి.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆటోమేషన్ కారణంగా టెక్ ఇండస్ట్రీలో భారీ మార్పులు వస్తున్నట్లు నాస్కామ్ తెలిపింది. బెంగళూరులో జరిగిన మీటింగ్ లో ప్రస్తుతం ఐటీ ఇండస్ట్రీలో పరిణామాలపై చర్చించింది. వర్క్ జరిగే విధానం పూర్తిగా మారిపోతోందని పేర్కొంది. సంప్రదాయ నైపుణ్యాల అవసరం చాలా తక్కువగా ఉంటుందని, కంపెనీలు తమ లక్ష్యాలకు అనుగుణంగా అడ్జస్ట్ అవుతున్నట్లు వివరించింది.

ఐటీ ఇండస్ట్రీ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి సరికొత్త టెక్నాలజీ వైపు వెళ్తోందని నాస్కామ్ ప్రెసిడెంట్ రమేష్ నంబియర్ పేర్కొన్నారు. ఈ మార్పు ద్వారా ఉద్యోగులను ఎక్కువగా నియమించుకోవడంపై జాబ్ గ్రోత్ ఆధారపడదని తెలిపారు. అయితే ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం పడకుండా ఉండేలా కంపెనీలకు సాయం చేసేందుకు నాస్కామ్ ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు.ఐటీ ఇండస్ట్రీలో రాబోయే రోజుల్లో డిమాండ్ పెరుగుతుందని, అయితే కొత్త నైపుణ్యాలు ఉన్నావారికే అవకాశాలు లభిస్తాయని నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ వెలమకన్ని తెలిపారు. ముఖ్యంగా ఏఐ నైపుణ్యాలు అవసరం అన్నారు. క్లయింట్లు ప్రతి సంవత్సరం 15 శాతం మెరుగైన ఉత్పాదక కోరుకుంటున్నారని, కంపెనీలు పాత టెక్నాలజీపై పని చేసే ఉద్యోగులను కోరుకోవని చెప్పారు. అయితే ఎంట్రీ లెవెల్ ఉద్యోగులకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. వారికి కొత్త సాంకేతికతపై శిక్షణ ఇస్తే ఉద్యోగాలు కోల్పోయే ముప్పు ఉండదన్నారు.లేఆఫ్స్ కారణంగా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో ఎక్కుగా మిడ్, హై లెవెల్ ఉద్యోగులే ఉంటున్నారు. ఎంట్రీ లెవెల్ ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం లేదు. జీతాలు ఎక్కువగా ఉండటం, కొత్త నైపుణ్యాలు లేకపోవడంతో కంపెనీలు మిడ్, హై లెవెల్ సిబ్బందిని తొలగించి ఖర్చు తగ్గించుకుంటున్నాయి. ఐటీ ఇండస్ట్రీలోనే కొనసాగాలంటే ఎప్పటికప్పుడు అధునాతన సంకేతికతల్లో నైపుణ్యం పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# మారనున్న ఆ 26 రోడ్లు



విశాఖపట్టణంఅక్టోబర్ 05 (భారత శక్తి) :
విశాఖపట్నంలో రోడ్ల సదుపాయాలను మెరుగుపరిచే దిశగా వీఎంఆర్డీఏ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.174 కోట్లతో ఏడు రహదారులను నిర్మించనుంది. ఈ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలపగా.. వీఎంఆర్డీఏ టెండర్లను కూడా ఖరారు చేసింది. తాజాగా పనులు ప్రారంభించేందుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ రహదారులను భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ఒత్తిడిని తగ్గించేందుకు నిర్మించనున్నారు.విశాఖపట్నంలో రహదారి మౌలిక సదుపాయాలకు సంబంధించి కీలకమైన అడుగు పడింది. రూ.174 కోట్లతో ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ టెండర్లను ఖరారు చేయటంతో పాటుగా నిర్మాణ పనులను ప్రారంభించింది. 27 కిలోమీటర్ల మేరకు ఈ రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించే జాతీయ రహదారిపై ప్రయాణీకుల రద్దీని సులభతరం చేసేందుకు ఈ రోడ్లను నిర్మించనున్నారు.భోగాపురం చుట్టుపక్కల ప్రాంతాలైన భీమిలి, ఆనందపురం, గంభీరం, అడవివరం-సోంత్యం వంటి ప్రాంతాలలో ఈ రోడ్లు నిర్మిస్తున్నారు. వీఎంఆర్డీఏ , జీవీఎంసీ, రోడ్లు, భవనాల విభాగం సంయుక్తంగా ప్రతిపాదించిన 15 రోడ్లలో.. ఈ మేరకు ఏడు రోడ్లకు ప్రభుత్వం నుండి ఆమోదం లభించింది. వీటి పనులకు వీఎంఆర్డీఏ టెండర్లను ఖరారు చేసింది.2024లో విశాఖపట్నంలో జరిగిన సమీక్షా సమావేశంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కనెక్టింగ్ మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధికి అనుగుణంగా కనెక్టివిటీని మెరుగుపరచాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే కొన్ని నెలల క్రితం, ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా.. ప్రభుత్వం ఆమోదించింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా వీఎంఆర్డీఏ విశాఖపట్నంను అభివృద్ధి చేస్తుందని ఎఓఖీఆం చైర్మన్ ఎం. ప్రణవ్ గోపాల్ ఇటీవల వెల్లడించారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు కీలకమైన రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.మరోవైపు ఈ ఏడు రోడ్లు త్వరలో అందుబాటులోకి రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ప్రయాణ ఒత్తిడిని తగ్గించే ముఖ్యమైన మార్గాలు. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరగా చేరుకోవడానికి ప్రయాణికులకు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. మరోవైపు ఈ ఏడు రోడ్లను ఒకే ప్యాకేజీ కింద పూర్తిచేయాలని వీఎంఆర్డీఏను ప్రభుత్వం ఆదేశించింది. వీటి వ్యయం రూ. 100 కోట్లు దాటిన నేపథ్యంలోఇంజనీరింగ్ ప్రొక్యూర్మెంట్ అండ్ కన్స్ట్రక్షన్' కాంట్రాక్ట్ మోడల్ కింద ఏడు రోడ్లకు టెండర్లను ఒకే టెండర్గా పిలిచారు. తాజాగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , వీఎంఆర్డీఏ అధికారులు సింహాచలం సమీపంలోని అడవివరం ప్రాంతంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు.అడవివరం – గండిగుండం.. చిప్పాడ – పోలిపిల్లి.. నేరెళ్లవలస – తాళ్లవలస.. బోయపాలెం – మంగమారిపేట.. పరదేశిపాలెం – గంభీరం.. శివశక్తి నగర్ – ఉడా హరిత ప్రాజెక్టు.. గంభీరం – హైవే.. వరకు 26 కిలో మీటర్ల మేరకు ఈ రహదారులను నిర్మించనున్నారు. ఇక రహదారుల నిర్మాణంలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయేవారికి టీడీఆర్ లు ఇస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా ఈ రోడ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# మాగుడు గడ్డితో ఉపాధి, ఆదాయం

అనంతపురం, అక్టోబర్ 05 (భారత శక్తి) :
మాగుడు గడ్డి కొరతతో సతమతమైన ఇద్దరు రైతులు, ఉమామహేష్, నజీర్లు ప్రభుత్వ రాయితీతో మొక్కజొన్న ఆధారిత మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించారు. ఇది విజయవంతంగా నడుస్తూ, తమ అవసరాలు తీర్చడమే కాకుండా 20 మందికి ఉపాధి కల్పిస్తోంది. హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాల నుండి భారీ డిమాండ్ ఉంది. ఈ కేంద్రం ద్వారా రైతులు మంచి ఆదాయం పొందుతూ, కలెక్టర్ ప్రశంసలు అందుకున్నారు.ఇద్దరు రైతులు తమ పొట్టేళ్లకు మేతకు మాగుడు గడ్డి కోసం ఇబ్బందిపడ్డారు. ఇతర ప్రాంతాల్లో గడ్డి కోసం తిప్పలుపడ్డారు. అప్పుడు స్థానికంగానే ఉత్పత్తి చేయాలనే ఆలోచనతో, ప్రభుత్వ రాయితీతో యంత్రాలు కొని, మొక్కజొన్న ఆధారిత మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పుడు వారు దానిని విజయవంతంగా నడుపుతూ.. ఈ కేంద్రం ద్వారా కేవలం తమ అవసరాలు తీర్చుకోవడమే కాదు మరో 20 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వీరు కూడా ఉపాధి, ఆదాయం పొందుతున్నారు.మాగుడు గడ్డి కోసం మొక్కజొన్న పంటను కోతకు రాకముందే పాల కంకి దశలోనే రైతుల నుంచి కొనుగోలు చేస్తారు. మొక్కజొన్న ఎకరా పంటను రూ.30 వేల నుంచి రూ.42 వేలకు తీసుకుంటారు. ఈ మొక్కజొన్న పంటను యంత్రాల సాయంతో నూర్పిడి చేస్తారు. అనంతరం దీనికి కొన్ని పోషకాలు కూడా కలుపుతారు.. దానిని మాగుడు గడ్డి బేల్స్గా మారుస్తారు. ఈ దీనిని పశువులు, పొటేళ్లకు దాణాగా వినియోగిస్తారు. ఈ మాగుడు గడ్డిని టన్ను రూ.6,500 నుంచి రూ.7 వేల వరకు ధర పలుకుతుంది.విడపనకల్లు మండలం కరకముక్కలకు చెందిన ఉమామహేష్, పాల్తూరుకు చెందిన నజీర్ మాగుడు గడ్డి ప్రాధాన్యతను గుర్తించారు. వారు ఆరు యంత్రాలు, మూడు ట్రాక్టర్లు కొనుగోలు చేసి, ఏడాదిలో పది నెలలపాటు మాగుడు గడ్డిని ఉత్పత్తి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.1.20 కోట్లు పెట్టుబడి పెట్టగా, రూ.45 లక్షలు రాయితీగా వచ్చింది. ప్రస్తుతం వారు నెలకు రూ.1.20 లక్షలు రుణ ఈఎంఐ చెల్లిస్తున్నారు. దీనితోపాటు, నెలకు రూ.1.5 లక్షలు నిర్వహణ ఖర్చుల కోసం వెచ్చిస్తున్నారు.ఈ మాగుడు గడ్డికి డిమాండ్ కూడా ఉంది.. హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, శ్రీకాళహస్తి, నెల్లూరు వంటి ప్రాంతాల్లోని రైతులు ఆర్డర్లు పెట్టి మరీ కొనుగోలు చేస్తున్నారు.

దీనిని పశువులు, జీవాల మేతకు ఉపయోగించుకుంటున్నారు. అంతేకాదు అనంతపురం జిల్లా కలెక్టర్ కూడా ఈ మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రం గురించి తెలిసి రైతులను అభినందించారు. తాము గతంలో పశువుల, జీవాల మేత విషయంలో ఇబ్బంది పడ్డామని.. ఈ సమస్యకు పరిష్కారంగా ఇలా మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రం దిశగా ఆలోచన చేశామన్నారు. తమ ప్రయత్నం ఫలించిందని.. ఈ మాగుడు గడ్డి ఒక బేల్ రెండు నెలలకుపైగా నిల్వ ఉంటుందని.. ఒకవేళ బేల్ విప్పితే వారం మాత్రమే వాడుకోవచ్చని తెలిపారు రైతులు. మొత్తం మీద ఇద్దరు రైతులకు వచ్చిన వినూత్న ఆలోచనతో వారు అవసరాలు తీరడంతో పాటుగా ఆదాయం కూడా వస్తోంది.. అలాగే మరికొందరికి ఈ కేంద్రం ద్వారా ఉపాధి కూడా కల్పిస్తున్నారు.

# అరకు పర్యాటకులకు కారివాన్...

విశాఖపట్టణం,అక్టోబర్ 05 (భారత శక్తి) :
విశాఖపట్నం పర్యాటక రంగానికి కొత్త ఆకర్షణగా 'కారవాన్' వాహనం వచ్చింది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో ప్రారంభించగా.. విశాఖపట్నానికి వాహనం చేరింది. విశాఖపట్నానికి చెందిన శివాజీ అనే వ్యాపారవేత్త రూ.1.4 కోట్లతో ఈ వాహనాన్ని



సమకూర్చారు. ంఖఆఅతో ఒప్పందం చేసుకున్న తర్వాత దీనిని నడుపుతారు. త్వరలో టూర్ ప్యాకేజీ వివరాలు ప్రకటిస్తారు. ంఖఆఅ ఒప్పందంతో ఇది అరకులోయ, పాడేరు, లంబసింగి వంటి పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులను తీసుకెళు ంది.ఆంధ్రప్రదేశ్ టూరిజం ఈ కారవాన్ టూరిజంతో ఒక కొత్త మైలురాయిని చేరుకుంది. పీపీపీ పద్ధతిలో క్యారివ్యాన్ టూరిజంను ప్రారంభించింది. విలాసవంతమైన పర్యాటకాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. విశాఖపట్నం నుండి పర్యాటక ప్రాంతాలకు వెళ్ళడానికి ఒక ప్రత్యేక కారవాన్ సిద్ధం చేశారు. ఈ కారవాన్ సౌకర్యంపై ప్రకృతి ప్రేమికులు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ కారవాన్లో స్టార్ హోటల్ రేంజ్ సౌకర్యాలతో వివిధ ప్రదేశాలను చూసేందుకు వీలుగా ఉంటుంది. రాష్ట్ర పర్యాటక రంగానికి ఒక మంచి ప్రోత్సాహకమని చెబుతున్నారు.అయితే ఇప్పటికే వీకెండ్లో చిన్న, చిన్న కారవాన్లలో వెళ్లడానికి ప్రయాణికులు ఆసక్తి చూపుతున్నారు. అరకు, పాడేరు, లంబసింగి, వంజంగి, అనంతగిరి, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలకు వెళ్తున్నారు. శనివారం ఉదయం బయల్దేరి, ఆదివారం రాత్రికి తిరిగి వస్తున్నారు. ఐదు నుంచి పది మందికి సరిపడేలా, ఏడు సీట్ల కార్లు, 12 సీట్ల వ్యాన్లను కారవాన్లుగా మార్చుతున్నారు. వీటిలో నిద్రపోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి సోఫాలు, కుర్చీలు ఉంటాయి. కొన్ని చోట్ల మనమే డ్రైవింగ్ చేసుకునే అవకాశం కూడా ఉంది. కుటుంబంతో కలిసి వెళ్లడానికి చాలా మంది ఇష్టపడుతున్నారు. పర్యటనకు వెళ్లే వారి సంఖ్యను బట్టి ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయి. గాజువాక, మురళీనగర్, మధురవాడ, బీచ్ రోడ్డు ప్రాంతాల నుండి వీటిని తీసుకోవచ్చు.పర్యటనలకు వెళ్లేవారి కోసం ప్రత్యేక వాహనాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రయాణికులు తమకు నచ్చిన ఆహారాన్ని స్వయంగా వండుకోవచ్చు. ఇందుకోసం వాహనంలోనే స్టవ్, మినీ కిచెన్ ఉంటాయి. కుటుంబ సభ్యులు సరదాగా కూర్చునేందుకు బల్లలు, కుర్చీలు, పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. మ్యూజిక్ నైట్, క్యాంప్ఫైర్ వంటి వినోద కార్యక్రమాలు కూడా అందిస్తున్నారు. ప్రయాణ దూరం, ఉండే రోజులను బట్టి రుసుము వసూలు చేస్తారు. వివిధ ప్యాకేజీలు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కారవాన్లను కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.. త్వరలోనే ప్యాకేజ్ వివరాలపై క్లారిటీ వస్తుందంటున్నారు.

# మంత్రులకు ఫుల్ క్లాస్

విజయవాడ,అక్టోబర్ 05 (భారత శక్తి) :
కారణాలు ఏమైనా కావచ్చు కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారా? అసెంబ్లీ సమావేశాల్లో కావాలనే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారా? ఇకపై వారి నోటికి కళ్లెం వేయాల్సిందేనా? కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబు మంత్రులకు ఏం చెప్పారు? నోరు జారిన ఎమ్మెల్యేలకు తాళం వేయాల్సిందేనని ఎందుకన్నారు? ఇవే ప్రశ్నలు చాలామంది ఎమ్మెల్యేలను వెంటాడుతున్నాయి. బాబు క్లాస్ వెనుక, ఇక వారికి నోళ్లకు తాళం. శుక్రవారం కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబు మంత్రులతో కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టానుసారంగా మాట్లాడారు. ఒకానొక దశలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేస్థాయికి వెళ్లారు. వెంటనే వాళ్లని పిలిపించుకుని మరీ క్లాస్ పీకారు. కేబినెట్ భేటీ తర్వాత కూడా ఇదే విషయంపై రియాక్ట్ అయ్యారు సీఎం చంద్రబాబు. ఇష్టానుసారంగా మాట్లాడే సభ్యులను నియంత్రించాల్సిన బాధ్యత జిల్లాల ఇన్ఛార్జి మంత్రులదేని తేల్చిచెప్పారు. ఇన్ఛార్జి మంత్రులకు-శాసనసభ్యులకు మధ్య సమన్వయం ఉండాల్సిందేనన్నారు. అది ఎక్కడో మిస్సవుతుందన్నారు. ఆ విషయాన్ని చాలామంది మంత్రులు మర్చిపోయినట్లు ఉన్నారంటూ క్లాస్ తీసుకున్నారు. ఇన్ఛార్జుల మంత్రులదే బాధ్యత. జిల్లాల్లో పాలనా వ్యవహారాలు చూడటానికి ఇన్ఛార్జి మంత్రులు అవసరం లేదన్నారు. అందుకు కలెక్టర్లు ఉన్నారని అన్నారట. ఎమ్మెల్యేలతో సమన్వయం, పొలిటికల్ మేనేజ్మెంట్, కూటమి పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇన్ఛార్జి మంత్రులకు జిల్లాలో ఎమ్మెల్యేలపై నియంత్రణ లేకపోతే ఎలాని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో కొందరు ఎమ్మెల్యేలు తెలిసో తెలియకో పరిధులు దాటి ఉండవచ్చని, అలా జరగకుండా చూడాల్సింది ఇన్ఛార్జి మంత్రులేనన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఫ్లోర్ మేనేజ్మెంట్ చాలా ముఖ్యమని, ఆ బాధ్యత ఇన్ఛార్జి మంత్రులు తీసుకోవాలన్నది సీఎం మాట. మంత్రులు వారి వారి శాఖలకు సంబంధించి విపక్షాల నుంచి ఎలాంటి విమర్శలు రాకుండా చూసుకోవాలన్నారు. ఒకవేళ వస్తే వెంటనే వెంటనే కౌంటర్ ఇచ్చేదిగా ఉండాలన్నారు. మంత్రులు తాము ఇన్ఛార్జులుగా ఉన్న జిల్లాలకు ఆటో డ్రైవర్లకు ఆర్థికసాయం పంపిణీ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. కేబినెట్ సమావేశానికి నలుగురు మంత్రులు రాలేదు. వారిలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ జ్వరంతో బాధపడుతుండడంతో రాలేదు. మరో ఇద్దరు టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్ విదేశీ పర్యటనలో ఉన్న విషయం తెల్సిందే. సీఎం చంద్రబాబు.. మంత్రులకు క్లాస్ తీసుకున్న విషయం తెలియగానే కొందరు ఎమ్మెల్యేలు రకరకాలుగా ఆఫ్ ద రికార్డులో చర్చించుకుంటున్నారు. మొత్తానికి ఓవరాల్గా పరిశీలిస్తే ఇన్ ఛార్జ్ మంత్రులకు సీఎం చంద్రబాబు ఫుల్ రైట్స్ ఇచ్చినట్టు కనిపిస్తోంది

## పెళ్లయిన ఆరు రోజులకే యువతి ఆత్మహత్య

కరీంనగర్ అక్టోబర్ 05 (భారత శక్తి) :
ప్రేమ పెళ్లి చేసుకున్న ఆరు రోజులకే యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండిలో విషాదం నింపింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామ శివారులోని ఒడ్డెర కాలనీకి చెందిన అల్లెపు గంగోత్రి(22), అదే కాలనీకి చెందిన సంతోష్ ప్రేమించుకున్నారు. పెద్దల సమక్షంలో సెప్టెంబరు 26న పెళ్లి చేసుకున్నారు. దసరా పండగ సందర్భంగా ఈ నెల 2న గంగోత్రి భర్తతో కలిసి పుట్టినింటికి వచ్చింది. ఆ రోజు రాత్రి భోజనం చేస్తున్న సమయంలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. అనంతరం సంతోష్ భార్యతో కలిసి తన ఇంటికి వెళ్లారు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత గంగోత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.
కాగా భర్తతో జరిగిన గొడవతో మనస్తాపానికి గురవడం, అత్తింట్లో ఏదైనా జరగడం వల్ల తన కూతురు బలవన్మరణానికి పాల్పడి ఉంటుందని మృతురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు....

# అరణి శ్రీనివాస్‌కు తప్పని పాత వాసనలు

తిరుపతి, అక్టోబర్ 05 (భారత శక్తి) : (తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహంగా ఉన్నట్లు కనిపిస్తుంది. వైసీపీ నుంచి వచ్చి పార్టీలో చేరినా ఆరణి శ్రీనివాసులకు తిరుపతి నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చారు. టీడీపీ బలంగా ఉన్నప్పటికీ, అక్కడ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తనకు కావాలని గట్టిగా కోరినప్పటికీ పవన్ కల్యాణ్ తిరుపతి నియోజకవర్గం సీటును పట్టుబట్టి జనసేన ఖాతాలో వేసుకున్నారు. పొత్తులో భాగంగా రాయలసీమలోని తిరుపతితో పాటు రైల్వే కోడూరు నియోజకవర్గాలను ఎంచుకున్నారు. చంద్రబాబు నాయుడు కూడా నాడు పొత్తులో భాగంగా తిరుపతి సీటును జనసేనకు కేటాయించారు. దీంతో కూటమి గాలిలో ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వైసీపీ నుంచి జనసేనలోకి గతంలో చిత్తూరు ఎమ్మెల్యేగా వైసీపీలో ఉన్న ఆయన పార్టీ మారి తిరుపతి జనసేన ఎమ్మెల్యే అయ్యారు. కానీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆరణి శ్రీనివాసులు పార్టీ క్యాడర్ ను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టీడీపీ, జనసేన క్యాడర్ ను పక్కన పెట్టి కొందరు వైసీపీ నేతలకు టచ్ లో ఉన్నారంటూ ఆరో?పణలు పలు దఫాలు ఎదుర్కొన్నారు. జనసేన నాయకులే ఆరణి శ్రీనివాసులుపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. మరొకవైపు వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు కూడా ధీటుగా ఆరణి శ్రీనివాసులు స్పందించక పోవడం కూడా ఆరణిపై ఆగ్రహానికి కారణమయిందంటున్నారు. ఉదయం లేచిన దగ్గర



నుంచి వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానంపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నప్పటికీ పాత పరిచయాలతో ఆరణి శ్రీనివాసులు స్పందించడం లేదన్న అనుమానం పార్టీ నాయకత్వంలో వక్తమవుతుంది.. ఇటీవల తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ క్లాస్ పీకారని తెలిసింది. ఇలాగైతే ఎలా.. కూటమిలోని మూడు పార్టీల కార్యకర్తలను కలుపుకుని పోవాలని పవన్ కల్యాణ్ చెప్పారట. పాత పరిచయాలుంటే వాటిని వదిలేయాలని, జనసేనలో కొనసాగాలనుకుంటే మారాలని ఆరణి శ్రీనివాసులుకు పవన్ కల్యాణ్ ఒకింత సీరియస్ గానే చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆరణి శ్రీనివాసులు ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి చేసే విమర్శలకు స్పందిస్తున్నారనితెలిసింది. మరొకవైపు తిరుపతి నియోజకవర్గంలోని జనసేన నేతల నుంచి కూడా పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు ఆరణి శ్రీనివాసులుపై పవన్ కల్యాణ్ ఒక కన్నేసి ఉంచినట్లు సమాచారం. దీంతో వచ్చే ఎన్నికల్లో ఆరణి శ్రీనివాసులుకు టిక్కెట్ దొరుకుతుందా? అన్న డౌట్ కూడా పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు.

## చీరతో పట్టేసే చేప పిల్లలకు భలే డిమాండ్!

కాకినాడ, అక్టోబర్ 05 (భారత శక్తి) :



గోదావరి జిల్లాలో పులసకు ఉన్న క్రేజ్ ఎంటో అందరికీ తెలిసిన విషయమే.. కానీ ఇంచుమించు ఈ సీజన్‌లో అంతే క్రేజ్ ఉన్న గోదావరి వంటకం చీరమేను..చీరతో వేటాడే ఈ చేపపిల్లల టేస్ట్ గురించి మాంస ప్రియులు చాలా గొప్పగా చెబుతారు.. గోదావరిలో లభ్యమయ్యే ఈ చీరమేను రేటు కూడా అంతే స్థాయిలో కూడా ఉంటుంది.. ఎందుకంటే ఇది అరుదుగా దొరికే సీజనల్ చీరమేను కావడం దీనికి ప్రధాన కారణం కూడా.. పూర్వ కాలంలో శేరు, తవ్వ, సోల కింద కొలిచి అమ్మే ఈ చీరమేను ఇప్పుడు కిలోల లెక్కన అమ్మకాలు సాగిస్తున్నారు.. ఒక కిలో చీరమేను రూ.3000 నుంచి రూ.4000 వరకు విక్రయాలు జరుగుతుండగా పావుకిలో చొప్పున కూడా అమ్మకాలు చేస్తుంటారు స్థానికంగా ఉన్న మత్స్యకారులు.. తాజాగా చీరమేను సీజన్ కావడంతో పుదుచ్చేరీ యానం మార్కెట్‌లో చీరమేను ను కొనేందుకు ఎగబడుతున్నారు నాన్ విజిటేరియన్స్...గోదావరిలో సెప్టెంబరు, అక్టోబర్, నవంబర్ మాసాల్లో చీరమేను అరుదుగా దొరుకుతుంది కాబట్టే దీనికి ఇంత ధర పలుకుతుందంటుంటారు చీరమేను గురించి తెలిసిన వారు.. గోదావరి ప్రవాహం ఓ వైపు, గోదావరిపై వీచే శీతల చల్లగాలులు మరోవైపు ఈ ప్రభావానికి దొందు జాతికి చెందిన చేపపిల్లలు సమూహంగా నీటి ఉపరితలంపై నురగలా తేలుతూ కదులుతుంటాయి.. నీటి అలల తాకిడికి నురగ కూడా తోడవ్వడంతో ఈసమూహాన్ని గుర్తించడం మత్స్యకారులకు చాలా తేలిక అవుతుంది.ఈ సమూహం కదలికను ముగ్గురు కలిసి చీరతో అడ్డుకుని పట్టుకుంటారు.. ఇది గట్టుపైకి తీసుకువచ్చి నీళ్లల్లో కడిగి బకెట్లలో ఉంచుతారు.. వలకు చిక్కని చిన్న చేపపిల్లలు కావడం, సమూహంగా కదలడంతో వలకు చిక్కవు గనుక ఈ చేపపిల్లలను చీరతో మాత్రమే పట్టుకునేందుకు వీలవుతుంది.. అందుకే వీటికి చీరమేను అనే పేరు వచ్చిందంటారు.. అయితే ఇప్పుడు సీడ్ నెట్ అందుబాటులో ఉండడంతో వీటితోనే చీరమేనును పట్టుకుంటున్నారు.గోదావరిలో అరుదుగా దొరికే ఈ సీజనల్ చీరమేను కోసం మాంస ప్రియులు ఎందుకు అంతగా ఎగబడతారు అంటే వీటితో చేసిన వంటకాలు అంత రుచిగా ఉంటాయని చెబుతుంటారు.. చీరమేను చింతకాయ పులుసు, చీరమేను మసాలా కూర, చీరమేనుతో కలిపి వేసిన గారెలు అబ్బో ఆ టేస్టే వేరే లెవెల్ అంటుంటారు గోదావరి ప్రజలు.. ప్రస్తుతం చీరమేను యానాం చేపలమార్కెట్‌లో దొరుకుతోంది.. ధవళేశ్వరం, అంతర్వేది, ఓడలరేవు ఇలా చాలా ప్రాంతాల్లో ఈ చీరమేను లభ్యం అవుతోంది.. కొంతమంది కిలోల లెక్కన విక్రయాలు చేస్తుండగా కొంత మంది కొలతల ప్రకారం అంటే శేరు, తవ్వ, సోల ప్రకారం కొలిచి అమ్ముతున్నారు. ఇక రోజూ జరిగే యానాం చేపల మార్కెట్‌లో నిర్వహించే వేలంపాటలో ఓ బకెట్ చీరమేను రూ.26 వేలు నుంచి రూ.28 వేలు వరకు ధర పలుకుతుండడం విశేషం.. ఇక్కడి నుంచి విదేశాలకు సైతం ప్యాక్‌చేయించుకుని తీసుకెళ్తున్నారు మాంస ప్రియులు..

## సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై రవీందర్ సస్పెండ్

సంగారెడ్డి అక్టోబర్ 05 (భారత శక్తి) :
సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ లో ఎస్సై గా పని చేస్తున్న రవీందర్ పై అధికారులు వేటు వేసారు. ఓ కేసు విచారణలో లంచం డిమాండ్ చేసి ఎస్సై రవీందర్ వేధించాడు. ఎస్సై వేధింపులతో లోకేష్ మంజీరా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయంపై లోకేష్ భార్య ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. మల్టిజోన్-ఎఎ ఐజీ ఆదేశాలతో ఎస్పీ పరితోష్ పంకజ్ విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు.
=======================

## కొండాపూర్ సర్వేనెంబర్ 59లో హైడ్రా కూల్చివేతలు

హైదరాబాద్ అక్టోబర్ 05 (భారత శక్తి) :కొండాపూర్ సర్వే నెంబర్ 59 లో హైడ్రా కూల్చివేతలు ప్రారంభించింది. ఇటీవల సుప్రీంకోర్టు లో ప్రభుత్వానికి అనుకూలమైన తీర్పు రావడంతోటి శనివారం ఉదయం నుంచి బిక్షపతి నగర్ లోఉన్న నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. రెండున్నర దశాబ్దాల నుంచి ఈ భూమిపైన వివాదం నడుస్తూ ఇటీవల కాలంలో సుప్రీంకోర్టులో ఈ స్థలం ప్రభుత్వందే అని తీర్పు రావడంతో స్థలం స్వాధీనం చేసుకుంది. సర్వే నెంబర్ 59లో ఉన్న 36 ఎకరాల స్థలాన్ని 12 మంది రైతుల ఆధీనంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కూల్చివేతల విషయం తెలిసిన స్థానికులు భారీగా అక్కడకు చేరుకొని ఆందోళన చేసారు.
=============================

## ముత్యాలపాడు దళితవాడలో బగ్గుమన్న పాత కక్షలు

### ఇరువర్గాల ఘర్షణలో ఇద్దరికి తీవ్ర గాయాలు

గూడూరు – అక్టోబర్ 05 (భారత శక్తి) :
తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం ముత్యాలపాడు దళితవాడ లో అర్థ రాత్రి పాత కక్షలు భగ్గుమన్నాయి.ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో రెండు వర్గాల వారు మద్యం మత్తులో కర్రలు,రాళ్లతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ ఘర్షణలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు... ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. గత కొంతకాలంగా ఇరు వర్గాల మధ్య వివాదాలు నడుస్తున్నాయి. ఈ పాత కక్షలు ఎంతవరకు దారి తీస్తాయో అనే అనుమానాలతో దళితవాడ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

## అక్రమ మద్యంపై ఎక్సైజ్ శాఖ నిఘా

హైదరాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి) :
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది.సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 9 నుండి నామినేషన్లు స్వీకరిస్తారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. అక్రమ మద్యం రవాణాను అడ్డుకునేందుకు తెలంగాణ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అప్రమత్తమైంది. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం రాకుండా ప్రత్యేక నిఘా పెట్టింది. మద్యం దుకాణదారులకు నియమావళిపై అవగాహన కల్పిస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగరా మోగింది. మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ రెడీ అయ్యింది. ఈ నెల అనగా అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని ఎన్నికల సంఘం తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నగదు, మద్యం రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు, అబ్కారీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఎక్కడికక్కడ ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబ్కారీ శాఖ కీలక ప్రకటన చేసింది..తెలంగాణలో సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో అబ్కారీ శాఖ అలర్ట్ అయ్యింది. రాష్ట్రంలో అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలు రచిస్తున్నారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల నుండి తెలంగాణలో అక్రమంగా మద్యం ప్రవేశించకుండా చూడటం కోసం సరిహద్దుల్లో ఉన్న అన్ని తపాలా, పోలీస్, ఎక్సైజ్ స్టేషన్లను అలర్ట్ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 34 ఎక్సైజ్ జిల్లాల పరిధిలోని.. 139 పోలీస్ స్టేషన్లలో గుడుంబా తయారీ, అమ్మకం, సరఫరా మీద ప్రత్యేక నిఘా పెట్టారు. దీంతో పాటుగా ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ కు నల్లబెల్లం మద్యం, ఇతర అక్రమ మద్యం రాకుండా తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి అక్రమ మద్యం రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.
ఇందుకోసం జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గట్టి నిఘా ఏర్పాటు

## అఖిలకు ఎదురుదెబ్బలు

కర్నూలు అక్టోబర్ 05 (భారత శక్తి) :



ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గంగుల కుటుంబం ఎటు వెళ్లింది? అఖిలప్రియ దెబ్బకు నిలబడలేకపోతున్నారా? లేక మౌనంగానే కొంతకాలం ఉండటం మంచిదని భావిస్తున్నారా? అన్నదిమాత్రం తెలియడం లేదు. పార్టీ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డి మాత్రం యాక్టివ్ గా పాల్గొనడం లేదని తెలిసింది. ఆయన తన వద్దకు వచ్చే కార్యకర్తలతో సమావేశం కావడం మినహాయించి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పర్యటనలకు ఆసక్తి చూపడం లేదని సమాచారం. అందుకే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డి కొంత కాలం వెయిట్ చేసిన తర్వాత తిరిగి యాక్టివ్ అవ్వడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. నంద్యాల జిల్లాలో ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డిని పార్టీ నాయకత్వం ఇటీవల ప్రశ్నించిందని సమాచారం. ఆళ్లగడ్డలో 2019 ఎన్నికల్లో అప్పటి టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియను ఓడించి గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత అయితే 2019 లో జరిగిన ఎన్నికల్లో రెండు సీట్లను భూమా కుటుంబం కోల్పోయింది. ఆళ్లగడ్డలో గంగుల కుటుంబాన్ని రంగంలోకి దింపిన వైసీపీ విజయం సాధించింది. గంగుల కుటుంబం ఎప్పటి నుంచో ఆళ్లగడ్డపై పట్టు సాధించాలన్న ప్రయత్నంలో ఉంది. 1985లోనే గంగుల కుటుంబం ఆళ్లగడ్డ నుంచి గెలిచింది. ఆ తర్వాత 2019 వరకూ ఆ కుటుంబానికి గెలుపు దక్కలేదు. మూడున్నర దశాబ్దాల తర్వాత గంగుల ఇంట్లో గెలుపు బాజాలు వినిపించాయి. 2019 ఎన్నికల్లో గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి గెలుపొందారు. దీంతో భూమా కుటుంబానికి సరైన ప్రత్యర్థి గంగుల అని ప్రజలు కూడా గుర్తించినట్లయింది అయితే 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోవడంతో పాటు ఆళ్లగడ్డలోనూ గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి కూడా డీలా పడ్డారు. మొన్నటి ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఓటమి పాలయినా ఆళ్లగడ్డలో తమ గెలుపు ఖాయమని భావించారు. కానీ ఆళ్లగడ్డ ప్రజలు కూడా గంగుల బిజేంద్రనాథ్ రెడ్డిని ఓడించారు. దీంతో ఆయన ఒకింత డీలా పడ్డారని తెలిసింది. దీంతో పాటు అఖిలప్రియ భూమా కుటుంబ సభ్యుల మధ్య తలెత్తిన విభేదాలను కూడా సక్రమంగా ఉపయోగించుకోలేకపోతున్నారన్న కామెంట్స్ ఆళ్లగడ్డలో వినిపిస్తున్నాయి. గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి మరోసారి తన గెలుపు ఖాయమని, అయితే మరికొంత కాలం తర్వాత పార్టీలో యాక్టివ్ అవుతానని సన్నిహితులకు చెబుతున్నట్లు తెలిసింది. మొత్తం మీద అఖిలప్రియ దెబ్బకు గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి అండర్ గ్రౌండ్ లోకి వెళ్లారంటూ సెటైర్లు వినపడుతున్నాయి

## గూగుల్ కు అడ్డంకులు... సీఎం సీరియస్

విశాఖపట్టణం, అక్టోబర్ 05 (భారత శక్తి) :
విశాఖ నగర అభివృద్ధిపై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. అందులో భాగంగా దిగ్గజ ఐటి సంస్థలు విశాఖకు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ప్రధానంగా ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. ఏపీ ప్రభుత్వం భూమిని కేటాయించేందుకు కూడా సిద్ధపడింది. అయితే గూగుల్ సెంటర్ కు ఇవ్వనున్న భూమికి సంబంధించి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. భూసేకరణను వ్యతిరేకిస్తూ కొంతమంది కోర్టులో కేసులు వేశారు. అయితే రైతులకు తెలియకుండా తప్పుడు కేసులు వేసినట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో కూటమి ప్రభుత్వం కఠిన చర్యలకు దిశగా అడుగులు వేస్తోందిఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా చంద్రబాబునువిశాఖ కలెక్టర్ హరేందిర ప్రసాద్ విమానాశ్రయంలో కలిశారు. గూగుల్ డేటా సెంటర్ భూసేకరణ పురోగతి, ఆ ప్రాంత రైతుల అభిప్రాయాలను సీఎం చంద్రబాబుకు కలెక్టర్ వివరించారు. అయితే రైతుల ముసుగులో కొంతమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కేసులు వేసినట్లు చంద్రబాబు తెలుసుకున్నారు. ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు ఆటంకాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతులకు సంబంధం లేకుండానే వారి పేర్లతో కేసులు వేయడం.. అందులో చనిపోయిన ఓ రైతు పేరు ఉండడం పై తీవ్రంగా పరిగణించాలని చంద్రబాబు ఆదేశించారు.మరోవైపు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావునిర్వాసితుల తరుపున కొన్ని అంశాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు ఉద్యోగాలు, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్, ఇంటి నిర్మాణానికి మూడు సెంట్లు స్థలం డిమాండ్ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లారు గంటా శ్రీనివాసరావు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. భూసేకరణకు సంబంధించి ఒకసారి పరిహారం ప్రకటించిన తర్వాత.. దాన్ని పెంచడం ఎక్కడ జరగదని.. ఇక్కడ రైతుల విజ్ఞప్తిని తప్పకుండా పరిగణలోకి తీసుకుందామని సీఎం హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే రైతుల ముసుగులో వైసీపీ నేతలు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అడ్డుకుంటున్న విషయంపై మాత్రం చంద్రబాబు సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. మరి వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

# ఓటు బ్యాంకును తేల్చనున్న స్థానిక ఎన్నికలు

హైదరాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి) :
స్థానిక ఎన్నికల సమరానికి ప్రధాన పార్టీలు తెరవెనుక కసరత్తులు వేగవంతం చేశాయి. పదునైన వ్యూహాలతో స్థానిక ఎన్నికల బరిలో సత్తా చాటేందుకు సిద్ధమయ్యాయి. అయితే ఈసారి ఎన్నికలు కాస్త వైవిధ్యంగా కనిపిస్తున్నాయి. బీసీలకు 42శాతం రిజర్వేషన్లతో ప్రజాక్షేత్రంలోకి అధికార కాంగ్రెస్ అడుగుపెడుతోంది. మీరేంతో.. మీకంత.. అంటూ బిసిలను ఐక్యం చేసి, గంపగుత్తగా ఓట్లు సాధించే ప్రయత్నాలు గట్టిగానే చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే అసెంబ్లీలో? బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం, తరువాత గవర్నర్ గ్రీన్ సిగ్నల్, అక్కడి నుండి రాష్ట్రపతి వద్ద వెయిటింగ్ వరకూ కాంగ్రెస్ పాచిక చేరింది. ఇప్పుడు బంతి రాష్ట్రపతి కోర్టులో ఉంది. ఇలా మా?దేం తప్పులేదు, మేము బిసిలకు చేయాల్సిందంతా చేస్తున్నాం, అడ్డుపడుతున్నది బిజేపినే అంటూ బిసిలకు బిజేపిని దూరం చేసే ప్రయత్నం చేస్తోందనేది పొలిటికల్ టాక్. అంతేకాదు బిసిలకు 42శాతం రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికల్లో సీట్లు కేటాయిస్తూ గెజిట్ కూడా విడుదల చేసింది. తెలంగాణ వ్యాప్తంగా 31 జిల్లాల్లో , 565 మండలాల్లో స్థానిక ఎన్నికలు జరగబోతున్నాయి. కొత్త రిజర్వేషన్ల కేటాయింపు తరువాత ఏ కులాలకు తాజాగా సీటు కేటాయింపులు ఎలా ఉన్నాయంటే..ప్రధానంగా జెడ్పీ చైర్ పర్సన్ తాజా లెక్కలు పరిశీలిస్తే బీసీలకు 41.93శాతం , ఎస్సీలకు 19.35, ఎస్టీలకు 12.90 , ఓసీలకు 25.80 శాతం సీట్లు కాటాయించింది. జిల్లాల వారీగా రిజర్వేషన్లు చూస్తే ఖమ్మ జిల్లా జడ్పీ చైర్మెన్ ఎస్టీ అభ్యర్థికి, ములుగు జడ్జీ చైర్మెన్ ఎస్టీ మహిళకు కేటాయించారు. నల్గొండ జడ్పీ చైర్ పర్సన్ ఎస్టీ మహిళకు, వరంగల్ ఎస్టీ, హన్మకొండ , జనగామ జడ్పీలు ఎస్సీ మహిళకు కేటాయించారు. జోగులాంబ గద్వాల్ , రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి జిల్లాల జెడ్పీ చైర్ పర్సన్ పదవులు ఎస్సీ మహిళ, సంగారెడ్డి ఎస్సీ కోటా, జయశకంకర్ భూపాలపల్లి, కరీంనగర్ , కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలు బిసి అభ్యర్థులకు కేటాయించారు.నిర్మల్ , నిజామాబాద్ , సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్ జడ్జీలు బీసిలకు కేటాయించారు.మహబూబ్ నగర్ , మంచిర్యాల , నాగర్ కర్నూల్ , వనపర్తి , యాదాద్రి భువనగిరి జడ్పీలు బీసీ మహిళ ఇచ్చారు. ఆదిలాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, నారాయణపేట జడ్పీలు ఓసీ మహిళ కేటాయించారు. భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, మహబూబాబాద్ , మెదక్ జడ్పీలు ఓసీ జనరల్ కు ఇచ్చారు. ఇలా స్థానిక ఎన్నికల్లో కీలకంగా మారిన జెడ్పీ చైర్ పర్సన్ స్థానాలో మీరెంతో , మీకంత అనే రూల్ ఫాలో అయ్యింది అధికార కాంగ్రెస్ ప్రభుత్వం.

ఓటు బ్యాంకును తేల్చనున్న స్థానిక ఎన్నికలు

రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలే తెలంగాణలో అన్ని పార్టీలకు ఆయువుపట్టులాంటివి. స్థానికంగా బలమైన కే?డర్ ను ఏర్పాటు చేసుకోవడంతోపాటు , సర్పంచ్ లు, ఎంపీటీసిలు, జెడ్ పీటీసీలలో ఎక్కువ సీట్లు దక్కించుకోవడం ద్వారా ఓటు బ్యాంక్ ను మరింత బలో?పేతం చేసుకోవడానికి ఈ ఎన్నికలే సరైన అవకాశం. ఈ ఎన్నికల్లో గెలుపు లెక్కల ఆధారంగానే మరో మూడేళ్ల తరువాత అసెంబ్లీ, పార్లమెంట్ ఫలితాలు ఆధారపడి ఉంటాయి. స్థానిక ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులే ఆయా పార్టీలు అధికారం చేపట్టడంలో క్షేత్ర స్థాయిలో కీలకంగా వ్యవహరిస్తారు. స్థానిక సంస్థల ఎన్నికలే తెలంగాణలో రెండేళ్ల కాంగ్రెస్ పాలకు కొలమానంగా ఆ పార్టీ భావిస్తోంది. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తుందనే నమ్మకం కల్పించామనే ధీమాతో ఉంది. గత పదేళ్లు అధికారంలో లేకపోవడంతో కాంగ్రెస్ కు క్యాడర్ దూరమైయయింది. కేవలం కాంగ్రెస్ విధేయులు మాత్రమే పార్టీలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో సాధ్యమైనంత ఎక్కువ మంది ప్రజాప్రనిధులు కాంగ్రెస్ నుండి గెలిస్తే వారితో వచ్చే క్యాడర్ పార్టీకి బలంగా మారుతుందని అంచానా వేస్తోంది.అందులోనూ 42శాతం బిసి రిజర్వేషన్ సానుకూలంగా ప్రభావం చూపుతుందని భావిస్తోంది రేవంత్ సర్కార్. ఎన్ని అడ్డంకులు వచ్చినా కాంగ్రెస్ చిత్తశుద్ధి చూపించిందనే నమ్మకం జనాల్లోకి వెళ్లిందని, బీసీలంతా తమకే ఓటేస్తారనే బిసి మంత్రులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించడం కూడా అనుకూల ఫలితాలు వస్తాయని భావిస్తోంది. రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నాలకు బోనస్ వంటి అంశాలపై కూడా చాలా ఆశలు పెట్టుకుంది.

ఇవన్నీ స్థానిక ఓటర్లపై ప్రభావం చూపే అంశాలు. ఈ ఎన్నికల్లో సత్తా చాటి ప్రతిపక్షాలకు గట్టి బదులివ్వాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ.బీఆర్ఎస్ కూడా తామేం తక్కువ తినలేదంటూ స్థానిక పోరుకు సిద్ధంగా ఉంది. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాల సాధిస్తే క్యాడర్ లో కొత్త జోష్ వస్తుందని నమ్ముతోంది.

కాంగ్రెస్ సర్కార్ పై వ్యతిరేకత వచ్చిందనేది నిరూపించే ఎన్నికలు ఇవేనని గులాబీ నేతలు భావిస్తున్నారు. గల్లీ ఎన్నికలైనా.. ఢిల్లీ ఎన్నికలైనా కేసీఆర్ మళ్లీ రావాలని కోరుకుంటున్నారనేది ఈ ఎన్నికల ఫలితాల ద్వారా నిరూపించాలని ఉవ్విళ్లూరుతున్నారు. బిజెపి కూడా క్షేత్రస్థాయిలో తమ బలాన్ని పరిక్షించుకోవడానికి, లోకల్ గా పార్టీకి చికిత్స చేయడానికి స్థానిక ఎన్నికలే సరైన వేదికగా భావిస్తోంది. పార్టీలో సమన్వయ లోపంతో మంచిఫలితాలు రావడంలేదని భావనలో ఉంది. ఆ లోపాలను స్థానికంగా సరిచేసుకోవాలని, ప్రత్యర్థులకు గట్టి సమాధానం ఇవ్వాలని భావిస్తోంది. 8 ఎంపీలు గెలిచిన మాకు 35శాతం ఓటు బ్యాక్ ఉంది. రూరల్ సైడ్ మా బలం పెరిగింది. స్థానిక పోరులో బిజేపి నంబర్ వన్ లో ఉంటుందని కమలం నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే తాజా?గా మారిన బీసీ లెక్కల ప్రకారం బీసీలు ఏ పార్టీవైపు ఉంటారనేదాన్నిబట్టే, ఆయా పార్టీల గెలుపు లెక్కలు ఆధారపడి ఉంటాయని రాజకీయనిపుణులు అంచనా వేస్తున్నారు.

# స్థానిక వ్యూహాల్లో కమలం నేతలు

హైదరాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి) :
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుండి ప్రధాన రాజకీయ పార్టీలు గెలుపు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. స్థానిక ఎన్నికలంటే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందనే టాక్ ఉన్నప్పటికీ, మేమెక్కడా తగ్గేదే లేదంటున్నాయి బిజేపి ,బీఆర్ ఎస్ పార్టీలు. ముఖ్యంగా బిజేపి ఈసారి లోకల్ వార్ లో సత్తా చాటేందుకు సర్వశక్తులు ఒడ్డుతోంది. అర్బన్ ప్రాంతాల్లోనే పట్టుందనేది కేవలం రూమర్లు మాత్రమే , బిజేపి బలం గ్రామీణ ఓటర్లేనని నిరూపించేందుకు ఇప్పటికే క్యాడర్ ను సన్నద్ధం చేస్తోంది.తెలంగాణ బిజేపికి 8 మంది ఎమ్మెల్యేలు, మరో 8 మంది ఎంపీలు ఉన్నారు.ఎనిమిది మంది ఎమ్మెల్యేలలో ఏడుగురు గ్రేటర్ బయట గెలిచినవారే. ఎనిమిది ఎంపీల విషయానికి వస్తే , వీరు గెలిచిన పార్లమెంట్ నియోజకవర్గాలు ఎక్కువ గ్రామీణ ప్రాంతాలున్న నియోజకవర్గాలే. ఇది చాలదా మా గెలుపు ఏ స్థాయిలో ఉంటుందో చూపించడానికి అంటోంది కమలం పార్టీ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం. గ్రామస్థాయి సర్పంచ్ నుండి



జిల్లా స్థాయి జెడ్ పీటీసీ వరకూ బిజెపి అభ్యర్థులను పోటీకి దించడంతోపాటు, కాంగ్రెస్ ,బిఆర్ ఎస్ ను అధిగమించి , నెంబర్ వన్ స్థానాలు మేమే సాధిస్తామంటున్నారు ఆ పార్టీ కీలకనేతలు.బిజేపికి గ్రామీణ ప్రాంతాల్లో బలమైన క్యాడర్ ఇప్పటి వరకూ లేదు. క్షేత్రస్థాయిలో బలమైన నాయకులు లేరు. ప్రకటించిన స్థాయిలో అభ్యర్థులను ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దింపాలన్నా, అంతలా సై అంటూ దూకే అభ్యర్థులు ఇప్పటి వరకూ లేరు. బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పగ్గాలు చేపట్టిన తరువాత , పార్టీలోకి వలసలు ఆహ్వానించినా, బిజేపి తలుపులు ఓపెన్ చేసి పెట్టినా, ఆశించిన స్థాయిలో పార్టీలోకి చేరికలు కనిపించలేదు. మరీ ముఖ్యంగా జిల్లా, గ్రామీణ స్థాయిలో బలమైన క్యాడర్ చేరిన దాఖలాలు లేవు.కానీ బిజేపి లెక్కలు మాత్రం మరోలా ఉన్నాయి. తెలంగాణలో గతంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో బిజేపికి 8మంది ఎమ్మెల్యేలు, 8మంది ఎంపీలు లేరు. అందులోనూ పార్టీకి దగ్గరైన రూరల్ ఓటింగ్ ఈ స్థాయిలో లేదు. ఇదే ధీమా కమలం పార్టీలో కనిపిస్తోంది. స్థానిక ఎన్నికల్లో గతంతో కంటే మా బలం పెరిగింది, ఇప్పుడు నెంబర్ గేమ్ లో మేము గెలుస్తామంటోంది.

తెలంగాణ రూరల్ ఏరియాలో 38శాతం ఓటు బ్యాంక్ మాదేనంటూ కమలం పార్టీ కాన్ఫిడెన్స్ తో ఉంది.ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఇప్పటికే రెండు దశలుగా స్థానిక ఎన్నికల వ్యూహాలపై వర్క్ షాపులు నిర్వహించింది బీజేపి. అంతేకాదు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుందంటే అది కేంద్రం ఇచ్చే నిధులతోనే అనే విషయాలను బలంగా ఓటర్లకు చెప్పే ప్రయత్నం చేస్తోంది. ఈ సారి బిజేపికి అవకాశం ఇస్తే గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామనే అంజెడాతో ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమైయ్యింది. కేంద్రం ఇచ్చే నిధులను గ్రామాల అభివృద్ధికి వాడకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు దారిమళ్లిస్తున్నాయని ఆరోపిస్తోంది. తాము అధికారంలోకి వస్తే గ్రామాలు, మండలాలు, జిల్లా స్థాయి వరకూ గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామని, అవినీతికి తావులేని పాలన అందిస్తామని క్షేత్రస్థాయిలో వినత్న ప్రచారానికి శ్రీకారం చుట్టింది.అంతేకాదు , కాంగ్రెస్ , బిఆర్ ఎస్ లో సీటు దక్కని అభ్యర్థులను పార్టీలోకి ఆహ్వానించి , బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా ముందుకు వెళుతోంది తెలంగాణ బిజేపి. ఇదిలా ఉంటే వచ్చే అంసెబ్లీ ఎన్నికల్లో బిజేపి నుండి ఎమ్మెల్యే సీటు ఆశించే? అభ్యర్థులను సైతం అవసరమైతే జెడ్పీటీసీ లుగా ఈ ఎన్నికల్లో పోటీలో నిలిపేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## రీ సర్వేకు రైతులు సహకరించాలి

### చింతలపూడి తహశీల్దార్ స్లీవరాజు

ఏలూరు అక్టోబర్ 05 (భారత శక్తి) :
ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ఐదు గ్రామాల్లో రీ సర్వే నిర్వహిస్తున్నట్టు బుధవారం చింతలపూడి తాహశీల్దార్ స్లీవరాజు అన్నారు.
అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చింతలపూడి మండలంలో మొత్తం 38 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని, ఇప్పటివరకు 7 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందని, ఈరోజు ఐదు గ్రామాల్లో అనగా నామవరం, పోనుకుమాడు, వెంకటాపురం, వెంకటాద్రి గూడెం గ్రామాల్లో ప్రభుత్వం జరిపిన రీ సర్వేలో గ్రామాల రైతు వారి భూములు కూడా రీ సర్వే పూర్తి చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశించినీదని, పై గ్రామాల్లో ఈరోజు నుంచి గ్రామసభలు జరుగుతున్నాయని, ఈరోజు నాలుగు బృందాలుగా విడిపోయి ఆయా గ్రామాల్లో సర్వేయర్లు, వీఆర్వోల ద్వారా గ్రామ సభలు ఏర్పాటు చేసి వీటి ద్వారా రీ సర్వే చేయు విధానంపై అధికారులు రైతులకు తెలియజేస్తున్నారు .
అధికారులు ప్రతి రైతు ల భూములు రీ సర్వే నిర్వహించి ఒకరోజు ముందు రైతులకు నోటీసు ఇస్తారని రైతుల భూమికి సంబంధించిన వారి హక్కు పత్రాలను సర్వేకు హాజరయ్యే ముందు పత్రాలు కలిగి ఉండాలని పత్రాలు చూపించిన ఎడల సర్వే చేసి రెవెన్యూ రికార్డులను మార్పు చేస్తారని వారన్నారు.
అదేవిధంగా చింతలపూడి మండలంలో రేషన్ స్మార్ట్ కార్డులు వివిధ గ్రామాలకు సంబంధించిన సుమారు 2500 స్మార్ట్ కార్డులు ఉన్నాయని, మీ ఏరియా వీఆర్వో ని మరియు సంబంధిత రేషన్ ఎవరిది డీలర్లను గాని సంప్రదించి, మీ స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకువచ్చని, అలాగే 2025 ఓటర్ జాబితా మ్యాపింగ్ చేయవలసిందిగా భారత ఎన్నికల కమిషనర్ ఆదేశాలు ఇచ్చారని, బూత్ అధికారులు అందరూ 2002 సంవత్సరం ఓటర్ లిస్ట్ ను 2025 ఓటర్ లిస్ట్ కు మ్యాపింగ్ చేస్తున్నారు, కాబట్టి మండలంలోని ఓటర్లు అందరూ సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కె. దర్శన్, రీసర్వే డిటి డి. సంధ్య కుమారి పాల్గొన్నారు.
==============================

## విద్యార్థులకు ఆర్థిక సహాయం

ఏలూరు అక్టోబర్ 05 (భారత శక్తి) :లింగపాలెం మండలం రంగాపురంలో సెయింట్ జోన్స్ ఒకేషనల్ సెంటర్ వ్యవస్థాపకులు, ఆస్ట్రియా దేశంలో సేవ చేస్తున్న రెవరెండ్ ఫాదర్ కె.యోహాను సుమారు 10 సంవత్సరాలుగా ఎంతో మంది చదువుకునే పిల్లలకు సంవత్సరానికి 2 సార్లుగా తమ వంతు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఈ సందర్భంగా రంగాపురం సెయింట్ జోన్స్ ఒకేషనల్ సెంటర్ లో శుక్రవారం పదవ తరగతి లోపు చదువుకునే విద్యార్థులకు 4,000/-రూపాయలు పదవతరగతి నుండి పైన చదువుకునే విద్యార్థులకు 8,000/- రూపాయలు అలాగే విభిన్న ప్రతిభావంతులకు 5,000/- రూపాయలు చొప్పున 70 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగాపురం సర్పంచ్ ముసునూరి రాము, లింగపాలెం మండల ఎంఈఓ కె.రామారావు, ఎంఈఓ జె రవీంద్ర హాజరయ్యారు.
విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా రంగాపురంలో వోకేషనల్ సెంటర్ ను ఏర్పాటు చేసి టైలరింగ్ కంప్యూటర్ శిక్షణ, మరియు స్పోకెన్ ఇంగ్లీష్, లాంటి అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఫాదర్ యోహాను ని కొనియాడారు.

## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ చిరునవ్వు దినోత్సవం ?

అక్టోబర్ 05 (భారత శక్తి) : స్థానిక రమణయ్య పేట లో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ చిరునవ్వు దినోత్సవం సందర్భంగా పిల్లలకు బ్రష్ లు పేస్ట్ లు అందజేశారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ "ప్రపంచ చిరునవ్వు దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ మొదటి శుక్రవారం జరుపుకుంటారని, ఈ దినోత్సవాన్ని ప్రఖ్యాత 'స్మైలీ ఫేస్' గుర్తును సృష్టించిన అమెరికన్ ఆర్టిస్ట్ హార్వే బాల్ 1999లో ప్రారంభించారని,? నవ్వు యొక్క శక్తిని, ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేయడం, ప్రజలు చిరునవ్వుతో ఉంటూ, ఇతరులు నవ్వడానికి కారణం కావాలని ప్రోత్సహించడం,?"ఒకరిని నవ్వించేందుకు ఒక మంచి పని చేయండి" అనే నినాదంతో ఈ రోజును జరుపుకుంటారని తెలిపారు. ?నవ్వు అనేది భాష, సంస్కృతి, ప్రాంతంతో సంబంధం లేకుండా అందరికీ అర్థమయ్యే భాష అని,?నవ్వడం వల్ల ఒత్తిడి తగ్గుతుందని, రక్తపోటు నియంత్రణలో ఉంటుందని, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది

## భూ భారతితో సీలింగ్ భూముల సమస్యకు పరిష్కారం

నల్గొండ, అక్టోబర్ 05 (భారత శక్తి) : (సూర్యాపేట జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల రైతులు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న భూ సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభించబోతుంది. వారు ఎదుర్కొంటున్న సీలింగ్ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ధరణి పోర్టల్ వల్ల వచ్చిన చిక్కులు తొలగిపోనున్నాయి. దాదాపు 3 వేల ఎకరాల భూమి రైతుల చేతుల్లోకి రానుంది. ధరణి పోర్టల్ వల్ల తలెత్తిన సమస్యకు భూభారతి చట్టంతో పరిష్కారం లభించడమే కాక.. రైతులకు పట్టాలు వచ్చేందుకు మార్గం సుగమం అయ్యింది.ధరణి పోర్టల్ వచ్చాక సూర్యాపేట జిల్లా, నూతనకల్, మద్దిరాల మండలాల్లోని పలు సర్వే నంబర్లలో ఉన్న 1800 ఎకరాల భూములతో పాటుగా మరో 1200 ఎకరాల భూములను సైతం ధరణి పోర్టల్లో సీలింగ్ కింద నమోదు చేశారు. దీంతో రెండు మండలాల్లోని 9 గ్రామాల్లో ఈ భూములు సాగు చేసుకుంటున్న రైతులు.. చాలా సంవత్సరాల నుంచి రైతు బంధు, క్రాప్ లోన్లు అందక ఇబ్బంది పడ్డారు. వీటిల్లో 1,842 ఎకరాల భూమి కేవలం ముగ్గురి పేరు మీదే ఉంది.నిజాం కాలంలో ఎర్రబాడు దొరగా పేరు పొందిన జెన్నారెడ్డి ప్రతాపరెడ్డికి.. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో లక్షన్నర ఎకరాల భూమి ఉండేది. అయితే తెలంగాణ సాయుధ పోరాట సమయంలో జెన్నారెడ్డికి చెందిన వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచారు. అలానే 1972లో భూసంస్కరణలు అమల్లోకి రావడంతో.. చట్ట ప్రకారం ఆ కుటుంబం వద్ద ఉండాల్సిన భూములు మాత్రమే ఉన్నాయి. మిగిలిన భూములన్ని రైతులకు పంచారు.అయితే అప్పటి రెవెన్యూ రికార్డుల్లో.. పట్టాదారు కాలమ్లో ప్రతాపరెడ్డి భార్య, కొడుకుల పేర్లు రాగా.. కాస్తుదారు కాలమ్లో మాత్రం ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతుల పేర్లు వచ్చాయి. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల ఈ రైతులు సాగు చేసుకుంటున్న భూములు సీలింగ్ కిందకు పోయాయి. కారణం.. ధరణి పోర్టల్లో కాస్తుదారుల పేర్లు తొలగించారు.కేవలం ఈ భూములకు పట్టాదారులుగా ప్రతాపరెడ్డి కొడుకులు శ్యాంసుందర్రెడ్డి,




సుధీర్రెడ్డి, ఆయన భార్య సుభద్రమ్మ పేర్లు వచ్చాయి. ఇక వీరిలో కూడా ఒక్క శ్యాంసుందర్రెడ్డి పేరు మీదనే 1,533 ఎకరాల భూమి నమోదు అయ్యింది. సుధీర్రెడ్డి పేరు మీద 174 ఎకరాలు, సుభద్రమ్మ పేరు మీద135 ఎకరాల భూమి రికార్డుల్లోకి ఎక్కింది.అయితే గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి పోర్టల్లో ఎంజాయ్మెంట్ కాలం ఎత్తి వేశారు. కేవలం పట్టాదారు కాలం మాత్రమే ఉండటంతో.. ఈ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పాస్ పుస్తకాలు లభించ లేదు. దీంతో వారు అన్ని ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారు. తమ సమస్యను పరిష్కరించి పాస్ బుక్కులు ఇవ్వాలంటూ అధికారుల చుట్టూ తిరిగినా లాభం లేకుండా పోయింది.అయితే వీరి సమస్యకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి ద్వారా పరిష్కారం లభించింది. భూభారతిలో ఎంజాయ్మెంట్ కాలమ్ను పునరుద్ధరించారు. దీంతో ఈ మండలాల రైతులకు పట్టాలు ఇచ్చేందుకు అవకాశం లభించింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఆదేశాలతో సోమవారం నుంచి నూతనకల్, మద్దిరాల మండలాల్లో సర్వే చేపట్టనున్నారు. ఇందుకోసం మొత్తం 16 టీంలను ఏర్పాటు చేశారు. ఒక్కో మండలంలో8 టీమ్లు 45 రోజుల పాటు సర్వే చేయనున్నాయి. సర్వే ముగిసిన తర్వాత ఈ మూడు వేల ఎకరాల భూములను రెగ్యులరైజ్ చేసి.. ఆ తర్వాత అర్హులైన రైతులకు డిజిటల్ పాస్ పుస్తకాలు అందజేయనున్నారు.

## రేవంత్పై ప్రశాంత్ కిషోర్ అక్కసు ఎందుకు

హైదరాబాద్,అక్టోబర్ 05 (భారత శక్తి) :
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తే ఒక అర్థం ఉంది. కేటీఆర్ విమర్శలు చేస్తే దానికో పరమార్థం ఉంది. హరీష్ రావు ఆరోపణలు చేస్తే దాని వెనుక ఒక కారణం ఉంది. కానీ రేవంత్ మీద ప్రశాంత్ కిషోర్ ఆరోపణలు చేయడం.. తీవ్రస్థాయిలో మండిపడడం.. అన్నిటికంటే మించి ఓడిస్తానని శపదాలు చేయడం నిజంగా తెలంగాణ, బీహార్ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తున్నాయి.బీహార్ లో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ కిషోర్ జన్ సూరజ్ అనే పార్టీని ఏర్పాటు చేశారు. ఆ పార్టీ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ తనకు మాత్రమే సాధ్యమైన రాజకీయ వ్యూహాలను అమలు చేస్తున్నారు. యూట్యూబ్ ఛానల్స్ కు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. దీనికి తోడు జాతీయ న్యూస్ చానల్స్ లో ముఖాముఖిలలో పాల్గొంటున్నారు. తాజాగా ఓ జాతీయ న్యూస్ ఛానల్ నిర్వహించిన ముఖాముఖిలో ప్రశాంత్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై ఆయన మాట్లాడారు.బీహార్ రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికల్లో జన్ సూరజ్ పార్టీ పోటీ చేస్తోంది. మేము ఈ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించబోతున్నాం. అధికార పార్టీ మీద.. ప్రతిపక్ష పార్టీ మీద బీహార్ ప్రజలు తీవ్ర అగ్రహంతో ఉన్నారు. అటువంటి వారికి మా పార్టీ ఒక ప్రత్యామ్నాయంగా ఉంది. కచ్చితంగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం. బీహార్ రాష్ట్రంపై ఉన్న వలస అనే ముద్రను చెరిపి వేస్తాం. మా వంతు అభివృద్ధిని చేసి చూపిస్తామని" ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు..ఇంటర్వ్యూ మధ్యలో తెలంగాణ ముఖ్యమంత్రి



రేవంత్ ప్రస్తావన వచ్చినప్పుడు ప్రశాంత్ కిషోర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు." బీహార్ ప్రజలను రేవంత్ కించపరిచి మాట్లాడారు. తెలంగాణ డిఎన్ఏ, బీహార్ రాష్ట్ర డిఎన్ఏ గురించి చాలా దారుణమైన వ్యాఖ్యలు చేశారు. అటువంటి వ్యక్తిని కచ్చితంగా ఓడించాలి. ఆయనను ఓడించడానికి నేను కచ్చితంగా తెలంగాణ వెళ్తాను. ఈ విషయంలో రాహుల్ గాంధీ అడ్డుపడినా ఒప్పుకోను. చివరికి నరేంద్ర మోడీ చెప్పినప్పటికీ వెనుకాడను. బీహార్ ప్రజల అస్తిత్వాన్ని దెబ్బ కొట్టే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి పై ఖచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటానని" ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు. ప్రశాంత్ కిషోర్ మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియోలను గులాబీ అనుకూల సోషల్ మీడియా గ్రూపులు విపరీతంగా సర్కులేట్ చేస్తున్నాయి. గతంలో ప్రశాంత్ కిషోర్ గులాబీ పార్టీకి పనిచేశారు. ఆ సమయంలో ఆయన ఇచ్చిన సలహాలను గులాబీ పార్టీ పట్టించుకోలేదు. పైగా మల్లన్న సాగర్, ఇతర ప్రాజెక్టులను ప్రశాంత్ కిషోర్ సందర్శించడం అప్పట్లో చర్చకు దారి తీసింది.

## చెట్టెక్కిన సీతక్క మాట..!

**ముగ్గురు పిల్లలతో పోటీ ఉత్త మాటేనా...ఆశావహుల్లో నిరాశ**
**బిజేపి చేనేత సెల్ జగిత్యాల జిల్లా కన్వీనర్ కొక్కుల గణేష్**

జగిత్యాల, అక్టోబర్ 05 (భారత శక్తి) :
తమ పార్టీ అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో అడ్డుగా ఉన్న ముగ్గురు పిల్లల అడ్డంకినీ తొలగించి జీవో ను జారీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు, మంత్రి సీతక్క చెప్పి కాలం గడుస్తున్నా నేటికీ జి. వో జారీ కాకపోవడం బాధాకరమని ఆశావాహుల్లో నిరాశ ను పెంచిందని బిజేపి చేనేత సెల్ జగిత్యాల జిల్లా కన్వీనర్ కొక్కుల గణేష్ అన్నారు. శనివారం అయన విడుదల చేసిన ప్రకటన లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి అడ్డగోలు వాగ్దానాలు చేసిందన్నారు. తీరా వాటిని అమలు అవసరం వచ్చేవరకు ఆ వాగ్దానాన్ని అమలు చేయక మోసాగిస్తోందన్నారు. తమ పార్టీ రాష్ట్రము లో అధికారం లోకి వస్తే వెంటనే ముగ్గురు పిల్లల అడ్డంకి చట్టాన్ని సవరించి జి వో ఇస్తామని ప్రకటించి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా సంవరింపు జి. వో జారీ కాలేదని గణేష్ ఎద్దేవా చేశారు.
గతంలో అధికారం లో ఉన్న బి. ఆర్. ఎస్ పార్టీ కొంత వరకు మున్సిపల్ ఎన్నికల్లో ముగ్గురు పిల్లల్లున్నా పోటీకి అర్హత కల్పించిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తానికి ముగ్గురు పిల్లలు అనర్హత చట్టాన్ని సవరిస్తూ జీవో తెస్తామని మాట ఇచ్చి మోసగించిందన్నారు. ఇది ముమ్మాటికీ ప్రజలను, పోటీ చేయాలని ఆశించే వారిని మోసగించడమే లక్ష్యమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ నైజాన్ని గుర్తించాలని, ప్రజలు, పోటీపడే ఆశావహులను గుర్తించాలని బిజేపి చేనేత సెల్ జగిత్యాల జిల్లా కన్వీనర్ కొక్కుల గణేష్ కోరారు.

## ఒకే కాలనీకి ఐదు పేర్లు...

మెదక్, అక్టోబర్ 05 (భారత శక్తి) :
సిద్ధిపేట జిల్లా గజ్వేల్లోని ఒక చిన్న కాలనీ కులాల కుమ్ములాటలతో వార్తల్లో నిలిచింది. మొదట వినాయక నగర్గా ఐక్యంగా ఉన్న కాలనీ, ఆ తర్వాత కులాల ఆధిపత్యంతో విడిపోయింది. కేవలం 25 ఇళ్లు ఉన్న ఆ కాలనీ ఇప్పుడు రెడ్డి, ఆర్యవైశ్య, యాదవ, ముదిరాజ్, విశ్వకర్మ ఎన్క్లేవ్లుగా పలు పేర్లతో దర్శనమిస్తోంది. ఈ కుల పిచ్చి ఎక్కడికి పోతుందో అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలో ఉన్న ముట్రాజ్పల్లి రోడ్డు పక్కన ఉన్న కాలనీ వింత ఘటనతో వార్తల్లో నిలిచింది. కేవలం 25 ఇళ్లు ఉన్న ఒక చిన్న కాలనీ ఆరు పేర్లతో దర్శనమిస్తోంది. కాలనీ ఏర్పడిన కొత్తలో అందరూ కలిసికట్టుగా 'వినాయక నగర్' అని పేరు పెట్టుకున్నారు. మొదట అందరిలో ఐకమత్యం వెల్లివిరిసింది. కానీ.. కాలం గడిచేకొద్దీ లోపల దాగి ఉన్న కుల పిచ్చి మెల్లమెల్లగా బయటపడింది. ఆ కాలనీలో 70 శాతం మంది ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో ఆ అహంకారంతో వారు కాలనీ ప్రవేశ ద్వారం వద్ద తమ కులం పేరుతో ఒక బోర్డు పెట్టారు.దీంతో మిగిలిన 30 శాతం కుటుంబాలకు చెందినవారు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఏంటండీ ఇది.. మేము కూడా ఇక్కడే ఉంటున్నాం కదా? మాకు కూడా ఇళ్లు ఉన్నాయి. మీరు మీ కులం పేరుతో మాత్రమే బోర్డు పెడితే ఎలా..? మాకు కులం పేరు ఉంది కదా..?' అంటూ నిలదీశారు. అయితే.. మెజారిటీ కుటుంబాలు తమ పంతం వదలలేదు. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ఐక్యమత్యం మాయమైంది.ఇక ఆ తర్వాత ఎవరికి వారుగా కులాల పేర్లతో బోర్డులు పెట్టడం మొదలుపెట్టారు. ఒక పక్క 'వినాయక నగర్' అని పాత బోర్డు ఉండగానే.. దాని పక్కనే కొత్త బోర్డులు వెలిశాయి. రెడ్డి ఎన్క్లేవ్, ఆర్యవైశ్య ఎన్క్లేవ్, యాదవ్స్ ఎన్క్లేవ్, ముదిరాజ్ ఎన్క్లేవ్, విశ్వకర్మ ఎన్క్లేవ్ ఇలా ఐదు కులాల పేర్లతో ఐదు కొత్త బోర్డులు పెట్టారు. కేవలం 25 ఇళ్లు ఉన్న కాలనీకి ఇప్పుడు ఐదు పేర్లు. ఈ ఘటన గజ్వేల్లో ఒక వింత అయిపోయింది. 'ఈ కాలనీకి వెళ్లాలంటే ఏ అడ్రస్ చెప్పాలి?' అని చర్చించుకుంటున్నారు. మీ కులాన్ని బట్టి ఏదో ఒక వైపునకు వెళ్లండి అని సమాధానం వస్తున్నట్లు స్థానికులు వ్యంగ్యంగా చెబుతున్నారు.ఈ సంఘటనను చూసిన కొందరు 'ఈ కుల పిచ్చి ఫీక్స్లో ఉంది. ఎక్కడ చూసినా, ఏ పనిలో చూసినా కులాల ప్రస్తావన వస్తోంది. ఇళ్ల పేర్లను కూడా వదలడం లేదు' అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చిన్న కాలనీలో జరిగిన ఈ సంఘటన కులాల మధ్య ఉన్న విభేదాలను, కులగజ్జి ఎంత లోతుగా పాతుకుపోయిందో మరోసారి నిరూపించింది
==============================

## 420 కోట్లు తాగేశారు

హైదరాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి) :
తెలంగాణలో బతుకమ్మ, దసరా పెద్ద పండుగలు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ ఆడిన తర్వాత ఒకరోజు గ్యాప్ తో దసరా వస్తుంది. కొన్ని సందర్భాలలో రెండు రోజుల గ్యాప్ వస్తుంది. అరుదైన సందర్భాలలో సద్దుల బతుకమ్మ తర్వాత మరుసటి రోజు దసరా నిర్వహిస్తుంటారు. దసరా అనేది తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ. ఈ పండుగకు అందరి ఇళ్లల్లో సందడి వాతావరణం ఉంటుంది. పిల్లాపాపలతో కళకళలాడుతూ ఉంటుంది.దసరా రోజు విందు వినోదాలు విపరీతంగా జరుగుతూ ఉంటాయి. ప్రతి ఇంట్లోనూ మాంసాహారం ఉంటుంది.



మాంసాహారం తో పాటు మద్యం.. ఇతర శీతల పానీయాలను కూడా తీసుకుంటారు.. సాధారణంగా తెలంగాణ పల్లెల్లో దసరా నాడు మద్యం విక్రయాలు అధికంగా ఉంటాయి. అయితే ఈసారి మద్యం అమ్మకాలు భారీగా జరిగినట్టు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. దసరా అక్టోబర్ 2 న రావడంతో.. ఆరోజు మద్యం దుకాణాలను మూసివేశారు. దీంతో అక్టోబర్ 1న భారీగానే మద్యం విక్రయాలు జరిగాయి. సెప్టెంబర్ 30న కూడా భారీగానే అమ్మకాలు చోటుచేసుకున్నాయి. సెప్టెంబర్ 30న దాదాపు 333 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. అక్టోబర్ 1న 86 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. మొత్తంగా 419 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయని అధికారులు అంటున్నారు.ఈసారి స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ విడుదల కావడం.. చాలామంది ఆశావాహులు పోటీలో ఉండడంతో దసరా నాడు విందులు వినోదాలు అధికంగా జరిగాయని తెలుస్తోంది. అందువల్లే మద్యం విక్రయాలు గతంతో పోల్చి చూస్తే ఎక్కువగా జరిగాయని అధికారులు అంటున్నారు. బీర్ల విక్రయాలు అధికంగా ఉండగా.. తర్వాతి స్థానంలో విస్కీ.. తర్వాత బ్రాందీ.. ఇక మిగతా స్థానాలలో ఇతర మద్యం రకాలు ఉన్నాయి.మద్యంతోపాటు మాంసం విక్రయాలు రికార్డు స్థాయిలో జరిగాయి. గాంధీ జయంతి అయినప్పటికీ చాలామంది మాంసాన్ని వినియోగించారు. గ్రామీణ ప్రాంతాలలో గొర్రెపోతులను, మేకపోతులను వధించారు. తెలంగాణలో పెద్ద పండుగ కావడంతో పోలీసులు కూడా చూసి చూడనట్టు వ్యవహరించారు. నగరాలు, పట్టణ ప్రాంతాలలో మాత్రమే పోలీసులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాలలో మాత్రం మాంసం విక్రయాలు యధావిధి గానే సాగడం విశేషం.

## హైదరాబాద్కు చేరుకున్న రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్

హైదరాబాద్అక్టోబర్ 05 (భారత శక్తి) :
హైదరాబాద్లో జరుగుతున్న జీటో కనెక్ట్ కార్యక్రమం సందర్భంగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ శుక్రవారం బేగంపేట ఎయిర్పోర్టుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రానీచందర్ రావు గారు ఆయనకు ఎయిర్పోర్టులో స్వాగతం పలికారు.
రాజ్నాథ్ సింగ్ హైటెక్స్లో జరిగే జీటో కనెక్ట్ ప్రారంభ సభలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు.
====================

భారత శక్తి
సోమవారం 06 అక్టోబర్ 2025

# కలెక్టరేట్ భవనం పై నుండి పడి వ్యక్తి మృతి



ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 05 (భారత శక్తి):ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కలెక్టరేట్ సముదాయ భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి చెందాడు.జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం లో కూలిపని చేస్తున్న ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన సిరిపెల్లి రాజయ్య (50)కలెక్టరేట్ నూతన భవనం పై ఆదివారం ఇనుప పైపులు మోస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతనిని జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం తెలిసిన మృతుని కుటుంబ సభ్యులు బంధువుల తీవ్ర రోదనలకు గురయ్యారు. మృతికి ముగ్గురు కుమారులు భార్య ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేసి విచారణ నిర్వహిస్తున్నారు.

# వధూ వరుల పరిచయ వేదికను విజయవంతం చెయ్యాలి: మోచి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ్లెపు ముత్యం



వేములవాడ,అక్టోబర్ 05 (భారత శక్తి) : ఆర్మూర్ పట్టణంలో ఈనెల 12న ఆదివారం రోజున జరగబోయే వధూవరుల పరిచయ వేదికను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర మోచి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ్లెపు ముత్యం పిలుపునిచ్చారు.ఆదివారం వేములవాడ మోచి సంఘం భవనంలో వధూ-వరుల పరిచయ వేదిక కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ముత్యం మాట్లాడుతూ వధూవరుల పరిచయ వేదిక మన కుల ఐక్యతకు ప్రతీక, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో పాల్గొని, యువతీ యువకుల భవిష్యత్తు నిర్మాణానికి తోడ్పడాలి అన్నారు. మోచి సంక్షేమమే ధ్యేయంగా ప్రతి ఒక్క మోచీలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వధువులు తక్కువగా ఉన్న ఇలాంటి సమయంలో ఈ పరిచయ వేదిక ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్య అభ్యాసం,సామాజిక పురోగతితోనే కుల అభివృద్ధి సాధ్యమని ముత్యం పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆర్థికంగా,విద్యా పరంగా ముందుకుసాగి, ప్రభుత్వ రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. విద్యతోనే ప్రతి సమస్యను పరిష్కరించుకోవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కల్పించే రిజర్వేషన్లు ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మోచి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్షపతి, బాలయ్య, చిన్న బాలయ్య, గోపి,నాయకులు ముఖేష్,రాజేశం, శ్రీనివాస్, మహేష్, శ్యామ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి: రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది



వేములవాడ అక్టోబర్ 05 (భారత శక్తి) : కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, స్థానిక ఎన్నికల్లో గెలుపుకోసం సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలో ఎస్అర్అర్ గ్రాండ్ లో వేములవాడ అర్బన్, రూరల్ మండలాల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పలు సూచనలను దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు ఎన్నికల్లో పెద్ద పీట వేసేలా బీసీ రిజర్వేషన్లు కల్పించారని,తద్వారా అనేక మంది బలహీన వర్గాలకు చెందిన వారికి అవకాశాలు వస్తున్నాయని తెలిపారు.రాష్ట్రంలో గత 30 సంవత్సరాలుగా ఎస్సి ఎస్టీలు ఎదురు చూసిన వర్గీకరణ అమలు చేసారని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చెప్తూ ముందుకు పోవలన్నారు.కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం చేస్తానని తెలిపారు.అందరికి తప్పకుండా అవకాశాలు వస్తాయని రానున్న ఇంకో 10 సంవత్సరాల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని తెలిపారు.కార్యకర్తలు, నాయకులు చెప్పే సూచనలు సలహాలు స్వీకరిస్తూ ముందుకు పోతామన్నారు.ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు.ఈ ఎన్నికల్లో అవకాశం రానివారు ప్రస్తుతం అవకాశం వచ్చినా అభ్యర్థుల గెలుపునకు దోహదం చేయాలన్నారు.ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం, వారు దిగజారి మాట్లాడే మాటలు పట్టించుకోకుండా ముందుకు పోవలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేద ప్రజలకు అందేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రజలకు చేరువలో ఉండాలన్నారు.పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తాం: బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి



ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 05 (భారత శక్తి) : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంఛార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయిమండలంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బడే నాగజ్యోతి హాజరై స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.తదనంతరం బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాకీ కార్డు ఉద్యమం ప్రారంభించిందని ఆమె తెలిపారు.ఆరు గ్యారంటీలతో 420 హామీలతో ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. ఇంటింటికి బాకీ కార్డులను పంపిణీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఓటు కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ఆమె కోరారు.గత 10 సంవత్సరాల కెసిఆర్ పాలన ఎరువుల కొరత రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో యూరియా కోసం రైతులు చెప్పులు, పట్టా పాస్ బుక్కులతో క్యూలైన్లు ఉంటున్నారని ఆమె తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఆమె ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి వైస్ ఎంపీపీ పాయం నర్సింగరావు మాజీ మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రేగా నర్సయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు,మాజీ ఎంపీటీసీ ముంద్రాతి రాజమౌళి దానక నర్సింగరావు,మాజీ సర్పంచులు ఊకే మోహన్ రావు గౌరవబోయిన నాగేశ్వరరావు చిడం బాబురావు మాజీ ఉప సర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్ గౌరవబోయిన సీనియర్ నాయకులు కొండూరు నరేష్ అశోక్ చల్ల రజనీకర్ రెడ్డి మేడిశెట్టి మల్లయ్య రాజబాబు రామారావు యాప వెంకన్న గౌరబోయిన మోహన్ రావు గండు బిక్షపతి గ్రామ కమిటీ అధ్యక్షులు యాలం విక్రమ్ రంగు సత్యనారాయణ కోర్నబెల్లి శేషగిరిరావు,గజ్జెల సమ్మయ్య, రతన్,మహిళా నాయకురాలు నాగమ్మ సోషల్ మీడియా ఇంచార్జ్ బందెల తిరుపతి యూత్ నాయకులు కోటా సురేష్ తడక సాయి,రోహిత్ %శ్రీజూ% వెంకటేష్, శంకర్ కల్తీ వినోద్, అనిల్ నాయకులు సాయిరి లక్ష్మీనర్సు, పల్నాటి కృష్ణ,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పల అన్నదాన మండపానికి భూమి పూజ





ఖమ్మం బ్యూరో, భారత శక్తి, అక్టోబర్ 5: శ్రీ దివ్య మణికంఠ అన్నదాన సేవ సమితి ట్రస్టు (రి. నెం .20/2019) వారి ఆధ్వర్యంలో 2025 సంవత్స రం లో జరుగు అయ్యప్ప అన్నదాన కార్యక్రమ మండపానికి భూమి పూజ పూజ్య గురువులు శ్రీ శ్రీ శ్రీ పాకతిల్ల నారాయణన్ నంబూద్రి గురు స్వామి చే పూజ ఖమ్మంలో ఆదివారం నిర్వహించటం జరిగింది. ఈ సంవత్సరం అయ్యప్ప స్వాములకు మండల కాలం(41 రోజులు) దీక్ష పరులైన స్వాములకు ఈ నెల 22 వ తేదీ నుంచి డిసెంబర్ 2 వ తారీకు వరకు నిర్వహించటం జరుగుతుంది అని ట్రస్టు చైర్మన్ చిర్ర రవి ( గురు స్వామి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మందడపు మనోహర్, అయ్యప్ప దేవస్థానం చైర్మన్ చిల్లంచర్ల రాధాకృష్ణ, ట్రస్టు సబ్యులు పాల్గొన్నారు

# తెల్లాకుల వెంకట నరసమ్మకు నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా

ఖమ్మం బ్యూరో, భారత శక్తి, అక్టోబర్ 5: మండల పరిధిలోని బోనకల్ లో సిపిఎం మధిర డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు మాతృమూర్తి వెంకట నరసమ్మ ఇటీవల మరణించగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆదివారం బోనకల్లోని వారి ఇంటికి వెళ్లి వెంకట నరసమ్మకు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నున్న నాగేశ్వరరావు వెంట పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ఉన్నారు.



# యువతకు రాజకీయాలలో ప్రాధాన్యం ఇవ్వాలి.

భారత దేశ జనాభాలో15బి 29 యేళ్ల.యువత 27.5శాతం వున్నారు యువత జాతి ప్రగతికి సంధాన కర్తలు' అభివృధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతోంది .మన దేశంలో యువత శాతం పెరుగుతుంది .మన దేశ%శీ% 2020 నాటికి ప్రపంచములో అత్యంత 'యువ దేశంగా" నిలిచింది. దేశ జనాభాలో 40 శాతం ఉన్న యువత అత్యంత మానవ వనరు అని చెప్పవచ్చు జాతి భవిష్యత్తు వారే కనుక యువత నిర్వహించాల్సిన పాత్ర మహత్తరమైంది.వారి సృజనాత్మకత ఉత్సాహం' శక్తి కలిసి దేశంలో అద్భుతఫలితాలివ్వగలవు. దేశాన్ని అభివృధి పథంలో నడిపేందుకు దోహదపడేభలమైన మానవ వనరులు యువత దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిపే సత్తా వున్న యువతకు దేశ రాష్ట్ర స్థాయి రాజకీయాలలో వివిధ రాజకీయ పార్టీలు యువకులకు విద్యావంతులకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వివిధ రాజకీయ పార్టీలు అనుబంధ సంఘాలలో విద్యార్థి సంఘాలు. యువజన సంఘాలు. మరికొన్ని సంఘాలలో యువకులు విద్యావంతులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రతి రాజకీయ పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమం. ప్రతి ఎలక్షన్. ఎన్నికల సభలు ధర్నాలు పాధయాత్రల్లోసమావేశాలలో యువకులు విద్యావంతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు జయప్రదం చేయడంలో ముదుండి ప్రధానమైన పాత్ర పోషించడం జరుగుతుంది. జాతీయ రాజకీయ పార్టీలు 'ప్రాంతీయ రాజకీయ పార్టీలు 'ఉప ప్రాంతీయ పార్టీలు యువతను విద్యావంతులను ఓటు బ్యాంకుగా ఓట్లను సమీకరించే కార్యకర్తలుగా ఉపయోగించుకోవడం రాజకీయ పార్టీల సాంప్రదాయమైంది. విద్యా వంతులైన యువతకు చట్టసభలలో ఎన్నిక కావడానికి విద్యార్థి సంఘం తరపున. యువజన సంఘం తరపున. కుల సంఘాల తరపున. వారి వారి జనాభా మరియు ఓటర్ల సంఖ్య ప్రాతిపదికన రిజర్వేషన్ పద్ధతి ప్రకారంగా. వారు పార్టీలలో అనుబంధ సంఘాలలో పనిచేస్తున్న సీనియారిటీ ఆదరంగా గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యుని నుండి 'మండల జిల్లా 'పరిషత్ మున్సిపాలిటీ మిన్సిపల్ కార్పొరేషన్లు 'ఎమ్మెల్యే 'ఎంపీ ఎమ్మెల్యే' పదవులకు జరిగే చట్ట సభ ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా విద్యా వంతులైన యువతకు అవకాశం కలిపించాలి.

యువతకు 50 శాతం టికెట్స్ ఇవ్వాలి

యువతకు విద్యావంతులకు తప్పనిసరిగా 50% సీట్లు కేటాయించవలసిన అవసరం ఎంతైనా ఉంది. నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్లుగానే నేటి యువత విద్యావంతులే రేపటి భవిష్యత్తు దేశ ప్రగతి రథ సారధులు. భవిష్యత్తు చట్ట నిర్మాతలు కనుక దేశ భవిష్యత్తు వీరిపైనే ఉంది. జనాభాలో15 బి 29 యేళ్ల వయసున్న యువత 27.5 శాతం వుంది యువ శక్తి వనరులు ఎక్కువ వున్న దేశంగా భారత్ ప్రపంచములో గుర్తించ బడ్డది . విద్యావంతులలో గ్రాడ్యుయేషన్. పోస్ట్ గ్రాడ్యుయేషన్. డాక్టరేట్ పట్టభద్రులు కూడా వివిధ సంఘాలలో వివిధ రాజకీయ పార్టీలలో వివిధ బాధ్యతల్లో కొనసాగుతున్నారు. వార్డు సభ్యుడు మొదలుకొని పార్లమెంటు సభ్యుడు వరకు చట్టసభలకు జరిగే సార్వత్రిక మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీలు టికెట్స్ ఇవ్వాలి గతంలో యువత రాజకీయ పార్టీ లో పార్టీకి చేసిన సేవలు సీనియారిటీ నిబద్ధత ప్రజా సంభందాలు మొన్నగు అంశాలనులెక్కలోకి తీసుకోవాలి.

రిజర్వేషన్ వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని యువతకు ప్రాధాన్యం ఇవ్వాలి.

యువత రాజకీయాలు ఉపాధి కల్పన

భారత దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలల్లో నిరుద్యోగం ప్రధానమైనది. "ఓనామాల నుండి డాక్టరేట్ డిగ్రీ "వరకు ఉన్నత విద్యలను అభ్యసించిన కూడా ఉద్యోగ అవకాశాలు దక్కడం లేదు. కనుక సామాజిక అంశాలపై సంక్షేమ పథకాలపై దేశ పరిస్థితులపై సమగ్ర అవగాహన కలిగిన యువతకు విద్యావంతులకు చట్ట సభలకు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీలు టికెట్లను కేటాయిస్తే గ్రామీణ ప్రాంతాలలో యువకులకు నాయకత్వము కలుగుతుంది గ్రామీణ సమస్యల పరిష్కారానికి యువత శక్తివంతంగా పనిచేసే అవకాశం ఏర్పడుతుంది.నిరుద్యోగ యువతకు రాజకీయ రంగములో పరోక్షం గా ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి కొంతవరకు నిరుద్యోగ సమస్య తగ్గుతుంది. యువత సంఘ విచ్ఛిన్నకర కార్యకలాపాలకు దూరంగా వుండే అవకాశం కలుగుతుంది .రాజకీయ పార్టీలు విద్యావంతులైన యువత కు చట్టసభలకు ప్రజాప్రతినిధులుగా అవకాశాలు కల్పించాలి.

గుణాత్మక మార్పులు యువత భాగస్వామ్యం

ప్రతి జిల్లా కేంద్రాలలో ఎంప్లాయిమెంట్ కార్యాలయాలలో నిరుద్యోగులుగా ఉద్యోగ అవకాశాల కోసం సంవత్సరాల పాటుమ్ఐఱ ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు నైపుణ్యాభివృద్ధి రాజ్యాంగ అంశాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రగతి పథకాల అమలులోశిక్షణ ఇవ్వాలి శిక్షణ పొందిన యువత ప్రజలను వివిధ పథకాలలో భాగస్వాములను చేస్తూ దేశములో గుణాత్మక పరిమానాత్మక మారుపల సాధనలో యువశక్తిని సంపూర్ణంగా ఉపయోగించాలి.

సామాన్యుని ముంగిట్లో ప్రగతి ఫలాలు యువత

ప్రజాస్వామ్యం ప్రగతి ఫలాలు సామాన్యుని ముగిట్లోకి చేర్చడానికి యువత కృషి చెయ్యాలి. యువతకు వివిధ రాజకీయ పార్టీలు ప్రజల సేవ చేయడానికి అవకాశం కల్పించాలి. వారికి అవకాశాలు దక్కకపోవడంతో ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో రాజకీయ పార్టీలు వివిధ అనుబంధ సంఘాలలో సేవలు మాత్రమే ఉపయోగించుకొని వారికి తగిన అవకాశాలు ఇవ్వకపోవడంతో నిరుద్యోగులుగా. పని లేకపోవడం వల్ల సోమరులుగా తయారై మత్తుకు మాదక ద్రవ్యాల వినియోగం' దొంగతనాలకు డ్రగ్స్ కు అలవాటు పడి నేరాలకు పాలుపడుతున్నారు. వివిధ వ్యసనాలకు అలవాటు పడి నిరాశ నిస్పృహలకులోనై డిప్రెషన్ తో ఆత్మహత్యలకు పాల్పడి వారి కుటుంబ సభ్యులకు గర్భ శోకం కలిగిస్తున్నారని అనేక సామాజిక ఆర్థిక సర్వేల్లో వ్యక్తమైంది. యువత కుటుంబ సభ్యులపై వృద్ధులైన తల్లిదండ్రులపై బ్రతుకు భారంగా రోజులు సాగదీస్తున్నారు.

దేశ స్వాతంత్ర్యానికి పూర్వం:స్వాతంత్ర్య అనతరం తెలంగాణ ఉద్యమం వరకు దేశములో జరిగిన సాంఘిక రాజకీయ పౌర ఉద్యమాల వ్యూహాల్లో కార్యకలాపాల్లో యువత కేంద్ర బిందువుగా వుండడం గమనార్హం రాజకీయ పార్టీలుయువతను పార్టీజెండాలు పట్టి జై కొట్టడానికి గొంతులు చించుకొని నినాదాలు బిగ్గరగా ఇవ్వడానికి మాత్రమే వీరిని ఉపయోగించుకుంటే సరిపోదు.

రాజకీయ పార్టీలకు కనువిప్పు

మైకెల్ గ్రీస్ రాసిన " సామాజిక రాజకీయ మార్పులో క్రియాశీలక ప్రతినిధులుగా యువత" అనే పుస్తకములో యువతలో సానుకూల దృక్పథం కలిగించి అభివృద్ధికి అనువుగా మలుచుకోవడం అనేది ఎప్పటికప్పుడు విస్తృత స్థాయిలోని బలీయమైన ఉద్యమము చేపట్టాల్సి ఉంటుందనీ పేర్కోవడం రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి.ప్రస్తుతం రాష్ట్రంలోనూ. దేశంలోనూ వివిధ రాజకీయ పార్టీలలో వివిధ విభాగాల్లో ప్రతినిధులుగా వివిధ హెూదాలలో పనిచేస్తున్నయువత సేవలను గుర్తించాలి. పెరిగిన జనాభా వల్లనిరుద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోయినా కనీసం ప్రజా ప్రతినిధులుగా ప్రజాసేవ చేయడానికి అవకాశం కల్పించాలని వివిధ రాజకీయ పార్టీలకు యువత విద్యావంతుల అభిప్రాయ పడుతున్నారు.

స్థానిక సంస్థల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులు

కొన్ని సందర్భాలలో ప్రజాప్రతినిధులుగా గ్రామాలలో మహిళ ప్రజా ప్రతినిధులు. స్థానిక సంస్థలలో గెలిచి ప్రభుత్వ పనితీరు సంక్షేమ పథకాల పై అవగాహన లేక సభలు సమావేశాలలో ఉత్సాహ విగ్రహంగా ఉండి ప్రజలకు ప్రభుత్వానికి ఆశించిన మేరకుఏమాత్రం ప్రజాప్రతినిధిగా పూర్తిస్థాయిలో సేవా అందించలేకపోతున్నారు.

చట్టసభలు కనీస విద్యార్హత

గ్రామ పంచాయితీ వార్డ్ మెంభేర్ నుండి అసెంబ్లీ పార్లమెంటు కుపోటి చేసే అభ్యర్థులకు కనీస విద్యార్హత లు నిబంధన అమలు చెయ్యాలి

విద్యావంతలైన యువతకు స్థానిక సంస్థల నుండి చట్ట సభలకు ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం కల్పించి సామాజిక ఆర్థిక.వికాసంలో విజ్ఞాన వ%శీ%తులను బాగస్వాములను చెయ్యాలి . "నేటి యువత రేపటి నాయకులు" అనే నినాదాన్ని మానుకొని "నేటి యువత నేటి నాయకులే "అన్న స్పృహ రాజకీయ పార్టీలకు కలుగాలి చట్ట సభలకు యువతను ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం కల్పించి రాజకీయ పార్టీలు యువత రాజకీయాల్లో రాణించి ప్రజాసేవ చేయడానికి రాచబాట వెయ్యాలి. అభివృధి కర ఆదర్శ వంతమైన భారత్ నిర్మాణములో అన్ని రంగాలలోస దూసుకుపోతున్న యువతకు రాజకీయ రంగములో ప్రవేశం కల్పించాలి .చట్ట సభల్లో అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కలిపించాలి. ప్రజాస్వామ్య పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి . దేశంలోగుణాత్మక మార్పుల ఆవిష్కరణలో యువ శక్తి సామర్థ్యాలతో ముందుకు సాగాలి ఎవరికి తలవంచనీ రీతిలో సంపూర్ణమైన ఆత్మవిశ్వాసంతో రాజకీయాలలో యువత ముందుకు సాగాలి.

మెరుగైన రాజకీయాలు యువత యువత మెరుగైన సుస్థిర రాజకీయాలతో నేరమయ రాజకీయాలను అడ్డుకొని సుస్తిరాభివృధి కొరకు యువ శక్తి కృషి చెయ్యాలి.

"లే మేలుకో రాజకీయాలలో ముందు కు సాగిపో "లక్ష్యాన్ని సాధించే వరకు ఆగకు అన్న ,"స్వామీ వివేకానంద బోధనల స్ఫూర్తి తో 'నిరంతరం ముందుకు సాగాలి.యువ శక్తిని అభివృధి వనరుగా తీర్చిదిద్దాలి. ప్రగతి శీల రాజకీయాలతో "స్వయంసమృద్ధ" "స్వావలంబన "స్వదేశీ "ఆత్మనిర్బర భారత్ "ఆవిష్కరణకు ఉద్యమిద్దాం.



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
హైదరాబాద్ 9440245771

# గొట్టిముక్కల గ్రామ పంచాయతీలో ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 05: జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ దోమకొండ మండలములోని గొట్టిముక్కల గ్రామ పంచాయతీలో ఎం పి టి సి/జడ్ పి టి సి, సర్పంచ్ ఎన్నికల కోసం ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సౌకర్యార్థం మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యములతో పాటు పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులను దృష్టిలో పెట్టుకుని ర్యాంపును ఏర్పాటు చేయలని ఎం పి డి ఒ ని అదేశించారు. ఆర్ అండ్ బి వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను సత్వరమే బాగు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కి పోన్ చేసి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, డిసిఎస్ఓ వెంకటేశ్వర్ రావు, స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిముక్కుల గ్రామంలో ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 05: జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ దోమకొండ మండలంలోని గొట్టి ముక్కుల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వానాకాలం సీజన్ లో పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయడానికి జిల్లా వ్యాప్తంగా 427 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, వాటిలో 194 డిఆర్డిఎ ఐకెపి ద్వారా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వానాకాలం పంట చేతికి వచ్చినందున వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి అన్ని దాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిని కవర్స్, వేయింగ్ మిషన్స్, తేమ కొలిచే మిషన్స్, గన్ని బ్యాగులు సమకూర్చామని అన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని రైతులు నుండి కొనుగోలు చేసి త్వరగా పేమెంట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, డిసిఎస్ఓ వెంకటేశ్వర్రావు, డిఎం సివిల్ సప్లై శ్రీకాంత్, స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం.. ఆటో, టాక్సీ వృత్తికి

# గౌరవప్రదమైన స్థానం కల్పించింది: జిల్లా ఇంచార్జి మంత్రి సవిత

### జిల్లాలో 11,456 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 17.18 కోట్ల విడుదల

పులివెందుల, అక్టోబర్ 5(భారత శక్తి) : రాష్ట్ర ప్రభుత్వం ఆటో, టాక్సీ డ్రైవర్లకు ఆర్థిక భరోసాను అందిస్తూ.. సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించడం అభినందనీయం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి సవిత అన్నారు.

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి విసి ద్వారా.. “ఆటో డ్రైవర్ సేవలో..!” లబ్ది మొత్తాన్ని.. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంప్యూటర్ బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కడప జిల్లాలో పులివెందుల మినీ సెక్రెటేరియట్ ప్రాంగణం నుండి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ లు ముఖ్య అతిథులుగా హాజరు కాగా.. ఎపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ శశిభూషన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడీ, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, హెచ్ఎల్సీ డైరెక్టర్ జోగిరెడ్డి, జెడ్పిటిసీ మారెడ్డి లత హాజరై.. లైవ్ టెలికాస్ట్ ద్వారా.. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు.

సీఎం వీడియో కాన్ఫిరెన్సు అనంతరం “ఆటో డ్రైవర్ సేవలో..!” ద్వారా జిల్లాలో లబ్ది పొందిన 11,456 మంది ఆటో, టాక్సీ ఓనర్లకు మంజూరయిన రూ.17,18,40,000ల మెగా చెక్కును గౌరవ అతిథులతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి లబ్దిదారులకు అందజేశారు.

వైఎస్ఆర్ కడప జిల్లా లోని కడప నియోజకవర్గంలో 2835 మంది, కమలాపురం నియోజకవర్గంలో 1908 మంది, పులివెందుల నియోజకవర్గంలో 1296 మంది, బద్వేల్ నియోజకవర్గంలో 1268 మంది, మైదుకూరు నియోజకవర్గంలో 1254 మంది, జమ్మలమడుగు నియోజకవర్గంలో 1333 మంది, ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 1562 మందికి కలిపి మొత్తం జిల్లాలో 11,456 మంది లబ్ధిదారులకు గాను మొత్తం రూ.17,18,40,000/- లను రాష్ట్ర ముఖ్యమంత్రి డిబిటి సిస్టమ్ ద్వారా లబ్ధిదారుల ఖాతాలో నేరుగా జమ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా... జిల్లా ఇంచార్జి మంత్రి సవిత మాట్లాడుతూ.. దైనందిన రోజువారీ జీవితంలో సరైన ఆదాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన “ఆటో



డ్రైవర్ సేవలో..!” పథకం ద్వారా ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 వేలు ఆర్థిక సాయాన్ని అందించడం అభినందనీయం అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఒకటిన్నర సంవత్సర పాలనలో.. చెప్పినవి, చెప్పనివీ 100% హామీలను నెరవేర్చారన్నారు. అంతే కాకుండా.. ఇవ్వని హామీలను కుడా అడగకుండానే.. అందిస్తున్న ఘనత దక్కుతుందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా సొంత వాహనం (ఆటోరిక్ష, టాక్సీ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్) కలిగిన మొత్తం 2,90,669 మంది డ్రైవర్లకు నేరుగా రూ.15 వేల చొప్పున మొత్తం రూ.436 కోట్లను ఆన్‌లైన్ ద్వారా వారివారి ఖాతాల్లో ముఖ్యమంత్రి జమచేయడం జరిగిందన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా, పార్టీలకు అతీతంగా పాలన సాగిస్తున్నామని గర్వంగా చెబుతున్నామనరు. జిఎస్టీ రీ ఫార్మ్స్ ద్వారా.. ప్రతి ఒక్కరి జీవన శైలి ఆర్థికంగా అత్యంత సులభతరంగా సజావుగా సాగుతోందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో ఎవరికీ సాటిరాని ప్రభుత్వం మన ఎన్డీయే ప్రభుత్వం అన్నారు. మెగా డిఎస్సి ద్వారా వేలాది ఉపాధ్యాయ పోస్టులను కల్పించడమే కాకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. దీపం-1, దీపం-2 పథకాలను, అన్నా క్యాంటీన్ల ద్వారా రూ.5 లకే రుచికరమైన భోజనాన్ని అందివ్వడం జరుగుతోందన్నారు. అన్నదాత సుఖీభవ, పెంచిన పెన్షన్, ఇంట్లో ఎంతమంది విద్యార్థులంటే.. అందరికీ “తల్లికి వందనం” పథకాన్ని అమలుచేస్తున్నాం. త్వరలో యూనివర్సల్ హెల్త్ పాలసీని అమలు చేస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా ప్రజా రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషించాలని.. డ్రైవర్లకు మంత్రి సూచించారు.

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఆటో, క్యాబ్, ట్యాక్సీలు నడుపుకుని జీవించే పేద డ్రైవర్లకు ‘ఆటో డ్రైవర్ సేవలో..!” పథకం ద్వారా ఆర్థిక భద్రత కల్పించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. వాహనాల ఫిట్‌నెస్, బీమా, మరమ్మతులు, ఇతర అవసరాల కోసం ప్రతి ఏటా లబ్దిదారులకు రూ.15 వేలు ఆర్థిక సాయం అందుతోందన్నారు. జిల్లాలో ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్న డ్రైవర్లందరికీ శుభాభివందనాలు తెలుపుకుంటున్నామన్నారు.

‘ఈ పథకానికి సంబంధించి అర్హులై ఉండి ఇంకనూ దరఖాస్తు చేసుకోని వాళ్లు ఉంటే.. వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు.

పులివెందుల నియోజకవర్గ ఇంచార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టో ప్రకారం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఇచ్చిన హామీలే కాకుండా ప్రజల అవసరాలను గుర్తించి అర్హులైన ఆటో డ్రైవర్లందరికి ఏడాదికి ఒకసారి రూ. 15 వేలు ఆర్థిక సాయాన్ని అందించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలులోకి తెచ్చిన సందర్భంలో.. ఆటో డ్రైవర్లకు ఊరటనిచ్చే “ఆటో డ్రైవర్ల సేవలో..!” పథకాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకురావడం అభినందనీయం అన్నారు. అడగకుండానే ప్రజల అవసరాలను గుర్తించి, వారికి ఆర్థిక సాయం అందిస్తున్న కూటమి ప్రభుత్వం దేశానికే స్ఫూర్తిదాయకం అన్నారు.


వాహనాలతో ర్యాలీ..

అంతకుముందు.. ఆటో, మ్యాక్సీ, క్యాబ్ డ్రైవర్ల పాటు.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి సవిత స్వయంగా ఆటోను నడుపుతూ.. ర్యాలీని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జెడ్పిటిసీ లతో కలిసి పులివెందుల పూలంగళ్ల సర్కిల్ నుండి.. మినీ సెక్రెటేరియేట్ వరకు వాహనాలతో ర్యాలీ వెంట కాలి నడకన ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో చిన్నయ్య, పులివెందుల స్పెషల్ ఆఫీసర్, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, పులివెందుల మున్సిపల్ కమిషనర్ ఆర్టీవో మనీషా, ఎం.వి.ఐ.లు, సంబందిత అధికారులు, పులివెందుల నియోజకవర్గ టాక్సీ, ఆటో డ్రైవర్లు, ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహా పాదయాత్ర

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 5 :30 మంది అయ్యప్ప స్వాములతో సంగారెడ్డి సంగారెడ్డి పాత బస్టాండ్‌లోని నవరత్న ఆలయం నుండి శబరిమల శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి మూడవసారి మహా పాదయాత్ర ప్రారంభమవుతోంది.. ఈ యాత్ర సుమారు 1600 కిలోమీటర్లు శంకర్పల్లి మీదుగా తిరుపతి చేరుకొని వెంకటేశ్వరుని దర్శనం చేసుకుని అక్కడినుండి కాణిపాకం సిద్ధి వినాయకుని దర్శనం చేసుకుని అక్కడనుండి అరుణాచలం గిరి ప్రదర్శన చేసుకుని శబరిమల కొండకు పయనమవుతారు. సుమారు 30 మంది అయ్యప్ప స్వాములు ఈ పాదయాత్రలో పాల్గొంటున్నారు. యాత్ర ప్రారంభానికి ముందు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి, అయ్యప్ప స్వామి ఆశీర్వాదం కోరుకోనున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుందని నిర్వాహకులు గురుస్వామి సాహితీ రాము తెలిపారు. ఈ సందర్భంగా భక్తులందరూ హాజరై, స్వామి ఆశీస్సులు పొందాలని ఆయన ఆహ్వానించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.



# ప్రభుత్వ నిర్లక్ష్యంలో బాలల హక్కుల రక్షణ (భద్రత కరువైన బాల్యం)

## నేటి బాలలే రేపటి పౌరులు

బాలలు మన జాతీయ సంపద.భవిష్యత్తు మానవవనరులు.బాలలు భవిష్యత్తు ఆర్థికవ్యవస్థలో జాతీయ ఉత్పతిని పెంచడానికి దోహదపడే ఉత్పాదక శక్తి. జాతీయాదాయ అభివృద్ధిలో బహుముఖపాత్ర పోషించే బాలలు భవిష్యత్ దేదాభివృద్ధికి దశ దిశను నిర్ణయించే శక్తి అనడ%శీ%లో అతిశయోక్తి లేదు.ఆడుతూ పాడుతూ హాయిగా జీవితం గడిపే బాల్యదశ పలు సమస్యలకు నిలయమైంది. బాలల హక్కులు స్వేచ్ఛను హరించే బాల కార్మిక వ్యవస్థ దురాచారాన్ని రుపుమాపడానికి 2002 నుండి ఐ'రా'స ' యూనిసెఫ్ ' ఐ'ఎల్'ఓ సంయుక్తంగా 12 జూన్ ప్రపంచ బా కార్మిక వ్యవస్థ వ్యతిరేకదినోత్సవాన్ని పాటిస్తారు. ఐ'రా'స రూపొందించినసుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో బాగంగా2025 నాటికి బాల కార్మిక వ్యవస్థను అంతం చెయ్యాలని లక్ష్యంగా నిర్ణయించారు.2023 నినాద%శీ% ప్రపంచ బాల కార్మిక వ్యతరేక దినం నినాదం “ వీక్ ఆఫ్ ఆక్షన్ అగనేస్ట్ చైల్డ్ లేబర్” బాల కార్మిక వ్యవస్థను అంతం చెయ్యాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది.

ప్రపంచీకరణ బిబాల కార్మిక వ్యవస్థ

ప్రపంచీకరణ' కార్పోటీకరణ ' ప్రైవేటీకరణ 'సాంకేతిక ప్రగతి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో చోటు చేసుకున్న పరిణామాలుప్రభుత్వరంగంలో మార్పులు ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు ఉపసంహరణ బాలకార్మిక సమస్య ఉధ్రుతికి ఆజ్యం పోశాయి.

బాలకార్మిక వ్యవస్థబి విశ్వవ్యాప్తం

బాలకార్మిక వ్యవస్థ విశ్వ వ్యాప్తమైంది. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సామాజిక' ఆర్థిక సమస్యల్లో బాల కార్మిక వ్యవస్థ ప్రధానమైంది . శాస్త్ర సాంకేతిక రంగాల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్న21వ శతాబ్దంలో కూడా ఈ సమస్య ఇంకా పరిష్కారానికి నోచుకోలేదు.

అమలుకు నోచుకోని చట్టాలు

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకై చట్టాలున్నప్పటికీ అమలుకు నోచు కోకపోవడం వల్ల బాల కార్మికుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది . బాలల హక్కులను కాల రాస్తున్న ప్రభుత్వాలకు ఐక్యరాజ్యసమితి హెచ్చరికలు ఆదేశాలు జారీచేస్తూ బాలకార్మిక వ్యవస్థనిర్మూలన కొరకు “యునెస్కో”అంతర్జాతీయ సమాజం కృషి చేసినప్పటికి పూర్తి స్థాయిలో ఆశించిన ఫలితాలు రావడంలేదు.

బాల కార్మికుల నిర్వచనం

5 యేళ్ల నుండి15ఏళ్ళలోపు పిల్లలను బాలకార్మికులుగా పరిగణిస్తారు.కొన్ని దేశాల్లో17నుండి18ఏళ్ల లోపు పిల్లలను బాల కార్మికులుగా భావిస్తారు . ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 21కోట్ల మంది బాల కార్మికులు ఉన్నారని ఐక్య రాజ్య సమితి అంచనా వేసింది . పిల్లలు ఎవరైనా బాల కార్మికులుగా ఉన్నారంటే వారిజీవన భద్రతకు ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లు భావించాలి.

బాలకార్మికులుబి అసంఘటిత రంగం

బాల కార్మికులు పరిశ్రమలు “ తయారీ 'మైనింగ్ ' బాణాసంచా తయారీ ఫ్యాక్టరీలలో 'హోటళ్ళలో నిర్మాణరంగం'సేవారంగాలలో' బిక్షాటనలో ప్రైవేట్ అసంఘటిత రంగంలో బాల కార్మికులుఎక్కవ సంఖ్యలో అల్ప వేతనాలనకు పని చేస్తున్నారు.

బాలకార్మికులుబి శ్రమ దోపిడి

ప్రైవేట్ యాజమాన్యాల బాలకార్మికుల శ్రమ దోపిడి చేస్తున్నాయి.శ్రామిక దోపిడీకి తమ అమూల్యమైన బాల్యం బలౌతుంది.

బాల కార్మిక వ్యవస్థకు కారణాలు

బాలకార్మిక వ్యవస్థకు కారణాలు

ఆర్థికవ్యవస్థలో పేరుకు పోయిన పేదరికం' నిరుద్యోగం' నిరక్షరాస్యత చట్టాల పైపరిజ్ఞానం లేకపోవడంవల్ల బాలకార్మికులు పెరిగిపోతున్నారు.

కనీసావసరాలు లేక దారిద్ర్యరేఖ కింద జీవిస్తున్న పేదలు 'బడుగు' బలహీన వర్గాల ప్రజలకు అల్ప ఆదాయాలు 'అల్పకొనుగోలు శక్తి వల్ల అనేక కుటుంబాలు తమ పిల్లలను బడిలో కాకుండా పనుల్లో చేర్చుతున్నారని పలు అధ్యయనాలు తెలుపు తున్నాయి.

ప్రపంచంబి కఠిన పేదరికం

ప్రపంచంలో పావు శాతం జనాభా కఠిన దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. ఆఫ్రికా ” 'లాటిన్ 'అమెరికా లో పేదరికం కారణంగా పిల్లలు కార్మికులుగా మారాల్సిన దుస్థితి నెలకొన్నది. కొన్ని దేశాలలో పిల్లలు విద్య అభ్యసించేందుకు సౌకర్యాలులేవు .

ఉచిత విద్యబి మిధ్యే అయ్యింది

రాజ్యాంగంలో పేర్కొన్న “ఉచితవిద్య”అందని ద్రాక్ష ఐయింది .ప్రభుత్వం విద్యారంగం నుండి తప్పుకొని ప్రైవేట్ 'కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రోత్సహించడం వల్లపేదవర్గాలకు”విద్యమిద్యే” గామారింది. కార్పొరేట్ విద్యా ఖరీదు కావడంవల్ల పేదవర్గాల బాలలు చదువుకు దూరమై కార్మికులుగా పనిచేస్తున్నారు.

దేశంలో నెలకొన్న సామాజిక'ఆర్థిక రాజకీయ'సామాజిక' సాంస్కృతిక పరిస్థితులు ప్రభుత్వాలు అవలంబిస్తున్న అశాస్త్రీయ సమగ్ర విద్యా పాలన విధానాలు నిర్లక్ష్యం ఉదాసీనత 'బాలల విద్యకు ఆటంకంగా పరిణమించాయి. ఇంకా కొంత మంది పిల్లలు వంశ పారంపర్యంగా వస్తున్న పనుల్లో(కులవృతుల్లో) వృత్తుల్లో పని చేస్తున్నారు.

కరోనా బిబాలకార్మికులు

కరొనాప్రభావం కరొనా ప్రభావం కారణంగా చాలా మంది బాల కార్మికులు జీతంలేని పనులు చేస్తున్నారు అని “ఐ ఎల్ ఓ” తెలిపింది.కరోనా వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగ పేదకుటుంభాల బాలల మీద ప్రభావం పడింది. కోవిడ్ 19 వల్ల ఆర్థిక వ్యవస్థ కుదేలు కావడం వల్ల బాల కార్మిక వ్యవస్థ పైగత 20 సంవత్సరాలలో సాధించిన పురోగతి వెనుకకు నెట్టి వేయబడిందని పేదరికంలోకి జారుకున్న వారి సంఖ్య 4 కోట్ల నుండి 6 కోట్లకు పెరిగింది .ఒక్క శాతం పేదరికం పెరిగితే 0.7 శాతం బాల కార్మికులు పెరుగుతారని యూనిసెఫ్ అధ్యయనంలో తేలింది “.

ప్రమాద కరమైన పనుల్లోబి బాలకార్మికులు

ఐ ఎల్ ఓ “అంచనాలప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 15.2 కోట్ల మంది బాలకార్మికులు ఉండగా అందులో 7.2 కోట్ల పిల్లలు ప్రమాదకరమైన పనుల్లోపనిచేస్తున్నారు .బాలకార్మిక వ్యవస్థపై ఉన్న నిషేధాన్ని ఎత్తి వేయాలనే వాదన బలపడుతుంది. ఫలితంగా ప్రపంచ దేశాలు బాలకార్మిక వ్యతిరేక చట్టాలను నీరుగార్చే ప్రమాదం పొంచివుందనే హెచ్చరికలుచోటుచేసుకోవడం శోచనీయం.

ఈసమయంలో మనం సరైన నిర్ణయం తీసుకోకపోతే ఓతరాన్ని కోల్పోయే ప్రమాదం వుంది. 2000 నుండి 2016 మధ్య ప్రపంచ వ్యాప్తంగా బాలకార్మికుల సంఖ్య38 శాతం తగ్గింది.

బాలకార్మికులు జీవితాలు సమస్యల వలయంగా మారాయి. అనేక ఇబ్బందులు పడుతున్నారు కనీసం ప్రాథమికవిద్య'వైద్యానికి నోచుకోవడంలేదు. పోషకాహార లోపం వల్లశారీరక ఎదుగుదల సరిగా ఉండడంలేదు.అనేక మానసిక ఆరోగ్యసమస్యలను ఎదురుకొంటున్నారు.

ఎక్కువ పని గంటలు, తక్కువవేతనాలు

ప్రైవేట్ యాజమాన్యాలు బాల కార్మికులతో ఎక్కువగా పని చేయిస్తున్నాయి . బాలకార్మికులు తక్కువ వేతనాలు ఎక్కువపని గంటలతో అనారోగ్య పరిస్థితుల్లో పనిచేస్తూ శ్రమదోపిడీకిగురవుతున్నారు. సామర్థ్యానికిమించి పనులు చేయిస్తున్నారు.

బాల కార్మికులుబి లైంగికదాడి

ప్రమాదకర పరిస్థితుల్లో సైతం పనిచేస్తూ. బాలకార్మికులు భౌతిక 'లైంగిక దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి.

భవిష్యత్తు అంధకారం

భవిష్యత్తు అంధకారం బాల కార్మికులుఅద్భుత మైన జీవితం గడిపేందుకు అవకాశాలు తక్కువ ఉన్నాయి. వీరికి సరైన విద్య 'వైద్యం అందుబాటులో లేకపోవడం వల్ల ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయి .పోటీతత్వము రాజ్యమేలుతున్న సమాజంలో బాలలు అన్నిరకాలుగా వెనకబడి పడిపోతున్నారు .తగిన విద్యార్హతలు 'నైపుణ్యాలు లేక పోవడం వల్ల పెద్దవారైనాక సరైన ఉపాధి దొరకనిస్థితి నెలకొన్నది .

వ్యభిచారం' డ్రగ్స్ మాఫీయా ఉచ్చులో బాల కార్మికులు పలువురు బాలకార్మికులు ఎక్కువ పనిగంటలు తక్కువ వేతనాలు పొందుతూ శ్రమ దోపిడీకి గురి అవుతున్నారు.అక్రమ రవాణా 'వేశ్యావృతి 'డ్రగ్ మాఫియాకు బలవుతున్నారు. నేరాలకు పాలుపడే వైఖరి(నేర ప్రవృత్తి )పెరిగి హింసాత్మక ఘటనలకు పాలుపడే ప్రమాదం వుంది. ఫలితంగా వారి బంగారు భవిష్యత్తు అంథకారంగ మారుతుందని పలుసర్వేలు వెల్లడిస్తున్నాయి .ఉపాధిఉద్యోగ మార్గాలు వెతుక్కునేందుకు సరైనమార్గదర్శనం లేకపోవడం ఆర్థిక తోడుపాటు లేకపోవడం నైపుణ్య లేమి వంటి కారణాల వల్ల బాలలు కార్మికులుగా మారుతున్నారు.ఇందుకు ప్రభుత్వం చట్టాలు సమాజం సంక్షేమ పథకాల అమలులో సమన్వయము లోపించడంగొప్ప లోపం .

బాలకార్మిక వ్యవస్థనిర్మూలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బహుముఖ చర్యలు చేపట్టాలి.దేశంసంపదైన బాలలు బాల కార్మికవ్యవస్థలో మగ్గిపోతే దేశ భవిష్యత్తు అందకరమౌతుంది.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కార్మిక.చట్టాలను కఠినంగ అమలు చేసి సమూలంగా నిర్మూలించాలి . బాలలకు తగిన విద్య శిక్షణ అందించి విలువైన నిపుణతగల మానవ వనరులుగా తీర్చిదిద్దాలి.ఉపాధి హామీ పథకం 'సాంకేతిక నైపుణ్య అభివృద్ధి 'సహకార సంఘాలు సాంఘిక భద్రత పథకాల అమలు చెయ్యాలి .ఇటీవల భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం కరోనా వల్ల తల్లితండ్రులనుకోల్పోయిన బాలలకు ప్రత్యేక పథకం ప్రవేశపెట్టడం హర్షణీయం . బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకొరకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు సామాజిక సంస్థలు సమిష్టిగా కలిసి ఉద్యమించాలి . బాలకార్మిక వ్యవస్థనిర్మూలనకొరకుప్రవేశపెట్టిన చట్టాలు అమలు చేయాలి. బాలలతోపని చేయించుకునే యజమానులకు కఠిన శిక్ష విధించాలి .బాలలందరికి విద్య అందించేందుకు కృషి చేయాలి. బాలకార్మిక వ్యవస్థ కారణమైన సామాజిక ఆర్థిక సాంఘిక వ్యవస్థలో గుణాత్మక మార్పు తీసుకొనిరావడం ద్వారా మాత్రమే బాలకార్మికవ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుంది పిల్లలను బడిలోచేర్పించి నంత మాత్రాన ఈసమస్య పరిష్కారంకాదు. వారి తల్లిదండ్రులు ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు కల్పించాలి. తల్లితండ్రులకు “కౌన్సెలింగ్ కేంద్రాలను” ప్రారంభించాలి

“కమ్యూనిటీ కౌన్సిలింగ్ “వ్యవస్థను సమర్థవంతంగా అమలు చెయ్యాలి.బాలకార్మికులు కొరకు ప్రతేక పాఠశాలలు నెలకొల్పాలి .

బాలకు పౌష్టిక ఆహారం అందించాలి . పాఠశాల విద్య ఉచిత బోజన వసతి ఏర్పాటు చెయ్యాలి.

తల్లితండ్రుల సంరక్షణ లేని అనాధబాలల కొరకు ప్రత్యేక రక్షణ సంరక్షణ సౌకర్యాలు వసతి కలిపించాలి. ప్రపంచ దేశాలలో ఉన్న బాల కార్మికుల సంఖ్యలో మనభారత్ దేశం ముందు వరుసలో ఉంది. మన దేశంలో దాదాపు కోటి వరకు బాల కార్మికులు ఉన్నట్లుఅంచనా. ఈ వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ప్రయత్నిస్తున్నాయి

కఠినచట్టాలు అమలు చేస్తున్నాయి .అయినప్పటికీ బాలకార్మిక వ్యవస్థ ను నిర్మూలించేలేక పోతున్నాము. ప్రభుత్వం జాతీయ బాలకార్మిక ప్రాజెక్టును అమలుచేస్తుంది ఇందులో భాగంగా పనుల్లో మగ్గుతున్న బాలలను గుర్తించి వారికి అవాసం కలిపించి విద్యను అందిస్తున్నారు .ప్రస్తుతం అమలు చేస్తున్న విద్యాహక్కు చట్టం సత్ఫలితాలు ఇస్తుంది.బాలలు బైట వుండరాదు. ప్రతిఒక్కరికినిర్భంధ ప్రాథమికవిద్యనుఅందించాలని ఈ చట్టం నిర్దేశిస్తుంది .బాలకార్మిక నిషేధచట్టం ప్రకారం14యేళ్లలోపు పిల్లలను పనుల్లో పెట్టుకోకూడదు . దీనిని అతిక్రమించిన వారిమీద చట్టబద్ధ చర్యలు తీసుకుంటారు .జైలుశిక్ష తో పాటు జరిమానావిధిస్తారు.

యునెస్కో కృషి

అంతర్జాతీయ బాలల హక్కుల కోసం కృషి చేస్తున్న యునెస్కో వివిధ దేశాలలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టాలు రూపొందించి 15 యేళ్ల లోపు పిల్లలనుఎక్కడ పనుల్లో చేర్చకోరాదని 18 యేళ్ల లోపువారినికటినమైనపనులకు ఉపయోగించరాదు అని నిబంధనలు సభ్య దేశాలప్రభుత్వాలుఅమలు చెయ్యాలని ఆదేశించడం గమనార్హం.


బాలకార్మికవ్యవస్థకు సంబంధించి ఏఒక్క నిబంధననునీరు కార్చ కూడదని” ఐ ఎల్ ఓ”కుచెందిన “బెంజ్ మెన్ స్మిత్” అంటాడు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టాల రూపకల్పన ప్రాథమిక విద్యను అందించడంలో యునెస్కో క్రియాశీలక పాత్ర పోషిస్తుంది.

2025నాటికి బాలకార్మిక.వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని సుస్తిరాబివృద్ధి లక్ష్యాలల్లో నిర్దేశించారు ఈదిశగా ప్రపంచదేశాలు కృషిచెయ్యాలని బాలలహక్కుల రక్షణ పర్యవేక్షణకు పనిచేస్తున్న పలు సంస్థలు ప్రభుత్వాలకు సూచించడం గమనార్హం బాలలను హింస 'దోపిడీ దుర్వినియోగం నుండి రక్షించాలి.బాలలసంక్షేమమే లక్ష్యంగా బాలల బంగారు భవిష్యత్తు కు దీర్ఘకాలిక అభివృధి వ్యూహంతో బాల కార్మిక రహిత భారత్ నిర్మాణానికి పాటు పడటం ప్రభుత్వం కృషి చెయ్యాలి బాలల బంగారు భవిష్యత్తుకుతగిన వాతావరణాన్ని సృష్టించడం సామాజంయొక్కగురుతర

బాధ్యత . బాలల్ని శారీరక మానసిక సాంఘిక మానవీయ కోణంలో ఎదిగేలా పటిష్ట చర్యలు చేపట్టాలి. నేటి బాలలు రేపటి పౌరులు అన్నది నినాదం కాకుండా ప్రభుత్వాల విధానం కావాలి.

బాల కార్మిక రహిత సమాజ స్థాపనకు ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక లను అమలు చెయ్యాలి.



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
9440245771 కరీంనగర్

## స్వచ్ఛతకు పచ్చదనానికి
# పల్లెలు పట్టుగొమ్మలు



ప్రకృతి పర్యావరణానికి
స్వచ్ఛతకు పచ్చదనానికి
పల్లెలు పట్టుకొమ్మలు
నా పల్లె అందాలు
విరిసిన మల్లెలు

ఊరి నిండ గుడిసెలు
ఊరిలోని ప్రజలు
అనురాగాలు ఆత్మీయతకు
మారు రూపాలు

కష్ట సుఖాల్లో తోడు
ఉండే ప్రజలు
స్వచ్ఛమైన
మమతలకు
పెట్టింది పేరు

సంస్కృతి
సంప్రదాయాలకు
చిరునామా
నా పల్లెటూరు

ప్రతి ఇంటికి పాడి
పశువులుజి
కల్తీ లేని ఆహార
ఉత్పత్తులకు
పరిశుభ్రతకు
కల్మషం లేని
మనుషులకు
అడ్డా నాపల్లె సీమ

ఆప్యాయతలకు
ఆలంబణ
పలకరింపులతో
మదిని
పులకరింపజేసే
మనసున్న
మనుషుల .
చిరునామ

సంస్కృతికి
నాగరికతకు
ఆనవాళ్లు
నా పల్లెటూరు
కాలుష్యం లేని
కలుషితం లేని
ప్రకృతి సిద్ధ
పంటలకు పసిడి
చేలకు అడ్డా
నా పల్లెటూరు

ఎడ్ల బండి ఎద్దుల
సవ్వడి
మేకల అరుపులు
గొర్రెల గోల కోయిల
కూతలు కోతుల
దుంకుడు పావురాల
ఎగురుడు బాతులు
అరుపులు కోడి
పుంజుల జూదాలు
సంక్రాంతి సంబరాలు

పల్లెల్లో జీవించే
మూగ జీవాలు
పశువుల సందడి
సెలయేర్ల ప్రవాహం
చెరువులు కొంగలు
నిండుగ చెట్లు
నింగికి మెట్లు
కలువల చెరువులు
కల్ప తరువులు

పల్లె పడుచుల
పాటలు అందం
ఆనందం పదాలకు
అర్థం తెలిసేలా
పల్లె పడుచుల
స్వచ్ఛమైన
చిరునవ్వులు

ప్రేమ ఆప్యాయత
కల్మషం లేని
స్వచ్ఛమైన
అనుబంధాలకు
నెలవులు పల్లె సీమలు

నాడు జాతిపిత గాంధీ
చెప్పినట్లు నేటికీ
స్వచ్ఛతకు
పచ్చదనానికి
దేశ ప్రగతికి పల్లెలు
పట్టుగొమ్మలుజి

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన
వేదిక తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
కరీంనగర్9440245771

# తిరుపతిని పేల్చేస్తామంటూ ఈమెయిల్...
## ఆందోళన వద్దన్న ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి నగరానికి బాంబు బెదిరింపుతో కలకలం
తిరుమల, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల్లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు
ప్రజలు భయపడొద్దని, వదంతులు నమ్మొద్దని ఎస్పీ సుబ్బరాయుడు భరోసా
ఈమెయిల్ బెదిరింపుపై కేసు నమోదు చేసి దర్యాప్తు




తిరుపతి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5,(భారత శక్తి):– ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరానికి బాంబు బెదిరింపు రావడం తీవ్ర కలకలం సృష్టించింది. నగరాన్ని బాంబులతో పేల్చివేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్ ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు స్పందిస్తూ, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దని భరోసా ఇచ్చారు.

ఈమెయిల్ బెదిరింపు విషయం తెలియగానే జిల్లా పోలీసు యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేసినట్టు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. కేవలం తిరుపతిలోనే కాకుండా, తిరుమల మరియు శ్రీకాళహస్తి వంటి ఇతర ప్రధాన పుణ్యక్షేత్రాల్లోనూ బాంబ్ స్క్వాడ్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "పలు రాష్ట్రాల్లో ఇలాంటి బెదిరింపులు వస్తున్నాయి. అదే తరహాలో తిరుపతి జిల్లాకు కూడా బెదిరింపు వచ్చింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు లోనుకావద్దు. అనవసరమైన అపోహలను, ఊహాగానాలను నమ్మవద్దు," అని స్పష్టం చేశారు. పోలీసులు అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని ఆయన వివరించారు.

# అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలి :
## శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 04: స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా నేడు కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన జిల్లా లోని నాలుగు అసెంబ్లీ ల వారిగా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సంసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ, ఏళ్ల తరబడి పార్టీకి సేవ చేస్తున్న కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అయ్యే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంటుందని, అవకాశం ఉన్న ప్రతి బీజేపీ కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనీ సూచించారు. ఒక వేళ రిజర్వేషన్ కారణంగా పోటీ చేసే అవకాశం లేని వారు గెలిపించే బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ కార్యకర్తలు ఇప్పటి నుండే ప్రజల్లో ఉంటూ కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను, నరేంద్ర మోదీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకం కావున ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.

## హరీష్ రావుకి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 5:
సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాజీ మంత్రివర్యులు హరీష్ రావుని మర్యాదపూర్వకంగా కలసి దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసం వద్ద నియోజకవర్గ బి ఆర్ ఎస్ శ్రేణులతో కలసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్,హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టి ఎన్ జి ఓ ఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు రాజేందర్, మాజీ సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, చక్రపాణి ,మాజీ ఆత్మకమిటి చైర్మన్ కృష్ణ గౌడ్, శంకర్ గౌడ్, ఇంద్రారెడ్డి,పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## వాహనాల ట్యాక్స్ చెల్లించాలి: రవాణా శాఖ అధికారి వంశీధర్




రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 05 (భారత శక్తి) : జిల్లాలో సరుకు, ప్రయాణికులను చేరవేసే వాహనాలకు సంబంధించిన 4,419 గల వాహనాల యజమానులు పన్ను చెల్లించాలని జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి వంశీదర్ ఒక ప్రకటనలో సూచించారు. ఆయా వాహనాలు రోడ్డు టాక్స్ కట్టకుండా వినియోగిస్తున్నారని తెలిపారు సిరిసిల్ల డివిజన్ కు సంబంధించి 2,787 వాహనాలు, వేములవాడ డివిజన్ కి సంబందించి 1,632 వాహనాలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా జిల్లాలో 11,425 వాహనాలు తిరుగుతున్నాయని తెలిపారు. సిరిసిల్ల రెవెన్యూ దివిజన్ లో 6,647, వేములవాడ డివిజన్ లో 4778 ఉన్నట్టు రికార్డ్ లో ఉందని పేర్కొన్నారు. ట్యాక్స్, ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేని వాహనాల యజమానులు ట్యాక్స్ చెల్లించి ఫిట్ నెస్ చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 6 వ తేదీ సోమవారం నుంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కేసులు బుక్ చేసి సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.

## డిసెంబర్ చివరి నాటికి అన్ని గ్రామాలకు తాగు నీరందించాలి.:జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

పులివెందుల, అక్టోబర్ 5(భారత శక్తి) : డిసెంబర్ చివరి నాటికి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు పూర్తిస్థాయిలో తాగునీటి అవసరాలను తీర్చే విధంగా అభివృద్ధి పనులకు ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పులివెందుల నియోజకవర్గ పర్యటనలో భాగంగా పార్నపల్లె లోని చిత్రవతి బ్యలెన్సింగ్ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. రిజర్వాయర్ లోని అన్ని పంప్ హౌస్ లను, పులివెందుల వాటర్ గ్రిడ్ నిర్మాణాలను, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లను, పరిశీలించి విస్తరణ పనులకు సంబంధించి పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు డిసెంబర్ చివరి నాటికి పూర్తి స్థాయిలో తాగునీటి అవసరాలను తీర్చే ఏర్పాట్లపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు సరిపడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాలని.. ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడుకొండలు, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ ఈఈ వెంకట్రామయ్య, సంబందిత ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధ ఓటింగ్ విధానం తోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. ప్రజాస్వామ్యానికి మూల స్తంభం ఎన్నికల వ్యవస్థ. భారత రాజ్యాంగం 326 ఆర్టికల్ ద్వారా కుల 'మత' ప్రాంత 'లింగ 'జాతి బాషా 'అనే భేదం లేకుండా అక్షరాస్యులుకు' నిరక్షరాస్యులకు 18 సంవత్సరాల వయస్సు నిండిన భారత జాతీయ పౌరులకు వయోజన ఓటు హక్కును కల్పించింది.

ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పు ఓటుహక్కు

ప్రపంచ రాజకీయ చరిత్రలో ఓటు హక్కు గొప్ప విప్లవాత్మకమైన మార్పు. అభివృధి చెందిన దేశాల కంటే ముందే మన దేశంలో వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది. ఓటు హక్కుతో ప్రజాస్వామ్యయాన్ని పరిపుష్టం చేసే అవకాశం పౌరులందరికీ కల్పించింది . ఐదేళ్లకు ఒక సారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వియోగించుకోవడం తో పాటు తాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు.

మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది

అన్న విషయాన్ని ఓటు చాటుతుంది . ఓటు రూపములో భవిష్యత్తుకు మనమే బాట వేసుకునే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది. ఓటు అనే రెండు అక్షరాలు దేశ చరిత్రను మార్చి వేస్తుంది. ప్రభుత్వాలను కూలదొస్తుంది. ఓటు తూటా కంటే గొప్పది .ఓటు హక్కు వజ్రాయుధం .ఓటు హక్కును వినయోగించు కోవడం ప్రజల ప్రధాన కర్తవ్యం. ఓటు హక్కుపై విస్తృత ప్రచారంచెయ్యాలి. కుల మతాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి.

ఓటుహక్కు వినియోగం సార్వత్రిక ఎన్నికలు

భారత దేశములో 2023 జనవరి 1 నాటికి నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 95 '50 '25'694 చేరింది.

దేశంలో జనభాతో పాటు ఓటర్ల సంఖ్య పెరుగుతుంది. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచటానికి ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలు పోలింగ్ శాతం పెంచడంలో విఫలమైనాయి. .ఓటర్లలో 3 వ వంతు పోలింగ్ కు దూరంగా ఉంటున్న స్థితి కొనసాగుతుంది.

దేశంలో1951 నాటికి నమోదైన ఓటర్ల సంఖ్య 68 కోట్లు' 2023 నాటికి 94.50 కోట్లకు పెరిగింది .

యువకులు' పట్టణ నగర ప్రాంతాలలో ఓటర్లు పోలింగులో పాల్గొనడం లేదు. గత లోకసభ సార్వత్రిక ఎన్నికల్లో 3 వవంతు ఓటర్లు పోలింగుకు దూరంగా ఉన్నారని ఎన్నికల కమిషన్ పేర్కోవడం గమనార్హం దేశములో 1951 లో నమోదైన ఓటర్లు 17.32 కోట్లు వుండగా 45.57 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. దశాబ్దాలుగా దేశంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిన ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల సంఖ్య పెరుగుక పోవడం శోచనీయం. 1957 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య19.37 కోట్లు ఉండగా అందులో 47.74 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నరు.

ఓటర్ల పోలింగ్ శాతాన్ని 75 శాతానికి పెంచటానికి ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తుంది.

2014 లో దేశంలో నమోదైన ఓటర్ల సంఖ్య 83.4 కోట్లు పోలింగ్ శాతం 66.44 వుంది. 2019 లో లోకసభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 91.2 కోట్లు పోలింగ్ శాతం 67.4.శాతం మించలేదు. 2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 30 కోట్ల మంది పోలింగ్ బూతుకు వెళ్లలేదని ఓటు హక్కు వినియోగించుకోలేదని ఎన్నికల కమిషన్ నిర్ధారించింది.

పట్టణ నగర ప్రజలు యువకులు విద్యావంతులు వలస కార్మికులు ఓటువేయని వారిలో ఉన్నారని తేలింది. ఇటీవల హిమాచల్ ప్రదేశ్ గుజరాత్ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో పట్టణ ప్రజలు పోలింగ్ లో పాల్గొనకుండా వున్న ఉదాసీన వైఖరిని ఎన్నికల కమిషన్ గుర్తించింది.

ఉన్న చోటే ఓటు హక్కు వినియోగం,రిమోట్ ఓటింగ్ విధానం

,స్వరాష్ట్రములో ఓటరుగా నమోదైన వారు వివిధ కారణాల వల్ల వేరువేరు చోట్లకు వలస వెళ్లిన క్రమములో ఓటు హక్కు వినియోగించుకునే స్థితిలో లేరు. వారి కొరకు రిమోట్ ఓటింగ్ విధానం నూతన సాంకేతికతను ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది.

నూతనమైన కమ్యూనికేషన్ వ్యూహాల మీద ఎన్నికల కమిషన్ దృష్టిపెట్టింది.

రాజకీయ ఏకాభిప్రాయం

రిమోట్ ఓటింగ్ విధానం మీద దేశములో వున్న జాతీయ ప్రాంతీయ పార్టీలు 'ఉప ప్రాంతీయ పార్టీల ఏకాభిప్రాయం కావాలి. ఎన్నికల కమిషన్ ప్రతిపాదించిన సంస్కరణలకు ఇచ్చిన సూచనలకు రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన సంఘటనలు చాలా తక్కువగా ఉన్నాయి. 1962 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 55.42 శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు 2009 లో జరిగిన ఎన్నికల్లో 71.70 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 91.20 కోట్లు ఉండగా 67.40 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ప్రస్తుతం తెలంగాణలో ఓటర్ల వివరాలు

పురుషులు 15048250 స్త్రీలు ... 14924718 థర్డ్ జెండర్. 1951ఎన్ ఆర్ ఐ 2740 రక్షణ రంగములో పనిచేసే సేవారంగం 15282

మొత్తం 2 99 92941 వున్నారు. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగం మీద పోలింగ్ బూతుల వారిగా అవగాహన చైతన్యం కలిగించాలి.

ఎన్నారై ఓటర్లు ఆన్లైన్ ఓటింగ్

ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో 2.2 కోట్ల మందికి పైగా ఎన్ 'ర్ ' ఐ ఓటర్లు ఉన్నట్లు అంచనా వీరికి త్వరలో ఒక చట్టం తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆన్లైన్ ఓటింగ్ విధానం రిమోట్ ఓటింగ్ విధానం అమల్లోకి వస్తే

ఎన్ 'ఆర్ 'ఐ లు తమ వోటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగు తుంది.

లిఓటింగ్ శాతం పెంచడానికి తీసుకోవలసిన చర్యలు

ఎన్నికల కమిషన్ నిరంతరం ఓటర్ల నమోదు కొత్తవోటర్ల చేరికలు డూప్లికేటే ఓటర్ల ను దొంగఓటర్లను ఓతర్ల జాబితా నుండి తొలగించే కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలి. కళాశాల స్థాయిలో ఓటర్ల నమోదు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలి

ఎలక్షన్ లిట్రిసీ క్లబ్ లను నిర్వహించాలి. లిఎన్నికల అక్షరాస్యతలి బలమైన ప్రజాస్వామ్యం కొసం ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తిలోయువజన 'మహిళా 'స్వశక్తి సంఘాలు' పౌర సమాజం స్వచ్ఛంధ ' సామాజిక సేవా సంస్థలు క్రియాశీలక పాత్ర పోషించాలి.

నిర్బంధ ఓటింగ్ విధానం సంస్కరణలు చట్టాలు

ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానం అమల్లోకి తేవాలి. అందుకు అవసరమగు బిల్లు లోకసభలో ప్రవేశ పెట్టి సమగ్ర ఎన్నికల చట్టాలను రూపొందించాలి. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేర్కొన్నట్లు మొత్తం ఓటర్లలో 90శాతంఓటింగ్ జరిగితే దేశం అభివృధి పథంలో ముందుకు సాగుతుంది అన్న వాక్య యువతకు పట్టణ ఓటర్లకు కనువిప్పు కావాలి.

యువత ఓటువే యడం మీద ఆసక్తి చూపడం లేదు. ఓటు విలువ మీద విస్తృత స్థాయిలో ప్రచారం చెయ్యాలి. ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం.

గ్రామ సభ' పురపాలక 'నగర పాలక సంస్థలు ప్రతి 3నెలలకు ఒక సారి ఓటు హక్కు వినియోగం ఓటు నమోదు దొంగ ఓటర్ల గుర్తింపు తొలగింపు మీద సమావేశాలు నిర్వహించి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం పై అవగాహన చైతన్యం కలిగించాలి.

ఓటు హక్కు వినియోగం మీడియా

మీడియా టివి సినిమా ప్రచార ప్రసార సాధనాలు మాధ్యమాలు ఓటు హక్కు వినియోగం ఓటు విలువ ఓటింగ్ విధానం పట్ల ప్రచారం చెయ్యాలి.

"ఓటరుగా వున్నందుకు గర్వపడుతున్నాను ఓటు వేయడానికి సిద్ధంగా వున్న"అనేది నినాదం కాకుండా ఓటర్ల విధానం కావాలి. లోకసభ' శాసన సభ 'స్థానిక సంస్థల ఎన్నికల్లో విధిగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి.

ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా సమర్థులైన అభ్యర్థులకు ఓటువేసి ఉత్తమ అభ్యర్థులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చెయ్యాలి.

అప్పుడే ప్రజలచేత ప్రజల కొరకు ప్రజలు ఏర్పరుచుకున్న ప్రభుత్వం ఏర్పడుతుంది. భలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రగతి పురోగతి' సంక్షేమం సిద్ధించి దేశ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమౌతుంది.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనమిక్ ఫోరం
హైదరాబాద్9440245771



# టీమిండియా ఘన విజయం..

## వెస్టిండీస్ 146 ఆలౌట్




అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న మొదటి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఘన విజయం సాధించింది. ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో గెలిచింది. 146 రన్స్‌కే వెస్టిండీస్ ఆలౌటైంది. మూడో రోజు ఆట ప్రారంభానికి ముందే టీమ్‌ఇండియా.. రెండోరోజు ఓవర్‌నైట్ స్కోర్ 448/5 వద్ద తన తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. వెస్టిండీస్ ముందు 286 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం తన రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ బ్యాటర్లు మరోసారి విఫలమయ్యారు. లంచ్‌కు ముందే అయిదు వికెట్లు కోల్పోయారు. లంచ్ సమయానికి కరేబియన్ జట్టు స్కోర్ 66/5గా ఉంది. లంచ్ అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన వెస్టిండీస్ జట్టు కనీసం టీ బ్రేక్ వరకు కూడా నిలవలేకపోయింది. వెస్టిండీస్ తన తొలి వికెట్‌ను 12 పరుగుల వద్ద చంద్రపాల్ రూపంలో కోల్పోయింది. సిరాజ్ బౌలింగ్‌లో(7.2) చంద్రపాల్ భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించాడు. అయితే నితీశ్ రెడ్డి అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. సిరాజ్ ఇచ్చిన శుభారంభాన్ని రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్ చక్కగా సద్వినియోగం చేసుకున్నారు. చకచకా వికెట్లు కూల్చారు. వెస్టిండీస్ బ్యాటర్లలో అలిక్ అథనేజ్ (38బీ 74 బంతుల్లో, 3 ఫోర్లు) టాప్ స్కోరర్. జస్టిన్ గ్రీవ్స్(25బీ 52 బంతుల్లో, 4 ఫోర్లు)




ఈఏడాదే భారత టెస్టు కెప్టెన్‌గా పగ్గాలు అందుకున్న శుభ్‌మన్ గిల్ .. వన్డేల్లోనూ ఆ బాధ్య తలను మోయను న్నాడు. ప్రస్తుతం సారథిగా ఉన్న సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మ కెరీర్ ముగింపు దశకు రావడంతో గిల్‌కు వన్డే పగ్గాలను కూడా అప్పజెప్పారు. ఆస్ట్రేలియా వేదికగా అక్టోబర్ 19 నుంచి ఆసీస్, భారత్ మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ నుంచే గిల్ వన్డే సారథిగా ప్రయాణాన్ని మొదలుపెడతాడు. కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉంటున్న శ్రేయస్ అయ్యర్‌కు ప్రమోషన్ వచ్చింది. అతడిని వన్డే జట్టు వైస్ కెప్టెన్ చేశారు. ఇదే టూర్‌లో ఆసీస్‌తో భారత్ ఐదు టీ20లు ఆడనుంది. టీ20 మ్యాచ్‌లు ఈనెల 29 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ రెండు సిరీస్‌ల కోసం అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ జట్లను ప్రకటించింది. హార్దిక్ పాండ్య గాయపడిన వేళ తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డికి వన్డే జట్టులో చోటు దక్కింది. మహ్మద్ షమి, రవీంద్ర జడేజా, సంజు శాంసన్‌కు అవకాశం కల్పించలేదు. వన్డేల్లో బుమ్రాకు విశ్రాంతి ఇచ్చి ప్రసిద్ధ్ కృష్ణను ఎంపిక చేశారు. టీ20లకు సూర్యకుమార్ యాదవ్‌నే కెప్టెన్‌గా కొనసాగించారు.

వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సిరాజ్, అర్ష్‌దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్.

టీ20 జట్టు: సూర్యకుమార్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), నితీశ్ కుమార్ రెడ్డి, శివమ్ దూబె, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్, కుల్‌దీప్, హర్షిత్, సంజు శాంసన్, రింకు సింగ్, వాషింగ్టన్ సుందర్.

## టీమ్ఇండియా వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్..

## ఫార్మాట్ ఏదైనా.. బ్యాటింగ్ ఆర్డర్ ఏదైనా.. కేఎల్ రాహుల్ సూపర్ హిట్

టీమ్‌ఇండియాకు ( కేఎల్ రాహుల్ కీలక ఆటగాడిగా మారాడు. ఫార్మాట్ ఏదైనా.. బ్యాటింగ్ ఆర్డర్ ఏదైనా అతడు అదిరిపోయే ప్రదర్శనతో భారత జట్టు విజయాల్లో తనవంతు పాత్ర పోషిస్తున్నాడు. ఓపెనర్‌గా బ్యాట్ ఝుళిపించగలడు. మిడిలార్డర్‌లోనూ మెరుపులు మెరిపించగలడు. లోయర్ ఆర్డర్‌లోనూ పరుగులు రాబట్టగలడు. కేవలం బ్యాటింగ్ మాత్రమే కాదు.. అవసరమైతే టీమ్ కోసం వికెట్ కీపింగ్ కూడా చేయగలడు.

**అసలైన 'ఛాంపియన్'గా..**

మొదట్లో కేఎల్ రాహుల్ బ్యాటింగ్‌లో వేగం లేదన్నారు. టెక్నిక్‌లో లోపాలున్నాయని, బ్యాటింగ్‌లో నిలకడ లేదని విమర్శించారు. కానీ, ప్రస్తుతం తన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. కొన్ని నెలల క్రితం టీమ్‌ఇండియా.. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకోవడంలో కేఎల్ రాహుల్ పాత్ర ఎంతో ఉంది. ఈ టోర్నీలో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి టీమ్‌కు ఆరోప్రాణంలా మారాడు. జట్టు విజయం ముంగిట బోల్తా పడకుండా తన బ్యాటుతో కాచుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో మొదట బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 41బి, న్యూజిలాండ్‌పై 23, సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై 42బి, ఫైనల్‌లో న్యూజిలాండ్ మీద 34బి పరుగులు చేశాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఇలా ఆడిన నాలుగు మ్యాచుల్లో మూడింట్లో నాటౌట్‌గా నిలిచాడు. మొత్తంగా 140 పరుగులు చేశాడు. ముఖ్యంగా సెమీఫైనల్, ఫైనల్‌లో టీమ్‌ఇండియా విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు.

**'క్రీజు' వీరుడు..!**

తెందూల్కర్– అండర్సన్ ట్రోఫీలో భాగంగా జరిగిన అయిదు టెస్ట్ మ్యాచ్‌ల ఇంగ్లాండ్ సిరీస్‌లోనూ కేఎల్ రాహుల్ క్రీజులో పాతుకుపోయి తన సత్తా చాటాడు. 10 ఇన్నింగ్స్‌ల్లో 53.20 యావరేజ్‌తో 532 పరుగులు చేశాడు. ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో మూడో స్థానంలో నిలిచాడు.



మరో ఆరు పరుగులు చేసి ఉంటే.. 537 పరుగులతో రెండో స్థానంలో ఉన్న జోరూట్‌ను వెనక్కి నెట్టి, రెండో స్థానం సొంతం చేసుకుని ఉండేవాడు. అలాగే రెండు సెంచరీలు సైతం నమోదు చేశాడు. త్రుటిలో ఓ సెంచరీని మిస్ చేసుకున్నాడు. నాలుగో టెస్ట్‌మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో 90 పరుగుల వద్ద బెన్‌స్టోక్స్ బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు. ఈ మ్యాచ్ డ్రాగా ముగియడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ సిరీస్‌లో అతడికి వ్యక్తిగత అత్యధిక స్కోర్ 137 .

**కరేబియన్ జట్టు మీదా..**

తాజాగా అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా వచ్చిన రాహుల్ 197 బంతులు ఎదుర్కొని 100 పరుగులు సాధించాడు. మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (36బీ 54 బంతుల్లో), వన్ డౌన్‌లో వచ్చిన సాయి సుదర్శన్ (7బీ 19 బంతుల్లో) వికెట్లు కోల్పోయినప్పటికీ సంయమనంతో ఆడి టీమ్‌ఇండియా భారీ స్కోర్ సాధించేందుకు పునాది వేశాడు. ఈ నెల (అక్టోబర్) 19 నుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనున్న భారత వన్డే జట్టులోనూ వికెట్‌కీపర్‌గా స్థానం సంపాదించుకున్నాడు.

## కెప్టెన్సీ విషయంలో రోహిత్‌తో చర్చించనున్న సెలెక్టర్లు

: టీమ్‌ఇండియా అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఇందులోభాగంగా మూడు వన్డేలు, అయిదు టీ20లు ఆడనుంది. దీనికి సంబంధించి బీసీసీఐ శనివారం స్క్వాడ్‌ను ప్రకటించే అవకాశముంది. అయితే దీనికి ముందు బీసీసీ సెలక్టర్లు వన్డే కెప్టెన్సీ విషయంలో రోహిత్ శర్మతో () చర్చించనున్నట్లు సమాచారం. వన్డేలకు కెప్టెన్‌గా కొనసాగించాలా, వద్దా అనే విషయాన్ని సెలక్టర్లు నేరుగా అతడితోనే చర్చించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.



రోహిత్ ఇటీవలే బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన ఫిట్‌నెస్ పరీక్షను క్లియర్ చేశాడు. విరాట్ కోహ్లీ అభ్యర్థన మేరకు అతడికి ఇంగ్లాండ్‌లోనే ఈ పరీక్ష నిర్వహించారు. ప్రస్తుతం టీమ్‌ఇండియా అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో మొదటి టెస్ట్ మ్యాచ్ ఆడుతోంది. ఆసియా కప్ ) ఆడిన తర్వాత రోజుల వ్యవధిలోనే జస్‌ప్రీత్ బుమ్రా ), శుభ్‌మన్ గిల వెస్టిండీస్ టూర్‌లో భాగమయ్యారు. వర్క్‌లోడ్ నేపథ్యంలో ఈ ఇద్దరూ ఆసీస్ టూర్‌కు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే గిల్‌ను వన్డేల్లో ఆడనీయకుండా విశ్రాంతినిచ్చి, టీ20 మ్యాచుల్లో ఆడించే ఛాన్స్ సైతం ఉంది. ఇంగ్లాండ్ పర్యటనలో గాయపడిన రిషభ్ పంత్ ) ఆస్ట్రేలియా టూర్‌లో పాల్గొనే అవకాశాలు దాదాపుగా లేవు. అలాగే టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే టెస్టులు, టీ20లకు తమ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిద్దరూ చివరిసారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియా తరఫున ఆడుతూ కనిపించారు. దాదాపు ఏడు నెలల విరామం తర్వాత వారు తిరిగి వన్డే జట్టులో భాగం కావాలని చూస్తున్నారు.



మీరాబాయి చాను

## మీరా వెండి వెలుగులు

ఫోర్డ్ (నార్వే): భారత వెయిట్‌లిఫ్టింగ్ స్టార్ మీరాబాయి చాను మెరిసింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతంతో సత్తా చాటింది. మహిళల 48 కేజీల విభాగంలో స్నాచ్‌లో 84 కేజీలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 115 కేజీలు ఎత్తిన మీరా.. మొత్తంగా 199 కేజీలు లిఫ్ట్ చేసి రెండో స్థానంలో నిలిచింది. సాంగ్ (కొరియా, 213 కేజీ) స్వర్ణం.. సుక్‌చెరోన్ (థాయ్‌లాండ్, 198 కేజీ) కాంస్యం సాధించారు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మీరాకు ఇది మూడో పతకం. 2017లో పసిడి నెగ్గిన ఆమె... 2022లో రజతం సాధించింది. "ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పోడియంపై నిలవడం చాలా సంతోషంగా అనిపిస్తోంది. ఈ ఏడాది ఆగస్టులో కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌తో పోలిస్తే ఈసారి మెరుగైన ప్రదర్శన చేశా. ప్రతి పోటీని 2028 లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్‌కు సన్నాహకంగా భావిస్తున్నా.

## ‘వార్ 2’ ఫలితంపై..
# హృతిక్ రోషన్ పోస్ట్



:
ఎన్టీఆర్, హృతిక్‌రోషన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ‘వార్ 2). ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో అంచనాలను అందుకోలేకపోయింది. తాజాగా దీనిపై హృతిక్ స్పందించారు. తాను ఈ సినిమా షూటింగ్ మొత్తం చాలా సరదాగా పూర్తి చేశానని చెప్పారు. ఒక నటుడిగా తాను చేయాల్సింది చేశానన్నారు.
“కబీర్ పాత్రను చాలా సరదాగా పూర్తి చేశాను. నాకు ఈ ప్రాజెక్ట్ గురించి పూర్తిగా తెలుసు కాబట్టి నాకు సులభం అనిపించింది. నేను ఎవరికైనా చెప్పేది ఒక్కటే.. దేన్నైనా తేలిగ్గా తీసుకోండి. ఒక నటుడిగా మీ బాధ్యతను మీరు 100 శాతం చేయండి. మీ పని మీరు చేసే ఇంటికి రండి. ఈ సినిమా విషయంలోనూ నేను అదే చేశాను. నేను చేయాల్సింది చేశాను. ఇక దర్శకుడు అయాన్ ముఖర్జీ ఈ సినిమా నన్ను చాలా బాగా చూసుకున్నారు. షూటింగ్ జరిగినన్ని రోజులూ ఆయన ఎనర్జీ చూసి మాలో ఉత్సాహం పెరిగింది. ఎక్కడా రాజీ పడకుండా ప్రతి సన్నివేశాన్ని క్షుణంగా పరిశీలించి రూపొందించారు. ప్రతి సినిమా విజయం సాధిస్తుందనే నమ్మకంతోనే చిత్రీకరిస్తాం. ఈ సన్నివేశాల్లో నటిస్తున్నప్పుడు ఎప్పుడూ నా మనసులో రెండు ఆలోచనలు వస్తుండేవి.. ‘ఇది చాలా సులభం నువ్వు చేయగలవు, ప్రతి సినిమాకూ గాయాలయ్యేలా చిత్రహింసలు పడుతూ ఉండాల్సినంత అవసరం లేదు. రిలాక్స్‌గా పనిచెయ్’ అని నా మనసు చెబుతుండేది. అందుకే దీన్ని సరదాగా పూర్తి చేశాను” అని హృతిక్ రోషన్ తన పోస్టులో రాశారు. ఈ సినిమా విడుదలైన తర్వాత హృతిక్ ( ) పెట్టిన తొలిపోస్ట్ ఇదే కావడం గమనార్హం.

ఓటీటీలోకి ‘వార్ 2’..!

2019లో విడుదలైన ‘వార్’కు కొనసాగింపుగా అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో ఇది రూపొందింది. ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఎప్పుడెప్పుడు ఓటీటీలో విడుదలవుతుందా అని అందరూ ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అక్టోబర్ 9 నుంచి ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో ( ప్రసారం కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.



# ఓటీటీలోకి ‘మిరాయ్’..
## స్ట్రీమింగ్ ఎక్కడంటే

: తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఫాంటసీ అడ్వెంచర్ ‘మిరాయ్’. ఇటీవల విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ పోస్టర్ పంచుకుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్లు జియో హాట్‌స్టార్ ) తెలిపింది.
కథేంటంటే: సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాప్పడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు.
కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్ను పడుతుంది. అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక (శ్రియ). మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురుకానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన



# కొత్త చిత్రానికి శ్రీకారం

కథానాయకుడు నాని 34వ చిత్రం శ్రీకారం చుట్టుకుంది. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్, యునానిమస్ ప్రొడక్షన్స్ పతాకాలపై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. ఈ సినిమా విజయ దశమి సందర్భంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.
ముహూర్తపు సన్నివేశానికి హీరో వెంకటేశ్ క్లాప్ కొట్టగా.. నాని తండ్రి రాంబాబు ఘంటా కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత వెంకట్ బోయనపల్లి దర్శకుడు సుజీత్‌కు స్క్రిప్ట్ అందించారు. దర్శకులు రాహుల్ సంకృత్యాన్, శ్రీకాంత్ ఓదెల, శౌర్యువ్ గౌరవ దర్శకత్వం వహించారు.
“యాక్షన్, ఎమోషన్‌తో పాటు నాని శైలి వినోదంతో నిండి ఉన్న కథతో రూపొందనున్న చిత్రమిది.
నాని ఇందులో మునుపెన్నడూ చేయని విభిన్న పాత్రలో కనిపించనున్నారు. ప్రపంచ స్థాయి టెక్నికల్ విలువలతో అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే విధంగా ఈ సినిమా ఉండనుంది” అని నిర్మాత వెంకట్ తెలిపారు.

## స్టార్ కిడ్స్ కష్టాలు
# ఎవరూ వినరు: జాన్వీ కపూర్



నెపోటిజం, సినీ నేపథ్యం పదాలు ఇండస్ట్రీలో ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటాయి. బయటి వ్యక్తులు పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకోవడానికి ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కోవాలని స్టార్స్ సైతం అంగీకరిస్తుంటారు. తాజాగా ఈ అంశంపై జాన్వీకపూర్ ఓ చర్చలో మాట్లాడారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారని కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు.
‘ఇన్‌సైడర్ %జం% అవుట్‌సైడర్’ చర్చలో పాల్గొన్న జాన్వీకపూర్ నటీనటులను బయట వ్యక్తులు, సినీ పరిశ్రమకు చెందినవారు అని విభజించడం తనకు ఇష్టం లేదన్నారు. బయట నుంచి పరిశ్రమకు వచ్చినవారితో ఇండస్ట్రీ వారి కష్టాలను పోల్చడం అన్యాయమని అన్నారు. “స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయి. వాటిని వినడానికి కూడా ఎవరూ ఆసక్తి చూపరు. అయినా ఇండస్ట్రీలో ఉన్న స్టార్ కిడ్స్ ఎవరూ కష్టాలు పడ్డామని చెప్పరు. ఎందుకంటే బయటి వారితో పోల్చితే వారికి లభించిన సౌకర్యాలకు వారెప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటారు. అలాకాకుండా ‘మేం ఇంత కష్టపడుతున్నాం’ అని చెబితే ఎవరూ వినరు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులు ఇండస్ట్రీలో గుర్తింపుతెచ్చుకోవాలంటే ఎన్నో పోరాటాలు చేయాలని నేనూ అంగీకరిస్తాను. ఆ పోరాటాలు స్టార్ కిడ్స్‌కు అర్థం కావు” అని జాన్వీ తెలిపారు.
శ్రీదేవి ) కుమార్తెగా వెండితెరకు పరిచయమై.. మంచి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు జాన్వీకపూర్. ఉత్తరాదితో పాటు దక్షిణాదిలోనూ అవకాశాలు సొంతం చేసుకుంటున్నారు. వరుణ్ ధావన్‌తో కలిసి ఆమె నటించిన ‘సన్నీ సంస్కారి కీ తులసి కుమారి’ తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది.

## ‘నువ్వు నిజమైన హీరోవి’.. సైఫ్‌ను ప్రశంసించిన కాజోల్

: ఈ ఏడాది జనవరిలో బాలీవుడ్ నటుడు సైఫ్‌అలీఖాన్ దుండగుడి దాడిలో గాయపడిన విషయం తెలిసిందే. దాని నుంచి పూర్తిగా కోలుకున్న ఆయన తాజాగా ఆ ఘటనను మరోసారి గుర్తుచేసుకున్నారు. కాజోల్, ట్వింకిల్ ఖన్నా వ్యాఖ్యాతలుగా వ్యవహరిస్తోన్న టాక్ షో ‘టూ మచ్)కు అక్షయ్ కుమార్‌తో కలిసి సైఫ్ అలీఖాన్ పాల్గొని సందడి చేశారు. ఈ టాక్ షోలో సైఫ్ తనపై దాడి సంఘటనను మరోసారి గుర్తుచేసుకున్నారు.
“నాపై దుండగుడు కత్తితో దాడి చేశాడు. ఒళ్లంతా రక్తం. తైమూర్ నన్ను ఆ పరిస్థితుల్లో చూశాడు. దగ్గరకు వచ్చి ‘నువ్వు చనిపోతావా?’ అని అన్నాడు. అలా జరగదు అని తైమూర్‌కు ధైర్యం చెప్పాను” అని సైఫ్ ఆ రోజును గుర్తుచేసుకున్నారు. దాడి సంఘటనను వివరించారు. దీంతో కాజోల్, ట్వింకిల్ ఇద్దరూ సైఫ్‌ను ఓదార్చారు. ‘నువ్వు నిజమైన హీరోవి’ అంటూ ప్రశంసలు కురిపించారు. ఇక ఇదే టాక్‌షోలో వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోన్న తన భార్య ట్వింకిల్ ఖన్నాను అక్షయ్ ) ఆట పట్టించారు. తనను పెళ్లి చేసుకుంటానని ఏ



జ్యోతిష్యుడు చెప్పలేదని అన్నారు. ఈ షో ‘అమెజాన్ ప్రైమ్ వీడియో’ ) వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.
సైఫ్ అలీఖాన్‌పై ఈ ఏడాది జనవరి 16న గుర్తుతెలియని దుండగుడు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. దీనిపై కేసు నమోదు చేసుకున్న ముంబయి పోలీసులు బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్‌ను అరెస్ట్ చేసి విచారించారు.

# శార్వరి షూటింగ్ షురూ



ఆల్ఫా’ చిత్రంతో తనలోని యాక్షన్ కోణాన్ని తెరపై ఆవిష్కరించడానికి సిద్ధమవుతోంది బాలీవుడ్ కథానాయిక శార్వరీ వాఘ్. ఈ సినిమాతో పాటు ఆమె.. దర్శకుడు ఇంతియాజ్ అలీ తెరకెక్కిస్తున్న ఓ చిత్రంలో వేదాంగ్ రైనా సరసన నటిస్తున్న సంగతి తెలిసిందే. దసరా సందర్భంగా ఈ సినిమా చిత్రీకరణను మొదలు పెట్టినట్లు తెలుపుతూ ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది శార్వరి. “ఈ రోజు సరస్వతి పూజకు ఇంట్లో ఉండలేకపోయా. అందుకే నా గదిలో స్క్రిప్ట్‌తో పూజను పూర్తి చేశా. చాలా ప్రత్యేకమైన దర్శకుడు, బృందంతో కలిసి మరో కొత్త ప్రయాణాన్ని మొదలు పెట్టాన”ని ఆ పోస్ట్‌లో పేర్కొంది. ఇంకా పేరు ఖరారు ఈ చిత్రంలో దిల్జీత్ దోసాంజ్ మరో కీలక పాత్రలో కనిపించనున్నారు. రొమాంటిక్ డ్రామాగా దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు చిత్రబృందం తెలిపింది.

# ఒక్క అంతస్థు తగ్గినా తిరుగుబాటు తప్పదు : మాజీ మంత్రి హరీష్ రావు

ఎల్బీనగర్, అక్టోబర్ 05 (భారత శక్తి): భారత రాష్ట్ర సమితి పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు స్థానిక నాయకులతో కలిసి చైతన్యపురి డివిజన్ ఫ్రూట్ మార్కెట్ మైదానంలో కడుతున్న టిమ్స్ హాస్పిటల్ ను పర్యవేక్షిస్తూ పర్యటించారు. ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు స్థానిక ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిలతో కలిసి ఫ్రూట్ మార్కెట్ స్థలంలో నిర్మాణంలో ఉన్న టిమ్స్ హాస్పిటల్ భవన నిర్మాణ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ,గత ప్రభుత్వం ఇచ్చిన భవన నిర్మాణ నమూనా ప్రకారం కాకుండా, వారికి నచ్చిన విధంగా, సగానికి సగం బడ్జెట్ ను తగ్గించి, 26 అంతస్థులకు బదులుగా 11అంతస్థులు కట్టాలనే నిర్ణయం తీసుకున్న నిర్ణయాలను తప్పు పట్టారు. కాంగ్రెస్ నాయకుల తప్పుడు చర్యల వల్ల రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతున్నదని, రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన టిమ్స్ ఆసుపత్రుల పనులు పూర్తి చేయడం లేదని, మీ కుళ్ళు, కుతంత్రపు రాజకీయాల కోసం ఆసుపత్రుల నిర్మాణం ఆపొద్దని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు.. వరంగల్ హెల్త్ సిటీ, హైదరాబాద్ టిమ్స్ ఆసుపత్రులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నామని,కేసీఆర్ చేసిన నమూనాకు బదులుగా టిమ్స్ ఆసుపత్రి భవన నిర్మాణంలో ఒక్క అంతస్థు తగ్గినా ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని కాంగ్రెస్ సర్కార్ ను హెచ్చరించారు. తెలంగాణలోని బస్తీ దవాఖానాలకు సుస్తీ పట్టించిన



ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. రేవంత్ రెడ్డి పుణ్యమా అని బస్తీ దవాఖానాలో పని చేసే డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బందికి ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వలేకపోయారని ఆవేదన చెందారు. కేసీఆర్ ప్రారంభించిన బస్తీ దవాఖానాలు మూతపడాలన్నదే రేవంత్ రెడ్డి లక్ష్యమా అని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మహేశ్వరం,ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు, సీనియర్ భారాస నాయకులు, ఉద్యమకారులు, డివిజన్ అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాళ్లు,పలు విభాగాల కమిటీ సభ్యులు,మహిళలు,పార్టీ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ సర్కార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## మహేశ్వరం నియోజకవర్గం నేతలతో లక్ష్మారెడ్డి (KLR)

తుక్కుగూడ: మహేశ్వరం, అక్టోబర్ 5 (భారత శక్తి) : కాంగ్రెస్ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయండి కేఎల్ఆర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేయలేని.చేయని ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో అందిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం, కందుకూరు మండల నాయకులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, ఏకకాలంలో రుణమాఫీ, ఇందిరమ్మ



ఇళ్లు పేదలకు అందిస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ సిటీతో మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మారనుందని ప్రతీ ఓటర్ కు వివరించాలని కిచ్చెన్న సూచించారు. గతంలో లేని భూముల ధరలు, అందరికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి చెప్పండి. ఇంకా చేయాల్సిన పనులను పూర్తి చేస్తామని ప్రజలకు వివరించాలని నాయకులకు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మండల కోఆర్డినేటర్లు, ఇన్చార్జులు, అబ్జర్వర్లు పాల్గొన్నారు.



## దుర్గామాత విగ్రహాల నిమజ్జనంలో తప్పిన పెను ప్రమాదం

* **అమ్మవారి విగ్రహం నిమజ్జనం సమయంలో పల్టీ కొట్టిన పెద్ద క్రేన్**

ఎల్బీనగర్, అక్టోబర్ 05 (భారత శక్తి): అమ్మవారి విగ్రహం నిమజ్జనం చేస్తుండగా ఉల్టా ఫల్టీ కొట్టిన పెద్ద క్రేన్. సరూర్ నగర్ చెరువులో పడటంతో తప్పిన పెను ప్రమాదం.పొరపాటున ఇటు రోడ్డు వైపు పడితే పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగే అవకాశం కలిగేది. అనుభవం లేని సర్వీసెస్ కు టెండర్ అప్పగించడంతో చెరువు వద్ద విగ్రహాన్ని నిమజ్జనం చేసే సమయంలో పల్టీ కొట్టిన పెద్ద క్రేన్. అందులో చిక్కుకున్న డ్రైవర్ ను రక్షించిన స్థానికులు. గత వినాయక నిమజ్జనంలో కూడా ఇదే కంపెనీకి చెందిన క్రేన్‌కు ప్రమాదం జరిగింది. అయినా మారని అధికార యంత్రాంగం. అనుభవం లేని, మెయింటెనెన్స్ కూడా లేని సిటీ క్రేన్ సర్వీసెస్‌కు కాంట్రాక్ట్ అప్పగించిన జిహెచ్ఎంసి అధికారులు. కమిషన్ల కోసం కక్కుర్తి పడి 43 శాతం లెస్ అమౌంట్‌కు టెండర్ కేటాయించిన అధికారులు. ఒకే కంపెనీకి వివిధ చోట్ల కాంట్రాక్టులు ఇచ్చిన లంచగొండి అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్..

## తిరుమల తరహాలో శ్రీశైలం క్షేత్రం.. సీఎంకు పవన్ కీలక ప్రాతిపాదనలు

అమరావతి, అక్టోబర్ 05 (భారత శక్తి): రాష్ట్రంలో తిరుమల తర్వాత అత్యంత ప్రాచుర్యం కలిగిన పుణ్యక్షేత్రం శ్రీశైలం. శ్రీవారిని దర్శించుకునే మాదిరిగానే మల్లిఖార్జున స్వామిని కూడా భక్తులు దర్శించుకుంటారు. తెలుగు రాష్ట్రాలే కాదు కర్ణాటక, తమిళనాడు నుంచి భక్తులు భారీగా తరలివచ్చి స్వామికి మొక్కులు కోరుకుంటారు. అయితే శ్రీశైలం ఆలయాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేయాలనే అభిప్రాయం ప్రతి ఒక్కరిలో ఉంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆదివారం క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం దేవాలయ అభివృద్ధి ప్రణాళికలపై దేవాదాయ, అటవీ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,



దేవాదాయశాఖ, అటవీ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో ఉన్న శబరిమల లాంటి దేవాలయాల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అధ్యయనం చేసి శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేద్దామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు.

## ఐటీ శాఖ మంత్రికి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్

బడంగ్పేట్ : మహేశ్వరం అక్టోబర్ 5 (భారత శక్తి ప్రతినిధి) : బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,అసెంబ్లీ వ్యవహారాల మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు.



## దసరా ముగిసినా.. భవానీ నామస్మరణతో మార్మోగుతున్న ఇంద్రకీలాద్రి

విజయవాడ, అక్టోబర్ 05 (భారత శక్తి): భవానీ నామస్మరణతో ఇంద్రకీలాద్రి మార్మోగుతోంది. దసరా మహోత్సవాల ముగిసినప్పటికీ భవానీ భక్తుల ప్రవాహం కొనసాగుతుంది. ఆదివారం తెల్లవారుజామునుంచి నైవేద్యం సమయం వరకు అమ్మవారిని 68,540 మంది భక్తులు దర్శించుకున్నారు. దర్శనం అనంతరం దీక్షా విరమణ చేసి ముందుకు సాగుతున్నారు. అయితే అంచనాలకు మించి భక్తులు వచ్చారు. దీంతో దేవస్థానం సిబ్బంది, పోలీస్, రెవిన్యూ, నగర పాలక సంస్థ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తిస్తున్నారు. భక్తులకు మంచినీరు, బిస్కెట్ ప్యాకెట్స్, మజ్జిగ ఏర్పాటు చేశారు. ఉదయం అల్పాహారం అందజేశారు. 10 నుంచి అన్న ప్రసాదం ఏర్పాటు కొనసాగుతోంది. ఒక్కో భక్తుడికి రెండు లడ్డూ బాక్స్‌లు చొప్పున ప్రసాదం అందుబాటులో ఉంచారు.





## నూతన తెలంగాణ డిజిపిని కలిసిన మాజీ మేయర్ చిగురింత దంపతులు

బడంగ్పేట్ మహేశ్వరం, అక్టోబర్ 5.భారత శక్తి) : హైదరాబాద్ లోని లక్డికాపూల్ డీజీపీ రాష్ట్ర కార్యాలయంలో నూతనంగా తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బత్తుల శివధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు.

## పోరుబాట ఉధృతం.. 9న నర్సీపట్నంకు సీఎం జగన్

అమరావతి, అక్టోబర్ 05 (భారత శక్తి): రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న మెడికల్ కాలేజీల నిర్మాణం కోసం ప్రభుత్వం పీపీపీ విధానాన్ని తీసుకొస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ విధానాన్ని వైసీపీ వ్యతిరేకిస్తోంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసేందుకు సీఎం చంద్రబాబు కుట్ర చేస్తున్నారని ఆరోపిస్తోంది. అంతేకాదు మెడికల్ కాలేజీలను కాపాడలంటూ నిరసన కార్యక్రమాలకు సిద్ధమైంది. ఇప్పటికే పలు జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సందర్శించారు. ప్రైవేటు పరం చేసే బదులు నిధులు కేటాయిస్తే మెడికల్ కాలేజీల నిర్మాణాలు పూర్తి అవుతాయని వ్యాఖ్యానించారు. అయితే మెడికల్ కాలేజీల కోసం పోరుబాట కార్యక్రమానికి తాజాగా



పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 9న నర్సీపట్నం వెళ్లనున్నారు. అక్కడి నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీని పరిశీలించనున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే బొత్స సత్యనారాయణ అధికారికంగా ప్రకటించారు. మండలిలో మెడికల్ కాలేజీలపై చర్చించాలని పట్టుబట్టామని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని, సంక్షేమం, అభివృద్ధే తమ పార్టీ అజెండా అని ఎమ్మెల్యే బొత్స సత్యనారాయణ తెలిపారు.

## వాణిజ్య నౌక 'శివాలిక్'.. తొలిసారి విశాఖ పోర్ట్‌కు రాక

విశాఖపట్నం, అక్టోబర్ 5.భారత శక్తి) : దేశానికి చెందిన వాణిజ్య నౌక 'శివాలిక్' దేశంలోనే తొలిసారి విశాఖపట్నం పోర్ట్‌కు రానుంది. వీఎల్‌జీసీ (వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్)గా గుర్తింపు పొందిన ఈ నౌకను భారత జెండా కింద 'షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' కొనుగోలు చేసింది. కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ సోమవారం విశాఖలో దీనికి స్వాగతం పలకనున్నారు. తన తొలి ప్రయాణంలో ఈ నౌక ఎల్పీజీని విశాఖపట్నం పోర్ట్‌కు తీసుకొస్తోంది. భారత సముద్ర రవాణా వాణిజ్య రంగంలో 'శివాలిక్' కీలక పాత్ర పోషించనుంది. దేశీయ అవసరాలు తీర్చడంతోపాటు అంతర్జాతీయంగా గ్యాస్ రవాణాకి ఒక ముఖ్యమైన సాధనంగా ఉపకరించనుంది. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చేపట్టిన పలు అభివృద్ధి ప్రాజెక్టులనూ కేంద్ర మంత్రి ప్రారంభించనున్నారు. పోర్ట్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, నిర్వహణ సామర్థ్యాల పెంపు, పర్యావరణహిత చర్యలతో 'మారిటైమ్ ఇండియా విజన్ 2030'కు అనుగుణంగా ఈ ప్రాజెక్టులను చేపట్టారు.

# చైల్డ్ కేర్ సెంటర్ లో శిశువు మరణంపై విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు

అమరావతి, అక్టోబర్ 05 (భారత శక్తి): ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ సంరక్షణ కేంద్రాల్లో చోటుచేసుకున్న వేర్వేరు తీవ్రమైన ఘటనలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. అనంతపురంలోని ప్రభుత్వ శిశుగృహంలో ఏడాదిన్నర బాలుడు మృతి చెందడం, పార్వతీపురం మన్యం జిల్లాలోని గురుకుల పాఠశాలలో 85 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురవ్వడంపై ఆయన ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం ఆయన గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి జి. సంధ్యారాణితో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతపురం శిశుగృహంలో జరిగిన బాలుడి మృతి ఘటన తీవ్ర కలకలం రేపింది. సిబ్బంది మధ్య ఉన్న వివాదాల కారణంగానే పసికందుకు సరిగా ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహించారని, అదే చిన్నారి మృతికి దారితీసిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా మృతదేహాన్ని హడావుడిగా ఖననం చేశారన్న విమర్శలు కూడా వెల్లువెత్తాయి. కళ్యాణదుర్గానికి చెందిన ఓ మహిళ ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన బిడ్డను సెప్టెంబర్ 30న శిశుగృహంలో చేర్పించారు. పుట్టుకతోనే తక్కువ బరువుతో ఉన్న ఆ చిన్నారి, దసరా రోజు (అక్టోబర్ 2న) విరేచనాలతో మృతి చెందాడు. అనంతపురం ఘటనపై జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ విచారణకు ఆదేశించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ ఈబీ దేవి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. నాగమణి, ప్రభుత్వ ఆసుపత్రి పీడియాట్రిక్ హెచ్‌ఓడీలతో కూడిన త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సమగ్ర నివేదిక సమర్పించాక బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. శిశుగృహం మేనేజర్‌తో పాటు ఆయాలకు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి మెమోలు జారీ చేశారు.

## విశాఖ బీచ్ లో ఇటలీ పర్యాటకుల గల్లంతు... ఒకరి మృతి

విశాఖపట్నం, అక్టోబర్ 05 (భారత శక్తి): నగరంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన యారాడ బీచ్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా సముద్ర స్నానానికి వెళ్లిన ఇటలీ పర్యాటకులలో ఒకరు మృత్యువాత పడగా, మరో ఇద్దరు గల్లంతయ్యారు. వివరాల్లోకి వెళితే, ఇటలీకి చెందిన 16 మంది పర్యాటకుల బృందం యారాడ బీచ్‌కు విహారయాత్రకు వచ్చింది. వీరిలో నలుగురు సముద్రంలో ఈత కొట్టేందుకు దిగారు. ఆ సమయంలో అలల ఉధృతి ఒక్కసారిగా పెరగడంతో వారు నీటిలో కొట్టుకుపోయారు. ఇది గమనించిన లైఫ్ గార్డులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. అతికష్టమ్మీద ఇద్దరిని ఒడ్డుకు చేర్చగలిగారు. ఒడ్డుకు చేర్చిన ఇద్దరికీ లైఫ్ గార్డులు వెంటనే సీపీఆర్ చేశారు. వారి ప్రయత్నం ఫలించి ఒక పర్యాటకుడు ప్రాణాలతో బయటపడగా, మరొకరు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. గల్లంతైన మిగతా ఇద్దరి ఆచూకీ కోసం రెస్క్యూ సిబ్బంది సముద్రంలో ముమ్మరంగా గాలిస్తున్నారు. యారాడ బీచ్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా చాలామంది పర్యాటకులు అలల ధాటికి సముద్రంలో గల్లంతై ప్రాణాలు కోల్పోయారు. సరిగ్గా గత ఏడాది సెప్టెంబర్‌లో కూడా 8 మంది ఇటలీ పర్యాటకులు ఇలాగే సముద్రంలో కొట్టుకుపోగా, లైఫ్ గార్డులు సకాలంలో స్పందించి వారందరినీ సురక్షితంగా కాపాడారు. ఈ తాజా ఘటనతో యారాడ తీరంలో భద్రతా చర్యలపై మరోసారి ఆందోళన వ్యక్తమవుతోంది.

## మోదీ, రేవంత్.. 'బడే భాయ్, చోటా భాయ్': హరీశ్ రావు

హైదరాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరూ 'బడే భాయ్, చోటా భాయ్' అని, తెలంగాణ ప్రజలను మోసం చేయడంలో వారిద్దరిదీ ఒకే తీరని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకరిది మోసపు చరిత్ర అయితే, మరొకరిది ద్రోహపు చరిత్ర అని, ఈ రెండు పార్టీలు తెలంగాణ పాలిట శత్రువులని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడుతూ, "కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా ఇచ్చారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు కృతజ్ఞత కూడా చూపలేదు. నల్లధనం తెచ్చి రూ.15 లక్షలు ఇస్తామన్న హామీ, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న మాట ఏమైంది?" అని హరీశ్ రావు ప్రశ్నించారు. రూ.350 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను రూ.1200కు, రూ.65 ఉన్న పెట్రోల్‌ను రూ.100కు పెంచింది బీజేపీ కాదా? అని నిలదీశారు. ఎన్నికలు రాగానే ధరలు తగ్గించినట్లు డ్రామాలు ఆడి, ఎన్నికలు ముగియగానే మళ్లీ పెంచి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మరోవైపు, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా హరీశ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "నమ్మి ఓటేసిన ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి నట్టేట ముంచుతున్నారు. కేసీఆర్ హయాంలో ఎన్నడూ లేనివిధంగా రైతులు నేడు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూరియాను సకాలంలో అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది" అని దుయ్యబట్టారు. తెలంగాణ రైతులంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిన్నచూపని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా పరిషత్‌తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు. కష్టకాలంలో తెలంగాణకు కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ మాత్రమే శ్రీరామరక్ష అని ఆయన స్పష్టం చేశారు.

## గ్రీన్ జర్నీ పేరుతో ప్రజల రక్తం పీలుస్తున్నారు

హైదరాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సు ఛార్జీలను పెంచడంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సామాన్య ప్రజలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎందుకంత కోపమని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం ఆమె సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా తన నిరసనను వ్యక్తం చేశారు. "గ్రీన్ జర్నీ పేరుతో ప్రభుత్వం సామాన్యుల రక్తాన్ని పీల్చేస్తోంది. బస్సు ఎక్కడమే పాపం అన్నట్లుగా ప్రజల జేబులను గుల్ల చేస్తున్నారు" అని కవిత తన పోస్ట్‌లో తీవ్రంగా విమర్శించారు. ఇటీవలే బస్సు పాస్‌ల ధరలను పెంచి చిరుద్యోగులు, విద్యార్థులపై పెనుభారం మోపిన ప్రభుత్వం, ఇప్పుడు ఏకంగా బస్సు ఛార్జీలను అమాంతం పెంచేయడం దారుణమని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాలు సామాన్యుడి నడ్డి విరిచేలా ఉన్నాయని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా రవాణాను ప్రజలకు దూరం చేసేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని, ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు.

## బిట్‌కాయిన్ సరికొత్త చరిత్ర.. లక్షా 25 వేల డాలర్ల మార్క్ దాటి ఆల్ టైమ్ రికార్డ్!

ఢిల్లీ, అక్టోబర్ 05 (భారత శక్తి): ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ సరికొత్త చరిత్ర సృష్టించింది. మునుపెన్నడూ లేని విధంగా 1,25,245.57 డాలర్ల (ఒక బిట్‌కాయిన్ విలువ రూ.1.11 కోట్లు) వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరింది. ఈ ఏడాది ఆగస్టు మధ్యలో నమోదైన 1,24,480 డాలర్ల రికార్డును ఇది అధిగమించింది. నేటి మధ్యాహ్నం 2:54 గంటల సమయానికి కూడా బిట్‌కాయిన్ 1.55 శాతం లాభంతో 1,24,353.96 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. వరుసగా ఎనిమిది సెషన్ల పాటు లాభాల బాటలో పయనిస్తున్న బిట్‌కాయిన్, అమెరికా ఈక్విటీ మార్కెట్లలో సానుకూల పవనాలు, బిట్‌కాయిన్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లోకి (ఈటీఎఫ్) భారీగా నిధులు ప్రవహించడంతో ఈ రికార్డును అందుకుంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం క్రిప్టో ఆస్తులలో పెట్టుబడులను సులభతరం చేసేలా నిబంధనలను సవరించడం, సంస్థాగత పెట్టుబడిదారులు పెద్ద ఎత్తున కొనుగోళ్లకు మొగ్గు చూపడం వంటివి ఈ బుల్ రన్‌కు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. స్టేబుల్‌కాయిన్లపై నిబంధనలను ఆమోదించడం, డిజిటల్ ఆస్తులకు అనుగుణంగా యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) నిబంధనలను మార్చడం ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపింది. మరోవైపు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్‌పై నెలకొన్న అనిశ్చితి కారణంగా యూఎస్ డాలర్ విలువ ఇతర ప్రధాన కరెన్సీలతో పోలిస్తే బలహీనపడింది. ఇది కూడా బిట్‌కాయిన్ పెరుగుదలకు పరోక్షంగా దోహదపడింది. సాధారణంగా బిట్‌కాయిన్ 'హాల్వింగ్' ఈవెంట్ తర్వాత ఇలాంటి దీర్ఘకాలిక ర్యాలీలు చోటుచేసుకుంటాయని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుటుంబానికి చెందిన 'వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్' (డబ్ల్యూఎల్ఎఫ్) సంస్థ పాకిస్థాన్‌తో ఒక క్రిప్టోకరెన్సీ ఒప్పందంపై దృష్టి సారించిందని 'డిస్‌ఇన్ఫో ల్యాబ్' నివేదించింది. పాకిస్థాన్ కొత్తగా ఏర్పాటు చేసిన క్రిప్టో కౌన్సిల్ సీఈఓగా ఉన్న బిలాల్ బిన్ సాఖిబ్, అదే సమయంలో డబ్ల్యూఎల్ఎఫ్‌కు కూడా సలహాదారుగా ఉండటంపై విమర్శలు వస్తున్నాయి. జూన్ 2025లో పాకిస్థాన్ ప్రభుత్వం డబ్ల్యూఎల్ఎఫ్, బినాన్స్‌లతో కలిసి బ్లాక్‌చెయిన్ మౌలిక సదుపాయాలను విస్తరించేందుకు ఒప్పందాలు చేసుకున్న విషయం తెలిసిందే.

## సీనియర్ సిటిజెన్ దర్శనంపై అదంతా తప్పుడు ప్రచారమే: టీటీడీ

తిరుమల, అక్టోబర్ 05 (భారత శక్తి): శ్రీవారి దర్శనానికి సంబంధించి వయోవృద్ధులు, దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భక్తులకు స్పష్టం చేసింది. కొన్ని నెలలుగా వ్యాప్తి చెందుతున్న ఈ వార్తలు పూర్తిగా అవాస్తవమని, భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఓ ప్రకటనలో పేర్కొంది. వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం దర్శన సౌకర్యాన్ని ఆపేశారంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని టీటీడీ తేల్చిచెప్పింది. ప్రతినెలా మూడు నెలల ముందుగానే ఆన్‌లైన్‌లో 1000 టికెట్ల కోటాను విడుదల చేస్తున్నట్లు తెలిపింది. ఈ కోటాలో టికెట్లు పొందిన వారికి ఉచితంగా లడ్డూ ప్రసాదాన్ని కూడా అందిస్తున్నామని వివరించింది. ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటలకు తిరుమలలోని నంబి ఆలయం వద్ద ఉన్న ప్రత్యేక లైన్ ద్వారా వీరిని దర్శనానికి అనుమతిస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. అదేవిధంగా, అలిపిరి మెట్ల మార్గంలో మద్యం తాగిన వ్యక్తులు గాజు సీసాలు పగలగొట్టి భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ వస్తున్న మరో ఆరోపణను కూడా టీటీడీ తీవ్రంగా ఖండించింది. ఆ ఘటన అలిపిరి నుంచి రుయా ఆసుపత్రికి వెళ్లే మార్గంలో జరిగిందే తప్ప, టీటీడీ పరిధిలోని నడకమార్గంలో కాదని స్పష్టం చేసింది. భక్తుల మనోభావాలను దెబ్బతీసేందుకే ఇలాంటి అసత్యాలను వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. భక్తులు ఇలాంటి వదంతులను నమ్మకుండా, కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్లైన tirumala.org లేదా ttdevasthanams.ap.gov.in ద్వారా మాత్రమే సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించింది. సామాజిక మాధ్యమాల్లో ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## డిజిటల్ ప్రపంచంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి: సీపీ

హైదరాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి): డిజిటల్ ప్రపంచం ఓ మాయాజాలం...ఎన్నోప్రయోజనాలు ఉన్నప్పటికీ, అంతే స్థాయిలో ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి... ముఖ్యంగా మహిళలు ఆన్‌లైన్ వేదికలపై వ్యక్తిగత ఫోటోలు, సున్నితమైన సమాచారాన్ని పంచుకునే విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఆన్‌లైన్‌లో పొంచి ఉన్న ముప్పు గురించి వివరిస్తూ, మహిళలు మోసగాళ్ల వలలో చిక్కుకోవద్దని ఆయన కీలక సూచనలు చేశారు. నగరంలో జరుగుతున్న జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జిటో) కనెక్ట్ 2025 కార్యక్రమంలో భాగంగా ఆయన మహిళా పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి నిర్వహించారు. ఇటీవలే నగర పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన, ఈ వేదికగా మహిళల భద్రతకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. ఆదివారం తన 'ఎక్స్' ఖాతాలో ఈ విషయంపై ఆయన పోస్ట్ చేశారు. "చాలామంది మహిళలు తమ ప్రైవేట్ ఫోటోలను, వ్యక్తిగత విషయాలను ఆన్‌లైన్‌లో పంచుకుంటున్నారు. కానీ వాటిని దుండగులు సులభంగా దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. నకిలీ గుర్తింపులతో పరిచయం చేసుకొని, నమ్మించి మోసం చేసే వారి సంఖ్య పెరిగిపోతోంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మోసపోయారని గ్రహించిన తర్వాత కూడా కొందరు వారితో సంభాషణలు కొనసాగిస్తున్నారని, ఇది మరింత ప్రమాదకరమని సజ్జనార్ స్పష్టం చేశారు. అలాంటి చర్యలు బ్లాక్‌మెయిలింగ్‌కు ఆస్కారం కల్పిస్తాయని తెలిపారు. "ఆన్‌లైన్‌లో ఎవరినైనా గుడ్డిగా నమ్మవద్దు. ఏదైనా సమాచారం పంచుకునే ముందు ఒకటికి రెండుసార్లు ధృవీకరించుకోవాలి. డిజిటల్ ప్రపంచాన్ని అందరికీ సురక్షితంగా మార్చేందుకు మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఇదే కార్యక్రమంలో సజ్జనార్ మహిళల శక్తిసామర్థ్యాలను కొనియాడారు. హైదరాబాద్ పోలీస్ విభాగంలో తన బృందంలో దాదాపు 50 శాతం మంది మహిళా ఐపీఎస్ అధికారులే ఉండటం గర్వకారణంగా ఉందని అన్నారు. "వారు ఒకవైపు ఇంటి బాధ్యతలను, మరోవైపు కఠినమైన వృత్తిపరమైన విధులను ఎంతో అంకితభావం, క్రమశిక్షణతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. నేటి భారతదేశానికి మహిళలు ప్రతిఘటన, నాయకత్వం, ఆవిష్కరణలకు నిజమైన ప్రతీకలు. వారు మొత్తం ప్రపంచానికే స్ఫూర్తి, బలం" అని ఆయన ప్రశంసించారు. అక్టోబర్ 3న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించిన ఈ జిటో కనెక్ట్ 2025 ప్రదర్శన మూడు రోజుల పాటు సాగనుంది. ఇందులో 600కు పైగా స్టాళ్లు, ఆరు భారీ అరీనాలు ఏర్పాటు చేశారు. బిల్డ్ మార్ట్, బిజినెస్ బే, ప్రాపర్టీ పెవిలియన్ వంటి విభాగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో బాబా రాందేవ్, కమలేశ్ పటేల్ (దాజీ), సినీ నటుడు బొమన్ ఇరానీ, క్రికెటర్ సూర్య కుమార్ యాదవ్, కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ వంటి పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

## బస్సు ఛార్జీల పెంపు దారుణం: రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి): జంట నగరాల్లో సిటీ బస్సు ఛార్జీలను పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒక్కసారిగా కనీస ఛార్జీని ఏకంగా 10 రూపాయలు పెంచడం దుర్మార్గమని, ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పటికే నిత్యావసరాల ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమయంలో బస్సు ఛార్జీలు పెంచడం వల్ల ప్రతి ప్రయాణికుడిపై నెలకు అదనంగా 500 రూపాయల భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో బడుగుజీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కనీస ఛార్జీపై ఏకంగా 50 శాతం పెంచడం దారుణమని కేటీఆర్ అన్నారు. విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు, టీ24 టికెట్ ధరలు పెంచిన ప్రభుత్వం, ఇప్పుడు సామాన్య ప్రజలపైనా భారం మోపుతోందని మండిపడ్డారు. ఉచిత బస్సు పథకం విఫలమవడం వల్లే ఆర్టీసీ దివాలా తీసిందని, ఇప్పుడు ఆ నష్టాన్ని పూడ్చుకోవడానికి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. రాజధాని వాసులపై రోజుకు కోటి రూపాయల భారం మోపే ఈ నిర్ణయం, హైదరాబాద్ ప్రజలపై ముఖ్యమంత్రికి ఉన్న కక్షను స్పష్టం చేస్తోందని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# చలాన్ల విషయంలో కఠినంగా మారనున్న రూల్స్.. నిర్లక్ష్యం చేస్తే లైసెన్స్ రద్దు

ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వాహనం నడుపుతున్నారా... మీ వాహనంపై ట్రాఫిక్ చలాన్ పడినా పట్టించుకోవడంలేదా.. అయితే, మీరు అప్రమత్తం కావాల్సిన సమయం వచ్చేసింది. పెండింగ్ చలాన్లు ఎన్ని ఉన్నా పోలీసులు ఆపినప్పుడు కడదాంలే అనుకుంటే ఇకపై కుదరదు. చలాన్ పడిన 45 రోజుల్లోగా చెల్లించలేదంటే అంతే.. ఐదు చలాన్లకు మించి పెండింగ్‌లో ఉంటే లైసెన్స్ రద్దయినట్లు మీ మొబైల్‌కు మెసేజ్ వస్తుంది. డ్రైవింగ్ లైసెన్సు రెన్యువల్ కాకపోవచ్చు కూడా.. మీ వాహనాన్ని ట్రాఫిక్ సిబ్బంది సీజ్ చేసే అవకాశం ఉంది. పెండింగ్ చలాన్ల విషయంలో కేంద్రం కఠిన చర్యలను ప్రతిపాదిస్తూ సెంట్రల్ మోటారు వెహికిల్స్ రూల్స్ 1989లో కేంద్ర రవాణాశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు డ్రాఫ్ట్ రూల్స్ నోటిఫికేషన్‌ను తాజాగా విడుదల చేసింది. చలాన్ల జారీ, చెల్లింపు, అప్పీల్ చేయడం వంటి అంశాలను డిజిటల్ మానిటరింగ్, ఆటోమేషన్ ఆధారంగా వేగవంతం చేయాలని తెలిపింది. నిబంధనలను ఉల్లంఘిస్తే వాహనదారుకు సంబంధిత అధికారులు



మూడురోజుల్లోగా ఎలక్ట్రానిక్ రూపంలో నోటీసు జారీ చేయాలని, ఫిజికల్ రూపంలో 15 రోజుల్లోగా నోటీసు పంపాలని స్పష్టం చేసింది.

**కొత్త రూల్స్ ఇవే..**

* మోటారు వెహికిల్ యాక్టు కింద ఒక వాహనంపై 5 లేదా అంతకంటే ఎక్కువ చలాన్లు జారీ అయితే డ్రైవింగ్ లైసెన్సును సస్పెండ్ చేయొచ్చు.
* చలాన్ చెల్లించడానికి ప్రస్తుతం ఉన్న 90 రోజుల గడువు 45 రోజులకు తగ్గింపు.
* ఈ గడువు దాటితే సదరు వాహనాన్ని అమ్మడం కుదరదు. డ్రైవింగ్ లైసెన్సులో మార్పులకు కానీ రెన్యువల్ కు కానీ వీలుండదు.
* చలాన్ కట్టకపోతే వాహనాన్ని స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు ఉంటుంది.
* ప్రస్తుత నిబంధనల ప్రకారం.. వాహనం ఎవరు నడిపినా రూల్స్ అతిక్రమిస్తే వాహన యజమాని పేరుపైనే చలాన్ జారీ అవుతోంది. ఇకపై, వాహనం నడిపిన వ్యక్తిని బాధ్యుడిగా చేయనున్నారు.

# పిటిషనర్లకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నా.. బీసీ రిజర్వేషన్ల కేసు విచారణపై మంత్రి పొన్నం సూచనలు

హైదరాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి): తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకునే ప్రయత్నం జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల కేసు రేపు సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ ఒక వీడియో తన ఎక్స్ ఖాతా వేదికగా విడుదల చేశారు. పిటిషనర్లకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు నష్టం కలిగించేది కాదని సూచించారు. బలహీన వర్గాలకు చేయూతగా ఉండే విధంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాహుల్‌గాంధీ ఆలోచన ప్రక్రియలో రిజర్వేషన్లు ముందుకు తీసుకుపోతున్నామని అన్నారు. కొంతమంది వ్యక్తిగతంగా రెడ్డి జాగృతి పేరుతో చేస్తున్నప్పటికీ అందరికీ సంబంధం అనే మాట కాదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బలహీన వర్గాలకు పెద్దలంతా సపోర్ట్‌గా ఉండాలని సూచించారు. రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీలకు ఉన్న హక్కు మాదిరి బీసీలకు కూడా హక్కు ఉండాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఏకాభిప్రాయంతో ఈ బిల్లు ముందుకు పోయిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు న్యాయ స్థానాల్లో రాజకీయ పార్టీల మద్దతే ప్రజల మద్దతు అని చెప్పాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, టీపీసీసీ ,ఏఐసీసీ ఇన్చార్జి సూచనల మేరకు తాను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి వాకిటి శ్రీహరి ఢిల్లీ వెళ్తున్నామని అన్నారు. అక్కడ సీనియర్ న్యాయవాదులను కలుస్తామని చెప్పారు. బలహీన వర్గాల సామాజిక న్యాయానికి పార్టీ కట్టుబడి ఉందన్నారు.



## అద్దె కారు కోసం సెర్చ్ చేసి.. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన హైదరాబాద్ వాసి

హైదరాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి): కారు అద్దెకు తీసుకునేందుకు ప్రయత్నించి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న ఓ వ్యక్తి రూ.2లక్షలు పోగొట్టుకున్నాడు. సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ లాలాగూడకు చెందిన ఓ వ్యక్తి కోయంబత్తూరులో కారు అద్దెకు తీసుకునేందుకు గూగుల్‌లో సెర్చ్ చేశాడు. శివశక్తి కార్ రెంటల్స్ పేరు చూసి వెబ్‌సైట్‌లో ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించాడు. రిజిస్ట్రేషన్ కింద రూ.149 చెల్లించాలని, ఏపీకే ఫైల్ పంపి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అది నిజమేనని నమ్మిన బాధితుడు రిజిస్ట్రేషన్ చేసుకొని రూ.149 చెల్లించాడు. ఏపీకే ఫైల్‌లో ఉన్న మాల్వేర్ ద్వారా ఓటీపీలు రాకుండా ఫార్వర్డ్ చేసిన సైబర్ మాయగాళ్లు.. బాధితుడి ఖాతాలోని రూ.1.98లక్షలు కాజేశారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



## హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా పలుచోట్ల వర్షం



హైదరాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి): హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా పలు చోట్ల వర్షం కురిసింది. హైదరాబాద్‌లోని అమీర్‌పేట్, పంజాగుట్ట, ఫిల్మ్‌నగర్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడ, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లక్డీకపూల్, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, లోయర్ ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్, కుత్బుల్లాపూర్, చింతల్ సాయినగర్, మల్కాజిగిరి, ముషీరాబాద్, సికింద్రాబాద్ వెస్ట్‌మారేడ్‌పల్లి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రహదారులపై నీరు నిలవడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. ములుగు జిల్లా ఏటూరు నాగారంలో అత్యధికంగా 11 సెం.మీ వర్షపాతం నమోదైంది. లింగాల (ఖమ్మం) లో 10సెం.మీ, మొగడంపల్లి (సంగారెడ్డి)లో 9.8 సెం.మీ, పల్లెగూడెం (ఖమ్మం)లో 8.98 సెం.మీ, మేడారం (ములుగు)లో 8.43 సెం.మీ, పుల్కల్ (సంగారెడ్డి)లో 7.45 సెం.మీ, గూడూర్ (జనగామ)లో 7.38 సెం.మీ, వికారాబాద్ జిల్లా ఖాసింపూర్, బషీరాబాద్‌లో 7 సెం.మీ, పెరుమాండ్ల సంకీస (మహబూబాబాద్)లో 7 సెం.మీ, కొండాపూర్ (సంగారెడ్డి)లో 6.48 సెం.మీ, మోమిన్‌పేట్ (వికారాబాద్)లో 6.35 సెం.మీ వర్షపాతం, కూనారం (పెద్దపల్లి)లో 6.18 సెం.మీ, కాసిందేవిపేట (ములుగు)లో 8.78 సెం.మీ వర్షపాతం నమోదైంది.

**తెలుగు రాష్ట్రాలకు ఎల్లో అలర్ట్**

బిహార్ నుంచి తమిళనాడు వరకు ఉపరితల ఆవర్తనం ఆవరించి ఉంది. ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. తెలంగాణలో చాలా ప్రాంతాలకు మోస్తరు నుంచి భారీ వర్ష సూచన ఉంది. కోస్తాంధ్రలో ఒకట్రెండు చోట్ల భారీ వర్ష సూచన ఉంది. ఈశాన్య, వాయవ్య అరేబియా సముద్రంలో శక్తి తీవ్ర తుపానుగా కొనసాగుతోంది. ద్వారకకు తూర్పుగా 530 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. రేపు ఒమన్‌లో తీవ్రతుపాను తీరం దాటే అవకాశం ఉంది.

## జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ కసరత్తు.. నలుగురి పేర్లతో జాబితా

హైదరాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం కసరత్తు పూర్తి చేసింది. నలుగురి పేర్లతో జాబితాను ఖరారు చేసినట్లు సమాచారం. షార్ట్ లిస్టులో నవీన్‌యాదవ్, సీఎన్ రెడ్డి, బొంతు రామ్మోహన్, అంజన్‌కుమార్ యాదవ్ పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. నలుగురి పేర్లతో కూడిన జాబితాను అధిష్ఠానానికి పంపనుంది. ఈ జాబితాను పరిశీలించి.. జూబ్లీహిల్స్ అభ్యర్థిని ఏఐసీసీ ప్రకటించనుంది. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఈ సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్నారు. ఆయనతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం వెళ్లనున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో కేసు దృష్ట్యా ఈ నేతల ఢిల్లీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఢిల్లీలోని సీనియర్ న్యాయవాదులను కలిసి.. బలమైన వాదనలు వినిపించేలా వారితో చర్చించనున్నట్లు సమాచారం.

## టీజీ ఈఏపీసెట్ బైపీసీ అడ్మిషన్లకు కౌన్సిలింగ్.. షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి): టీజీఈఏపీసెట్ బైపీసీ స్ట్రీమ్ మొదటి దశ అడ్మిషన్ల కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల చేసినట్లు కమిషనర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, కన్వీనర్ టీజీఈఏపీసెట్ (బైపీసీ) దేవసేన తెలిపారు. 13 వరకు కౌన్సిలింగ్ ప్రక్రియ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బీ ఫార్మసీ, ఫార్మా డీ , బయో టెక్నాలజీ, బయో మెడికల్, ఫార్మాసుటికల్ కోర్సులకు అడ్మిషన్లు జరగనున్నట్లు తెలిపారు. 8 వరకు ఫీజ్ పేమెంట్ , స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. 7 నుంచి 9వ తేది వరకు స్లాట్ బుకింగ్ చేసుకున్న అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్, 7 నుంచి 10వ తేదీ వరకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోర్సుల ఎంపిక ప్రక్రియ, 13వ తేదీ వరకు సీట్ అలాట్మెంట్ ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు.




## నా రాజీనామా ప్రచారం అవాస్తవం: దానం నాగేందర్

హైదరాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి): ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఖండించారు. రాజీనామా ప్రచారం వాస్తవం కాదని స్పష్టం చేశారు. "నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం లేదు. నేనంటే గిట్టనివాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు. రాజీనామా అనే ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు" అని విజ్ఞప్తి చేశారు.



# ఆదిలాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. లారీని వెనుక నుంచి ఢీకొట్టిన కంటైనర్

ఆదిలాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి): ఆదిలాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వచ్చిన ఓ కంటైనర్ వెనుక నుంచి లారీని బలంగా ఢీకొట్టింది. గుడిహత్నూర్ మండలం సీతగొంది గ్రామం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే భారీగా మంటలు చెలరేగాయి. మంటల్లో లారీ, కంటైనర్ రెండూ కాలిపోయాయి. స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఫైర్ సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటనా స్థలానికి వచ్చి మంటలు ఆర్పుతున్నారు. రోడ్డు ప్రమాదం కారణంగా దాదాపు ఐదు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. డ్రైవర్లు, క్లీనర్లు వెంటనే అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





## చింతమడకకు కవిత.. బాల్య స్నేహితురాలికి పరామర్శ

సిద్దిపేట, అక్టోబర్ 05 (భారత శక్తి): : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన చిన్ననాటి స్నేహితురాలు వెంకటలక్ష్మిని పరామర్శించారు. ఇటీవల ఆమె భర్త మల్లారెడ్డి మృతి చెందడంతో చింతమడకకు వచ్చిన కవిత.. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. "20 రోజుల వ్యవధిలోనే రెండోసారి చింతమడకకు రావాల్సి వచ్చింది. ఈ విషాద సమయంలో నా బాల్య మిత్రురాలిని ఓదార్చడం.. స్నేహితురాలిగా భరోసా ఇవ్వడం నా బాధ్యత. 20 రోజుల క్రితం బతుకమ్మ పండగకు వచ్చినప్పుడు గ్రామ ప్రజలంతా పెద్దఎత్తున స్వాగతం పలికారు. వెంకటలక్ష్మి, బాలమణిలతో కలిసి చిన్నప్పుడు బతుకమ్మ ఆడుకున్న రోజులను గుర్తుచేసుకున్నాం. ఆడబిడ్డకు భర్తను కోల్పోవడాన్ని మించిన దుఃఖం ఇంకొకటి ఉండదు. ఈ కష్టం నుంచి ఆమె బయటపడాలని, కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా" అని కవిత పేర్కొన్నారు.

## సొంతూళ్ల నుంచి HYD బాటపట్టిన నగరవాసులు.. TGRTC కీలక నిర్ణయం



హైదరాబాద్, అక్టోబర్ 05 (భారత శక్తి): దసరా పండుగ తిరుగు ప్రయాణం నేపథ్యంలో ప్రజలకు రవాణాపరమైన అసౌకర్యం కలుగకుండా టీజీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల వరకు వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు 1050 స్పెషల్ బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది. అందులో అత్యధికంగా వరంగల్ రీజియన్ నుంచి 229, కరీంనగర్ నుంచి 211, నల్గొండ నుంచి 137 ప్రత్యేక సర్వీసులని నడిపింది. ఆదివారం రాత్రి 9 గంటల వరకు రద్దీ కొనసాగనుందని భావిస్తున్నారు. అలాగే, సోమవారం కూడా హైదరాబాద్‌కు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండనుంది. అందుకే రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.